

కాలకన్య
MVS
PUBLICATIONS
Rs. 5/-
మధుబాబు

కాలకన్య

"రండి....రండి....అయ్యలారా....అమ్మలారా....పిన్నలారా.... పెద్దలారా....రండి? చూడండి....చూపి మెచ్చుకోండి....రండి బాబూ, రండి...."

మాటలు ఎంత రాగయుక్తంగా, వేగంగా వస్తున్నాయో విశీధుడి చేతుల్లో వున్న చురకత్తులు అంతకంటే వేగంగా, ఒక రకమైన ఝుంకారంచేస్తూ గాలిలోకి ఎగురుతున్నాయి.

ఒకదాని వెనుక ఒకటిగా కుడిచేతిలోనుంచి పైకి లేచి ఎడమ చేతిలోకి వాలుతున్నాయి. మళ్ళీ వెన్వెంటనే గాలిలోకి ఎగిరి కుడిచేతిలో చేరుతున్నాయి.

నోళ్ళు తెరుచుకొని సంభ్రమాశ్చర్యాలతో నిలబడి ఆ హస్తలాఘవాన్ని తిలకిస్తున్నారు సాకేత పురవాసులందరూ. పావుఘడియపాటు కొనసాగిందా కత్తుల గారడీ—వారందరి

కళ్ళెదుటే ఒకదాని వెనుక ఒకటిగా నిశీధుడి దృష్టిలోదూరి పోయాయి చురకత్తులన్నీ.

హర్షధ్వానాలతో మోగిపోయింది ఆ ప్రదేశమంతా. అందరూ ఆ యువకుణ్ణి అతని నేర్పరితనాన్ని మెచ్చుకో సాగారు. మరికొన్ని విద్యలు చూపించమని బలవంతపెట్ట సాగారు.

చిరునవ్వుతో వారి కోరికను తిరస్కరించాడు నిశీధుడు. గురుదత్తమైన విద్యల్ని ఒకసారికంటే ఎక్కువ ప్రదర్శించ రాదని చెప్పి రచ్చబండ దాటి పురవీధిలోకి అడుగు పెట్టాడు దట్టీ సవరించుకుంటూ.

అక్కడికి వంద అడుగుల దూరంలో చిన్న తాటియాకుల 'సావిడి' వున్నది. పురవీధిన పోయే బాటసారులు ఆగి విశ్రాంతి తీసుకోవటానికి నిర్దేశింపబడిన స్థలమది. దాని ప్రక్కనే వున్న చెట్టు కింద నిశీధుడి ముసలి గుర్రం. నేల మీద వున్న గడ్డి పరకలను కొరుకుతున్నది ఓపికగా.

అశ్వానికీ తనకూ వున్న దూరాన్ని క్షణంలోనే లెక్క వేశాడు నిశీధుడు వెనుక నుంచి హెచ్చరిక వస్తే పోయి, అశ్వాన్ని అధిరోహించి పారిపోవటానికి వీలుందా లేదా అని....

ఆ తలంపు అతని మదిలో మెదులుతూ వుండగానే రచ్చబండ దగ్గిరనుంచి అరుపులు వినవచ్చాయి.

“పట్టుకోండి....పట్టుకోండి....దొంగ...దొంగ...పారి పోతున్నాడు.!”

అంతవరకూ ప్రశాంతంగా నడుస్తున్న నిశీధుడు వెంటనే పరుగు తీశాడు. క్షణంలో పోయి అశ్వాన్ని కట్టుకొయ్యకు బంధించి వున్న తాటిని ఊడదీ ఒక్క గంతులో ఎగిరి

అధిరోహించాడు. తల కిందికి వంచి, తోకను పైకెత్తి పరుగు అందుకుందా వృద్ధాశ్వం. సాకేత పురవాసులు తమ తమ అశ్వాలను అధిరోహించి వెన్నాడే ప్రయత్నాలు ప్రారంభించేసరికి సాకేత పురపు పొలిమేరలు దాటి మాయమై పోయింది.

అతను పోయిన దారినే పోయి పట్టుకుందామని ప్రయత్నించారు కొందరు వీరాగ్రేసరులు. వారి ప్రయత్నాలేవీ ఫలించలేదు. తిరిగి-తిరిగి అలిసిపోయి ఇళ్ళకు చేరుకున్నారు.

రచ్చబండ దగ్గిర ఇంకా జనం గుమికూడే వున్నారు. అందరూ పారిపోయిన యువకుడి గురించే మాట్లాడుకుంటున్నారు.

"అబ్బ..అతవి హస్తలాఘవం మాత్రం అసామాన్యం సుమా!" మెచ్చుకున్నారు కొందరు.

"ఆఁ-ఆఁ! అసామాన్యమే మన రత్నశ్రేష్ఠి బంగారు నాణేల మూట చూడా లాఘవంగానే కొట్టేశాడు." గుస-గుసలాడారు మరికొందరు.

"మంచి పని చేశాడు వడ్డీలకు వడ్డీలు కట్టి దోచుకున్న డబ్బది. విలుస్తుంటా? నన్నడిగితే ఆ యువకుడిని పూలమాలలతో సత్కరించాలి." రత్నశ్రేష్ఠి దుండగాలకు బలియైన ఒక పౌరుడు గొణిగాడు.

ఏమయితేనేం, రత్నశ్రేష్ఠి యింటిలో వున్న వెయ్యి వరహాలు గల్లంతై పోయాయి సురకత్తుల గారడీలో ప్రేక్షకులను మైమరపించి, వాలా మత్తునుండి తేరుకోక ముందే చెయ్యవలసిన పని చేసి మాయమయ్యాడా యువకుడు.

చీకటి పడే దాకా సాకేతపుర రచ్చబండ దగ్గిర అతని

నామస్మరణే జరిగింది.

* * *

మసక చీకట్లు కమ్ముతుండగా ఒక చిన్న గ్రామాన్ని సమీపించాడు విశీధుడు. అప్పటికే అతని వృద్ధాశ్వం బాగా అలసి చెంది వుంది. దాన్ని మరింత అయాస పెట్టటం ఇష్టంలేక దిగి, నడిపించుకుంటూ గ్రామంలోకి అడుగు పెట్టాడు.

పదునెనిమిది వర్షాల ప్రాయపువాడు విశీధుడు నూనూగు మీసాలు ఇంకా పచ్చి రానట్లే కన్పిస్తున్నాయి. నవ్వితే సొట్టలుపడే బుగ్గలు. ఎప్పుడూ నవ్వుతూ వుండే పెదిమలు, అతన్నిచూస్తే ఎవరికైనా అదొకమాదిరి అభిమానం కలుగుతుంది. అతని మనస్తత్వం కూడా అలాంటిదే. ఏరోజు కారోజు హాయిగా బ్రతకటమే అతని ధ్యేయం! రేపటి సంగతి రేపు చూసుకోవచ్చనే ధైర్యం అతనిది. అందుకే సుడిగాలికి ఎగిరిన పండుటాకులా వున్నచోట వుండకుండా దేశాటన చేస్తున్నాడు.

విశీధుడికి తల్లి దండ్రులు కాని-అక్కా- చెల్లెళ్ళు గాని ఎవరూ లేరు. అతని కోసం విచారించే వారూ లేరు. సంతోషించే వారూ లేరు. అతనికి వున్నదల్లా ఆ వృద్ధాశ్వం. దట్టీలో వున్న చురకత్తులు-అవే అతని ఆస్థిపాస్తులు... ఎటువంటి పరిస్థితినయినా ఎదుర్కొ-గల బుద్ధి కుశలత, సాహసం పెట్టని సొమ్ములు.

చీకటి పడగానే భోజనాదికములు ముగించుకొని పక్కకు ఎక్కుతున్నారా గ్రామస్తులు కష్టజీవులు, వారి అలవాటది, విశీధుణ్ణి, అతని అశ్వాన్ని చూడగానే గ్రామపెద్ద సాదరంగా అహ్వానించాడు. ఎటువంటి వారినైనా ఆహ్వానించి అతిధి

నత్కారాలు చెయ్యటం వారి ప్రత్యేక లక్షణం.

విశిధుడికి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా, తన కుర్రవాళ్ళను పిలిచి అశ్వాన్ని పశువుల చావడిలో కట్టించాడు. వేడి-వేడి వరి అన్నంతో అతని క్షుద్బాధను అంతరింపచేశాడు.

చలువ దుప్పటి పరచిన మంచం మీద అతనికి పడక వేయించాడు. కడుపునిండా భుజించి పడక మీద మేను వాల్చాడు విశిధుడు. అంతవరకూ అతనికీ ఆ గృహస్థుకూ మధ్య ఒకటి-రెండు మాటలు తప్ప మరేమీ సంభాషణ నడువలేదు.

మెత్తటి తలగడమీద శిరస్సు ఆనించగానే మాగన్నుగా నిద్రపోయాడు విశిధుడు. ఆ సమయంలోనే అక్కడకు చేరిన గ్రామస్థుల మాటలు అతని కర్ణేంద్రియాలకు సోకాయి.

ఎండలు కాసే తరుణమది...సరియైన నీటిపారుదల సౌకర్యాలులేక బాధపడుతున్నారా గ్రామస్థులు, ఆ గ్రామానికి ఆధారమైన చెరువు మెరక పడింది. దాన్ని బాగు చేయించేవారు లేరు. అందుకు తగిన ధనం కూడబెట్టలేక అవస్థలు పడుతున్నారు వారందరూ.

ఆ మాటల తర్వాత మరింకే సంభాషణలు జరిగాయో విశిధుడికి తెలియదు. వెయ్యి ఏనుగులు మీదపడి తొక్కినా మెలకువ రానంత గాఢ నిద్రపోయాడు.

* * *

తూర్పు దిక్కున తొలి వెలుగులేక పొడచూపగానే లేచి పంచలోకి వచ్చాడు గ్రామాధికారి-రాత్రి వచ్చిన వాడేమో చూద్దామని. మంచం ఖాళీగా వుంది దానిమీద పరిచిన దుప్పటి మడత పెట్టి వుంది. అలాగే పోయి పశువుల

శాలలో చూశాడు. ముసలి గుర్రంకూడా లేదు.

విశిధుడు తనకు చెప్పకుండా వెళ్ళిపోయినందుకు బాధపడ లేదా అమాయక గ్రామస్థుడు. పొద్దున్నే కాస్త చలిదిఅన్నం తినిపోయినట్లయితే బాగుండేది కదా, అని చింతించాడు. ఆ చింతతోనే విశిధుడు శయనించిన మంచం దగ్గిరికి వచ్చాడు శుభ్రంగా మడతపెట్టిన దలువ దుప్పటిమీద చిన్న మూట ఒకటి వుంది. మూటకింద ఒక తాటి ఆకు మీద చురకత్తి మొనతో వ్రాసిన లేక కనిపించింది.

అవి రెండూ పట్టుకొని ఆ గ్రామంలో కొద్దిగా చదువనూ, వ్రాయనూ నేర్చిన దేవీ మందిర పూజారి దగ్గిరికి పరుగెత్తాడు గ్రామాధికారి. అతనితోపాటు మరి కొంత మంది గ్రామస్థులు కూడా అక్కడ చేరారు. వారందరి సమక్షంలో తాటియాకుమీది లేఖను చదివాడు దేవీ ఆలయపు పూజారి

"ఆతిథ్య మిచ్చి ఆదరించిన గ్రామస్థులకు నా వందనాలు. మీ ఆతిథ్యం మరవురానిది. రాత్రి నిద్ర పట్టబోతుండగా మీ కష్టాలు విన్నాను. నాకు చేతనయినంత సహాయం చేద్దామనుకున్నాను. ఈ సంచీలో వెయ్యి వరహాలు వున్నాయి. వాటితో మీ చెరువు బాగుచేయించుకొని పంటలు పండించుకోండి నాలాంటివాళ్ళకు నలుగురికీ ఆతిధ్యమిస్తూవుండండి. అదే మీరు చేయగల ప్రత్యుపకారం.

—విశిధుడు."

సంచీ విప్పి అందులో వున్న డబ్బు లెక్కపెట్టాడు పూజారి పది వందల వరహాలున్నాయి. వాటినిచూసి నోట మాట రాక నిలబడిపోయారు గ్రామస్థులందరూ. ఆ

రోజుతో వారి కష్టాలు గట్టెక్కాయి.

ఆ రోజునుంచీ సంధ్యా దీపం పెట్టి నిశీధుడి పేరుచెప్పి దణ్ణం పెట్టుకోసాగారు.

2

దుమ్ముకొట్టుకున్న వంటితో, అలసిపోయిన శరీరంతో కరిపురం చేరుకున్నాడు నిశీధుడు. అశ్వాన్ని వీధిలో దిలి ఒక భోజన గృహంలో ప్రవేశించాడు. భోజనగృహం విపరీతమైన రద్దీగా వుంది. వచ్చేవారు, పోయేవారు. అసలు నిలబడటానికే చోటులేనంత హడావుడిగా వున్నది.

తన వంతు వచ్చేవరకూ ఓపికగా వేచి వున్నాడు నిశీధుడు. ఆ సమయంలోనే అనేక విషయాలు తెలుసుకున్నాడు కరిపురం చాలా ప్రశాంతమైన పట్టణమని పేరు. అటువంటి కరిపురం అంత హడావుడిగా వుండటానికి గల కారణం బోధపడింది.

రోజురోజుకూ హెచ్చుతున్న జనాభాతో నివశించటానికి చోటు దొరకకపోవడంవల్ల వెయ్యిమంది సాహసులు తమ పిల్లా పాపలతో తూర్పు ప్రాంతానికి వలస పోతున్నారు. తూర్పు ప్రాంతం దుర్గమారణ్యాలతో నిండివుంది. అడవి మృగాలతోపాటు అనేక అడవి జాతులు అక్కడ నివశిస్తూ వుంటాయి. చెంచులు కోయలు, పిండారీలు. వీరందరినీ మించి అత్యంత బలసంపన్నులైన బిల్లులు నివశించే ప్రాంతమది. వారెవరూ నాగరిక ప్రజలు వచ్చి తమ జీవన విధానాలకు అడ్డు తగలటం సహించరు.

అయినా భయపడి వెనుతీయకుండా బయలుదేరుతున్నారు ఆ సాహసులు. వారి ప్రయాణ సంబరమే ఆ

హాజావుడికి మూల కారణం.

భోజనం చేస్తున్నంతసేపూ నిశీధుడి మనస్సులో వలస పోతున్నవారితోపాటు తానూ పోతే ఎలా ఉంటుంది అన్న ఆలోచన మెదులుతూనే వున్నది ఇంతవరకూ శయనించిన స్థలంలో నిలువకుండా, నిలిచినస్థలంలో విశ్రాంతి తీసుకో కుండా తిరిగాడు. ఇంకా ఎంతకాలం తిరగ గలడు? తన చేతలతో బాధపడినవారు ఎప్పుడో, ఎక్కడో ఒకచోట ఎదురుపడక మానరు. ఆ రోజున తన అదృష్టదేవత మొగం చాటు వేస్తే...తన పని అయిపోయినట్లే!

ఎందుకీ గాలి బ్రతుకు-వలస పోయి తానుకూడా ఒక యిల్లూ వాకిలీ చూసుకొని స్థిరపడక?

భోజనానికి మూల్యం చెల్లించి బయటికి వచ్చాడు. దట్టీలో మిగిలిన నాణేలు తీసి లెక్క పెట్టుకున్నాడు. లెక్క పెట్టటానికి ఏమున్నాయి గనుక? మొత్తం కలిపి నలుబది బంగారు నాణేలున్నాయి! వాటితో వలసపోవ వీలౌతుందా, ఏమౌతుందో చూద్దామని వూరి బయట మైదానంలోకి పోయాడు.

మైదానమంతా నిండివుంది వలసపోయేవారి కుటుం బాలతో. అంతమందిలో, అతి కష్టంమీద ఆ ప్రయాణార్థుల నాయకుణ్ణి వెతికి పట్టుకున్నాడు నిశీధుడు. తన కోరిక వెల్ల డించాడు.

అతని మాటలు విని ఎగాదిగా చూశాడు శంభునాధుడు. నిశీధుడి వాలకం అతనికి నచ్చినట్లు కనిపించలేదు.

"నువ్వు చూస్తే ఇంకా పైలా పచ్చీసుగా తిరిగే వయ స్సులో వున్నావ్. వలస వచ్చి ఏం చేయాలనుకుంటు న్నావ్?" అని ప్రశ్నించాడు.

"ఏదో ఒకటి చేసి పొట్ట పోసుకోవాలనే నాఆశ. కొత్త ప్రదేశంలో కొత్తగా జీవితం ప్రారంభించాలని కుతూహల పడుతున్నాను" సమాధానమిచ్చాడు విశిధుడు. తనే గనుక వారితోపాటు ప్రయాణంచేయటం సంభవిస్తే తనకూ శంభు నాధుడికీ మధ్య తలపట్లు తప్పవని తెలిసిపోయిందతనికి.

"ప్రయాణరుసుం పది బంగారు నాణేలు. మనం అను కున్న ప్రదేశం చేరిన తర్వాత అక్కడ నివశించటానికి స్థలం చూపించినందుకు మరో పది నాణేలు. మొత్తం ఇరువది బంగారు నాణేలు ఇప్పుడే ముందుగా చెల్లించాలి. ఇష్టమేనా?" అడిగాడు శంభునాధుడు.

నిలువు దోపుడీ అనుకుంటూ తల వూపాడు విశిధుడు. దట్టీలోవున్న నాణేల మూటమీద చెయ్యి వేయబోయాడు.

"ప్రతి కుటుంబానికి ఒక ఎడ్లబండి.. దానికి విడిగా మరో రెండు బలమైన వృషభాలు, ఒక అశ్వం, రెండు మాసాలకు సరిపడే ఆహార పదార్థాలు..పశువులకు అవసర సమయంలో వేయటానికి ఎండుగడ్డి...అన్నీ ముందే మా పర్యవేక్షక బృందానికి చూపించి బయలుదేరాలి." మరొక నియమాన్ని సూచించాడు శంభునాధుడు.

"నేను వంటరి వ్యక్తిని. నాకు కుటుంబం ఏమీలేదు, ఒక్క అశ్వం తప్ప...దానిమీద ఎంత దూరమైనా ప్రయాణం చేయగలను. ఇకమనం ప్రయాణించేది అరణ్య మార్గం కాబట్టి. అహార పదార్థాలు వెంట తెచ్చుకోవాల్సిన అవసరమేమీ లేదు-అటవీసంచరణం నాకు వెన్నతోపెట్టిన విద్య ..నాతోపాటు నలుగుర్ని పోషించటానికి సరిపడే ఆహారం సంపాదించగలను" అన్నాడు విశిధుడు.

విశిధుడి కోరిక తిరస్కరించటానికి మంచిసాకు దొరికిం

దనుకున్నాడు శంభునాథుడు. తన నియమాల ప్రకారం అన్నీ అమర్చుకు వస్తేనే మాతో ప్రయాణించ వీలౌతుం దన్నాడు. అలా కాని పక్షంలో అతను తమతో రావటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ వీలుపడదని స్పష్టంగా ఎరుకపరిచాడు.

మైదానం చివరగా నిలబడి అక్కడి వారందర్నీ చూసి గట్టిగా నిట్టూర్చాడు, విశీధుడు. అతను కావాలనుకున్నది చేయకపోవటం గాని, సంపాదించలేక పోవటంగాని, అంతవరకూ జరగలేదు. మొట్టమొదటిసారిగా అనుభవం కలుగబోతోంది.

ఆ మాటలు అన్న సమయంలో శంభునాథుని ముఖం మీది చిరునవ్వు జ్ఞప్తికి రాగానే భగ్గుమన్నది విశీధుని హృదయం. పంతంకోసమైనా వారితో ప్రయాణించక తప్పదు. వొంటినవున్న నాణేల మూటను సవరించుకుంటూ పట్టణద్వారం వైపు బయలుదేరాడు. భోజనశాలసమీపంలో ఒక పాత ఎడ్లబండిని చూసినట్లు గుర్తుంది...దాని సమీపం లోనే రెండు బక్కచిక్కిన ఎద్లు గడ్డిపరకలను కొరుకు తున్నాయి, వాటి యజమాని ఇరువది బంగారు నాణేలను చూసి వాటిని వదులుతాడా-వదలడా?

* * *

విశాలమైన,అన్నిదిక్కులూ ఆక్రమించుకొనివున్నట్లున్న మైదానంలో ప్రయాణిస్తున్నాయి వలసపోతున్న శకటాలు. పాము మెలికలు తిరుగుతున్నట్లు ఒకదాని వెనుక ఒకటిగా అర్థయోజనదూరం ఆక్రమించుకొని వున్నాయి. వృషభాల రంకెలు. వాటి గిట్టలకిందనుంచి లేస్తున్న దుమ్ము తెరలు, చంటిపిల్లల అరుపులు, సూర్యుని వేడిమితట్టుకోలేని వృద్ధుల విందాలాపాలతో సందడిగా వున్నది ఆ ప్రాంతమంతా.

ఆ శకటాల ముందు ఒక కాలాశ్వంమీద ప్రయాణిస్తు న్నాడు శంభునాథుడు. పంచకల్యాణి జాతికి చెందిన మేలు జాతి అశ్వ మది. మన్నగా, మిలమిలా మెరపిపోతున్న శరీరంతో చూడగానే మనస్సును ఆకట్టుకుంటుంది.

శకటాల చలనంతో రేగిన ధూళి మీదపడకుండా వంద ధనువుల దూరంలో తన అశ్వాన్ని పోనిస్తున్నాడు శంభు నాథుడు. ఇంతలో ముందు మార్గం ఎలా వుందో చూడ పోయిన అశ్విక బృందం తిరిగివచ్చి తాము చూసిన విష యాలు అతనికి నివేదించారు. మరో ఘడియపాటు కొన సాగిందా ప్రయాణం. ఒక పల్లపు ప్రదేశంలో ప్రవహి స్తున్న చిన్న కొండవాగు వారికి దర్శన మిచ్చింది.

సూర్యుడు పడమటి దిక్కుకు మరలాడు. ముందుండి తన పైనస్త్రాన్ని ఎత్తి గాలిలో గుండ్రంగా వూపాడు శంభునాథుడు వెంటనే వృషభ శకటాల గమనవేగం మందగించింది. ముందున్న శకటం దారి నుండి వైదొలగి ఒక పక్కగా ఆగిపోయింది. దాన్ని అనుకొని మరొక శకటం. ఆ తర్వాత ఇంకొకటి. దాన్ని పావు ఘడియలో బ్రహ్మాండమైన వృత్తాకారంలో నిలబడ్డాయి శకటాలన్నీ. వృషభాలను వూడతీసి, వాగులో నీరు త్రాగ వదిలారు.

ఆడవారు ఎండు చితుకులు ఏరి చిన్నచిన్న మంటలుచేసి వంటలు ప్రారంభించారు. చీకటి పడేసరికి అందరి భోజనాలు పూర్తి అయ్యాయి. అందరూ శంభునాథుడి శకటంముందు వేసి వున్న మంట దగ్గర చేరారు.

మరునాడు ప్రయాణించవలసిన మార్గం గురించి తెలియ చేశాడు శంభునాథుడు. ఆరోజు జరిగిన పొరపాట్లను గురించి హెచ్చరించాడు. అతని ముందుకు తేబడిన రెండు చిన్న.

చిన్న తగాదాలను పరిష్కరించి తీర్పు యిచ్చాడు.

రాత్రి రెండవ ఝాము ప్రవేశిస్తుండగా అందరూ తమ-తమ శకటాలను చేరుకొని నిద్రలకు ఉపక్రమించారు. శకట వృత్తం చుట్టూ వంద మంది అశ్వికులు పహరాకాస్తూ తిరుగుతున్నారు. అరణ్య సమీపంలోకి రావటంవల్ల అడవిమృగాల బెడద తప్పదు. అవి తమ పశువులకూ, తమకూ ఎట్టి నష్టాలను కలిగించకుండా జాగ్రత్త పడుతున్నారు.

మరొక్క రోజు గడిచిపోయింది వారి ప్రయాణంలో.

3

శంభునాథుడి శకటం ముందు పెద్ద మంట వేయబడి వుంది. ప్రయాణీకులు అందరూ-స్త్రీ పురుష భేదం లేకుండా దాని ముందు సమావేశమైవున్నారు. మంటనుంచి వచ్చేవెలుగు తన మీద పడేటట్లు చూసుకొని ఠీవిగా నిలబడి వున్నాడు శంభునాథుడు. అందరి చూపులు అతని మీదే వున్నాయి. అందరి చెవులు అతను చెప్పే విషయం వినటానికి సిద్ధంగా వున్నాయి.

"స్నేహితులారా!" అందరి వంకా చూస్తూ సంబోధించాడు శంభునాధుడు.

"స్నేహితులారా!....' మనం కష్టతరమై, అనితర సాధ్యమైన ఈ ప్రయాణం ప్రారంభించి ఒక మండలం పూర్తయింది. ఇంతవరకూ భగవంతుని దయవల్ల గానీయండి, మన క్రమశిక్షణతో కూడిన కట్టుబాట్లవల్ల కానీయండి-ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రయాణించాం మిగిలిన దినాలు కూడా అలాగే సాగిపోతాయని ఆశిస్తున్నాం.

"ఏవో కొన్నికొన్ని అవాంఛనీయమైన సంఘటనలు

తప్ప, మనకు ఎటువంటి కష్టమూ కలుగలేదు. అరణ్య ప్రాంతంలో అడవి జాతివారల ప్రమాదం కూడా మనల్ని అంతగా అడ్డుకోలేదు. అందుకు సుశిక్షితులైన మన అశ్విక లను అభినందించాలి మనమంతా. ఎప్పటికప్పుడు ప్రమాదా లను ముందే గమనించి మనల్ని హెచ్చరించటంలో వారు చూపిన ధైర్యసాహసాలు మరపురానివి."

శంభునాథుడి మాటలకు పెద్దగా కరతాళధ్వనులుచేశారు అక్కడి వారందరూ.

"ఇంత ఉత్సాహకరమైన ప్రయాణంలో మనకు కంట గింపుగా తయారైన విశేషం ఒకటే వుంది. అదే.... విశీథుడు మనతో రావటం."

అందరి కళ్ళూ మంటకు కొద్ది దూరంలో బాసిపట్టు వేసు కొని కూర్చున్న విశీథుడివైపు మరలాయి. పెదవుల చివర సన్నగా మెదలుతున్న చిరునవ్వుతో శంభునాథుడి మాటలు వింటున్నాడతడు.

"మనవలన గుంపులో అడుగుపెట్టిన దగ్గరనుంచీ అతను ఒక పెద్ద సమస్యగా తయారైనాడు. బక్కచిక్కిన ఎడ్లతో, పుచ్చిపోయిన శకటంతో మనలో చేరాడు మన పర్యవేక్షక బృందం అడిగిన ప్రశ్నకు అవి చాలాదూరం ప్రయాణిం చటంవల్ల సరియైన ఆహారం లేక అలా వున్నాయని సమా ధానమిచ్చాడు. మనం ప్రయాణించటోయే దారిలో పశుగ్రాసం సమృద్ధిగా వుంది గాబట్టి, బలం పుంజుకుంటాయని భావించి వల్లె యన్నారు వారంతా. మన నిబంధనల ప్రకారం రెండు నెలలకు సరిపడ గ్రాసం తెచ్చుకోవాలి. బండినిండా పేర్చి వున్న ఆహార పదార్థాల సంచులు చూసి తలలు వూపారు పరివేక్షక బృందం. ఒంటరివాడు గాబట్టి మరో జత వృషభాలు

శితవోయివా వస్తున్నారు. ప్రయాణం ప్రారంభించిన వారం రోజులకుగాని నిశీథుని బండారం బయట పడలేదు.”

అందరివంకా ఒకసారి చూసి గొంతు సవరించుకున్నాడు శంభునాథుడు.

“సమృద్ధిగావున్న పచ్చగడ్డి తిని కండసట్టటానికి బదులు వృద్ధాప్యంతో మరణించాయి అతని వృషభాలు. జాలిచూపి, అతని ఆహారా పదార్థాలు తమ శకటాలలో వేసి తీసుకువద్దామని పోతే ..ఆ సంచులనిండుగా నింపివున్న ఇసుక బయట పడింది. మరో రెండు రోజులకు అతని శకటం విరిగి మూలన పడింది. వంటచెరకుగా కూడా పనికి రానంత పుచ్చిపోయి వున్నాయి దాని చెక్కలు.”

“నాటినుంచీ మనందరి మీదా పడి బ్రతుకుతున్నాడీ నిశీథుడు. అయితే, అరణ్యం లోపలికిపోయి కావల్సిన పళ్ళూ ఫలాలు తెచ్చిస్తున్నాడు గనుక అంతగాపట్టించుకోలేదు మనం.

“కాని, అతని ప్రవర్తన రోజుకు ఒకరితో తగవు పెంచుకుంటున్నాడు. చీకటిపడేలోగా ఎవరినో ఒకరిని హింపించందే వూరుకోవటంలేదు. ఇంతవరకూ అతని ఆగడాలు సహించి వూరుకున్నాం ఏదో పోనీయమని క్షమించి వదిలాం. కాని స్నేహితులారా... యీ రోజుతో అతని పాపం పండింది మన వణిక బృందపు ఉప నాయకుడు పర్వతరాయుని కుమారుణ్ణి తనకన్నా చిన్నవాణ్ణి పట్టుకొని క్రూరంగా హింపించాడీ నిశీథుడు. పేరుకు తగినట్టే ఇతని హృదయం కూడా నల్లనే. ఇతని దుండగాలు విచారించి తగిన శిక్ష విధించటానికే మిమ్మల్ని యిలా సమావేశపరచాను” అని ఆగాడు శంభునాథుడు.

“మరిఇంకా ఆలోచనదేనికి? విచారణ ప్రారంభించండి!”

అంటూ అరిచాడు చాలామంది. పర్వతరాయుడి కొడుకు ఎలాంటివాడో తెలిసినవారు మౌనంగా వుండిపోయారు.

శంభునాథుడు తనవైపు చూడగానే నవ్వుతూ నిలబడ్డాడు నిశీధుడు. మెల్లిగా అడుగులు వేస్తూ మంట సమీపంలోకి వచ్చాడు.

"నిశీధా! వలసబృందపు నియమాలను అనుసరించి సభ్యులందరి సమక్షంలో నీ మీద విచారణ జరగబోతోంది....ఏమంటావ్?" అడిగాడు శంభునాథుడు.

"నా నేరం ఏమిటి!" ఆవలిస్తూ ప్రశ్నించాడు నిశీధుడు.

"ఒకటేమిటి? చాలా వున్నాయి. వలస బృందంమీద ఆధార పడటం మొదటి తప్పు .... రెండవ త........"

ఆగమన్నట్లు సైగచేశాడు మాట మధ్యలోనే నిశీధుడు.

"నా శకటం, ఆహార పదార్థాలు ఇవన్నీ మిమ్మల్ని ఏమార్చి మోసం చేసిన అంశాలే అని ఒప్పుకుంటున్నాను. కాని, నేను ఒకరి మీద ఆధారపడి బ్రతకటం లేదు. నాకు భోజనం పెట్టిన ప్రతి ఇల్లాలూ నావల్ల ఏదో ఒక సహాయం పొంది వుంది. వారికి కావాల్సిన వంట చెరకు తెచ్చి ఇచ్చాను. పళ్ళు ఫలాలు-ఆఖరికి మాంసాహారులకు వేటాడి మాంసం కూడా అందించాను. నా చేత ఏ పనీ చేయించుకోకుండా, తాము పెట్టిన భోజనానికి పదింతలు సహాయం నావల్ల పొందకుండా నా అవసరాలు గడిపిన వారిని లేచి నిలబడమనండి. ఒక్కరు చాలు-మీ విచారణ అవసరం లేకుండానే మీరు విధించబోయే శిక్షకు తల వంచుతాను!" సవాలుచేశాడు.

తమలో తాము గుసగుస లాడుకోవటం ప్రారంభించారు అక్కడి వారందరూ. అంతకుముందు విచారణ జరపమని

అరిచిన వారుకూడా నిశీథుడి మాటల్లోని యథార్థాన్ని గుర్తించి మౌనంగా వుండిపోయారు.

అతని మాటలతో, అతను చెప్పుకోని మరొక అంశం కూడా గుర్తు వచ్చింది వారికి. అంతకు వారం రోజుల ముందు శకట బృందాన్ని చెంచులు ఎదిరించారు. వారిని ముందే గమనించి శకట బృందాశ్వికులను హెచ్చరించి వారందరి ప్రాణాలు కాపాడాడు నిశీథుడు.

"మరి.... నీ తగాదాలమారి గుణం సంగతి ఏమంటావ్?" తను అనుకున్నట్లు కాక నిశీథుడు ఒక్కసారిగా అందరి కళ్ళలోనూ మంచివాడుగా నిలబడబోతున్నాడని గ్రహించి కోపంతో హుంకరించాడు శంభునాథుడు.

"ఎవరితో తగాదా పడ్డాను?" అమాయకంగా అడిగాడు నిశీథుడు.

"అందరితోనూ___"

"ఏదీ నాతో తగవు పడిన వారిని పిలిపించండి, చూద్దాం."

అందరివంకా చూశాడు శంభునాథుడు. అంతకుముందు నిశీథుడిమీద నేరారోపణలు చేసిన వారివంక మరింత పరీక్షగా చూశాడు. వారెవ్వరూ కదలలేదు. కనీసం లేచి నిలబడే ప్రయత్నం కూడా చెయ్యలేదు. ఒకరిద్దరు కదలబోయారు కాని, నిశీథుడు తమవైపు చూసేసరికే తలలు కూర్చుండిపోయారు.

విధిలేక పర్వతరాయుడివైపు చూశాడు శంభునాథుడు. నిశీథుడిముందు నిలబడి నేరారోపణ చెయ్యటానికి భయపడుతున్న కుమారుణ్ణి బలవంతంగా లేపి మంట ముందు నిలబెట్టాడు పర్వతరాయుడు.

"స్నేహితులారా, చూడండి! నా కుమారుణ్ణి ఎలా

హింసించాడో....” అని చూపించాడు.

వాచి-మూసుకుపోయిన కనులతో, తెగి-వాచిన పెదిమలతో భయంకరంగా వున్నాడతడు. అతన్ని చూపిన తర్వాత నిజంగానే విశిఖుడు అతన్ని క్రూరంగా హింసించాడేమో అనుకున్నారు అందరూ.

అందరికీ వెనుకగా చీకటిలో నిలువబడ్డ వృద్ధ దంపతులు మాత్రం అలా అనుకోలేదు. వారి మనుమరాలు పదునాలుగేళ్ళ పడుచుపిల్ల వారి వెనుకే నిలబడి చెమ్మగిల్లిన కనులతో అంతా చూస్తున్నది ఆ రోజు సాయం సమయంలో ఎండు చితుకులు ఏరుతున్న అదనులో ఆమెను అటకాయించాడు పర్వతరాయుని కుమారుడు. అందుకే విశిఖుకి చేతుల్లో అలా చావు దెబ్బలు తిన్నాడు. ఆ సంగతి వారా విచారణ సంఘానికి చెప్పుకోలేదు. తను చెప్తే వారి గౌరవానికి భంగం వాటిల్లుతుందేమో అని మౌనం వహించాడు విశిఖుడు.

ఫలితం అతను నేరస్థుడని నిరూపింపబడింది. వలస బృందంనుంచి బహిష్కరించటానికి నిర్ణయింపబడింది.... మరునాడు వుదయం కొందరు అశ్వికులు అతన్ని వారు ప్రయాణించబోయే మార్గానికి దూరంగా తీసుకుపోయి వదలాలని ఆలోచించబడింది. అంతవరకూ మరెట్టి గొడవలూ జరగకుండా అతన్ని బంధించి వుంచాలని కూడా తీర్మానింప బడింది.

* * *

"పాపం! మాతోకలిసి ప్రయాణించాలని చాలా కలలు కని వుంటావ్! అవన్నీ కల్లలు అయిపోయాయి కదూ!" విశిఖుకి ముందు కూర్చుంటూ అన్నాడు శంభునాథుడు.

వాతావరణమంతా చాలా ప్రశాంతంగా వుంది. వలస

బృందమంతా గాఢ నిద్రలో వుంది. పహరా కాస్తున్న ఆశ్వికుల మాటలు, వారి అశ్వాల డెక్కల చప్పుడు తప్ప మరెటువంటి శబ్దమూ వినిపించటంలేదు

కాళ్ళు-చేతులు బంధింపబడి, శంబునాథుడి శకటచక్రానికి ఆనుకొని కూర్చున్నాడు విశీథుడు. శంభునాథుని మాటలు విని చిరునవ్వు నవ్వాడు.

"ఏది ఏమైనా నా దగ్గిర ఇరవై నాణేలు వసూలుచేశావ్. వీలాగా గౌరవంగా దాచుకోవటం చేతనయితే ఎప్పుడో బాగుపడి వుండేవాణ్ణి." సమాధానమిచ్చాడు విశీథుడు.

శంభునాథుడి ముఖం ఎర్రపడింది. పళ్ళు పటపట కొరికి, విశీథుడి చెంపమీద బలంగా కొట్టాడు.

"కట్టిపెట్టు నీ అసందర్భ ప్రేలాపనలు!" కోపంతో అన్నాడు.

"వెయ్యి కుటుంబాలకు, కుటుంబానికి ఇరువది నాణేలు చొప్పున ఇరువది వేల బంగారు నాణేలు! ఇటువంటి పని మరో రెండుసార్లు చేస్తే లక్షాధికారివై పోతావ్ సుమా!"

మరొకసారి విశీథుడి చెంప పగిలింది. పెదవుల చివర్ల నుంచి రెండు రక్తపు చుక్కలు గడ్డంమీదికి జారాయి.

"నువ్వుపడే కష్టం ఏమీలేదు... అన్నీ ఆ అమాయకులే చూసుకుంటున్నారు. రాజులాగా ఆ జాతి గుర్రం మీద కూర్చుని అధికారం చూపించటం తప్ప ఇంకేంలేదు. దోపిడీ ...అంతా నిలువు దోపిడీ!"

శంభునాథుడి కోపం తారాస్థాయికి చేరుకున్నది. పక్కనే వున్న చర్మపు కొరడా అందుకొని విదిలించాడు.

"శంభునాథా! ఆ పని చేయకు నీ జీవితం అంతా విచారిస్తూ గడపవలసి వస్తుంది-జాగ్రత్త!" హెచ్చరించాడు

విశీధుడు.

అయినా వెనుకంజ వేయలేదు శంభునాథుడు. కొరడా ఎత్తి బలంగాకొట్టాడు. ఆ దెబ్బనుంచి తప్పించుకోవటానికి ఎటువంటి ప్రయత్నం చేయకుండా అలాగే వుండిపోయాడు విశీధుడు. గుండెలమీద ఎర్రటి గాటుపెట్టి రక్తాన్ని చవి చూపింది ఆ చర్మపు కొరడా.

విశీధుడి కళ్ళు నిప్పులు కక్కాయి. పళ్ళు బిగించి శంభు నాథుడి వంక అదోలా చూశాడు. ఆ చూపుకు వెనుకంజ వేశాడు శంభునాథుడు. కొరడా కిందికి వదిలి అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

కృత్తిక నక్షత్రాలు నడిమింటికి వచ్చాయి. పహారా వారి మాటలు కూడా మందగించాయి. బండి చక్రానికి ఆనుకొనివున్న విశీధుడు అటూ యిటూ కదిలాడు. శకటం లోపలినుంచి శంభునాథుడి గురకలు విన్పిస్తున్నాయి.

మెల్లిగా లేచాడు విశీధుడు. కాళ్ళు, చీలమండల దగ్గిర తాటితో బంధింపబడి వుండటంవల్ల సరిగా నిలబడలేక తూలి పడిపోయాడు. మరొక్కసారి ప్రయత్నించి, బండి చక్రాన్ని ఆనుకొని నిలబడ గలిగాడు. ఎదురుగా నుసిపట్టి పొగలు విరచిమ్ముతున్న మంట కనిపించింది. మెల్లిగా కప్పలాగా ఎగిరి దూకుతూ ఆ బొగ్గులను సమీపించి, వాటి మీద బంధింపబడివున్న అవయవాల నుంచాడు.

అతనూహించినంత తేలిక అవ్వించలేదా పద్ధతి. తాళ్ళతో పాటు చేతులుకూడా కాలి-బొబ్బలెక్కాయి. అరికాళ్ళు పుళ్ళు పడ్డాయి. అయినా, పళ్ళు బిగించి ఆ బాధను సహించాడు విశీధుడు. పది క్షణాలలో బంధాలు సడలిపోయాయి.

పాదాలు, బాహువులు బంధ విమోచనం పొందాయి.

మంటలు పుడుతున్న చేతులను సవరించుకుంటూ శంభు నాధుడి శకటంలోకి ప్రవేశించాడు. మల్లెపూవులాంటి తెల్లటి పాన్పుమీద వెల్లకిలా పడుకొని గురకలు తీస్తున్నాడు శంభు నాధుడు. పక్కనే అర్ధచంద్రాకారంలో పైకిలేచిన శకటపు గూడుకు తగిలించివున్నాయి అతని ప్రాణసమానమైన ధనపు సంచులు. అతని ఆస్థిపాస్తులన్నీ అక్కడే వున్నాయి.

రెండు నిముషాలపాటు ఏమీ తోచని సందిగ్ధ పరిస్థితిలో పడి నిలబడిపోయాడు విశీథుడు. ఒక పక్కగా తగిలించి వున్న తన చురకత్తుల దండను చూడగానే చేయి జాచి అందుకొని అంగీ లోపల ధరించాడు.

అనవసరంగా తన మీద శత్రుత్వం వహించి కష్టాల పాలు చేసిన శంభునాధుడికి సరియైన శిక్ష ఏమిటా అని యోచించాడు. లేపతీసి కొరడాతో కొడితే? ప్రయోజనం వుండదు. దెబ్బలు మానిన మరుక్షణం, ఆ సంగతే మరిచి పోతాడు పోనీ, అతని ధనం అపహరించుకుపోతే? ఊహూఁ! మళ్ళీ ఇటువంటి అమాయకులనే పీడించి అందుకు రెట్టింపు సంపాదిస్తాడు. అతని జీవితాంతం గుర్తుండేటట్లుచేయగల వస్తువేముంది? తటాలున విశీథుడి కళ్ళతో మెదిలింది శంభు నాధుడి కాలాశ్వం.

దానిని ప్రాణాధికంగా చూసుకుంటాడు శంభునాధుడు. అటువంటి అశ్వం మరొకటి వెయ్యికాదు, లక్ష వరహాలు పెట్టినా లభించటం దుర్లభం.

నిశ్శబ్దంగా శకటం దిగి ముందుకు పోయాడు అక్కడికి పది అడుగుల దూరంలో ఒక చెట్టు కింద కట్టి వేసి వుందా

కాలాశ్వం. తనవైపు వస్తున్న నిశీధుణ్ణి చూడగానే చిన్నగా సకిలించింది.

దగ్గిరికి పోయి మేను నిమిరాడు. పల్లి వజ్రంలాగా నిగనిగ లాడుతున్న దాని ముఖాన్ని ముద్దు పెట్టుకున్నాడు. అతని మచ్చిక చేతలకు మైమరచి బుజంమీద తల ఆన్చిందా అశ్వం.

"కళ్యాణీ! నీ యజమాని శంభునాధుడు నిన్ను నాకు ఇచ్చాడు. ఇక పద - ఈ భూమి మీద నీకూ, నాకూ ఎదురే లేదు" అంటూ పక్కనే వున్న జీను దాని మీద బిగించాడు నింధుడు.

కళ్ళెపు కొసలు చేతికి తీసుకొని ఒక్కగంతులో దాన్ని అధిరోహించాడు. నాట్యం చేస్తున్నట్లు అడుగులు ఎత్తి-ఎత్తి వేస్తూ, అతని మడమల వత్తిడికి జవాబిచ్చింది కాలాశ్వం. శకటాలకు దూరంగా అరణ్యంవైపు పరుగు తీసింది.

శకట వృత్తాన్ని దాటుతుండగా పహరా కాస్తున్న వారు "ఎవరది?" అని అడ్డుకోబోయారు. కాని కాలాశ్వాన్ని గుర్తించి, దానిమీది వ్యక్తి శంభునాధుడని భ్రమపడి వైదొలగి దారిఇచ్చారు వారి కనుల ముందే పరుగెత్తి చీకటిలో కలసిపోయింది కాలాశ్వం.

అప్పటికి గాని వారందరికీ అంత రాత్రి వేళ శంభునాధుడు అలా బయలుదేరవలసిన అగత్యమేమిటి అన్న అనుమానం రాలేదు. అప్పుడు అనుకొని మాత్రం ప్రయోజనమేముంది? నాలుగు కాళ్ళ జంతువులలో ఏదీ ఆ కాలాశ్వంతో పోటీ చేయలేదు. ఇక వారు ఎక్కివున్న సామాన్యమైన అశ్వాలు ఏపాటివి?

4

ఉలిక్కిపడి లేచికూర్చున్నాడు నిశీథుడు. ఒక చెయ్యి అప్రయత్నంగా తలగడగా అమర్చుకున్న దట్టీ కిందికి పోయి పదునైన చురకత్తితో బయటకు వచ్చింది. దాన్ని పిడికిలిలో బిగించి పట్టుకొని చుట్టూ కలియచూశాడు. దట్టమైన అడవి ప్రాంతమది. చుట్టూ జడలు విరబోసుకున్న భూతాలలాగా నిలబడి వున్నాయి పెద్ద పెద్ద చెట్లు. వాటి కొమ్మల్లో నుంచి వచ్చిన గాలి ఒక విధమైన యీల శబ్దం చేస్తోంది. కటికచీకటి....చుట్టూ భయంకరమైన అరణ్యం. ఆపైన అటువంటి శబ్దం....ఎంత సాహసి అయినా నిశీథుడి గుండె కొద్దిగా చలించింది.

ఇక ఆ ప్రదేశంలో వుండటం మంచిది కాదనుకొని లేచి నిలబడ్డాడు. దట్టీ తీసి నడుముకు చుట్టుకుంటూ కాలాశ్వం కోసం చూశాడు.

అతను కట్టివేసిన స్థలంలో కాలాశ్వం లేదు! దడ-దడలాడుతున్న గుండెలతో పోయి చూశాడు. తాడుగా పేని దాన్ని బంధించిన మర్రివూడలు మధ్యకు తెగిపోయి వున్నాయి.

ఒక్క క్షణం నిరాశా నిస్పృహలు నిశీథుడి అంతరంగాన్ని ఆవరించి, అతన్ని వివశుణ్ణి చేశాయి. కాలాశ్వంతో గడిపినది ఒకే ఒక రోజైనా, దాని మీద ఎనలేని మమకారం ఏర్పడిందతనికి. అటువంటి అశ్వం కట్లు తెంచుకుని పారిపోయిందంటే బాధకలుగక ఏమౌతుంది?

మరొక్కసారి ఏదో వింత శబ్దం అతని కర్ణరంధ్రాలకు సోకింది. వెంటనే అటు తిరిగాడు. తన్ను నిద్ర నుంచి

పేల్చోకాలిసింది ఆ శబ్దమే అని గ్రహించి, వేగంగా అటు వైపు పరుగు తీశాడు.

ఉన్నట్లుండి బ్రహ్మాండమైన గర్జనతో మారుమ్రోగిపోయింది ఆ ప్రదేశం. దాని వెనకనే మరో రెండు గర్జనలు వినిపించాయి. వాటిని మించి వినిపించింది కాలాశ్వపు సకిలింపు....

పొదలకు అడ్డుపడి పరిగెత్తుతున్న విశోధుడు ఆ గర్జనలు విని ఎక్కడివాడక్కడే ఆగిపోయాడు. ఆ శబ్దాలు అతనికి సుపరిచితాలే. వేటాడే సింహపు గుంపు చేస్తున్న గర్జనలవి. జంతువును చుట్టుముట్టి అన్నీ కలిసి హత మార్చుతాయి. కాలాస్వం వాటి పాలబడిందని గ్రహించాడు.

నిశ్శబ్దంగా అడుగులు వేస్తూ ముందుకు సాగాడు. పది అడుగులు కూడా వేయక ముందే కళ్ళ ఎదుట ప్రత్యక్షమయింది సింహాల గుంపు.

మొత్తం ఆరు సింహాలున్నాయా మందలో. ఆరూ, ఆరు పక్కలనుంచి కాలాశ్వాన్ని కమ్ముకువస్తున్నాయి. ఇనుప నాడాలు బిగించిన డెక్కలతో భూమిని దువ్వుతూ బుసలు కొడుతోంది కాలాశ్వం.

దట్టమైన పొద చాటున నిలబడి తను చేయవలసిన పనిని గురించి ఆలోచించాడు విశోధుడు. ఏమి చేసినా కాలాశ్వం తనకు దక్కదన్న విషయం స్పష్టమై పోయింది. అలా చూస్తూ వుంటే మరో పది క్షణాలలో దాన్ని హతమార్చక పూరుకోవా సింహాలు అలా కాదని ఒకటి-రెండు సింహాలను చంపి, ఏ మాత్రం వీలు కలగించినా కాలాశ్వం శరవేగంతో అక్కడి నుంచి పారిపోతుంది. ప్రాణభయంతో పరుగెత్తే అశ్వాన్ని సింహాలు కాదు గదా....గండభేరుండాలు కూడా

వెన్నంటి అడ్డుకోలేవు.

పెద్దగా గాండ్రించి ముందుకు దూకాయి కాలాశ్వానికి ముందున్న మూడుసింహాలు వెంటనే చెవులు చిల్లులు పడే టట్లు సకిలిస్తూ గాలిలోకి లేచింది కాలాశ్వం. క్షణ కాలం దాని దృష్టి ముందున్న సింహాలమీదే కేంద్రీకృతమయింది. వెంటనే వెనుక వున్న సింహాలు నిశ్శబ్దంగా ముందుకు దూకాయి.

అవి కాలాశ్వం మీద పడకముందే గాలిని చీల్చుకుంటూ ఒకదాని వెనుక ఒకటిగా పోయి, వాటి గుండెల్లో దిగబడ్డాయి మూడు చురకత్తులు. పెద్దగా మూలుగుతూ కింద పడి పోయాయా సింహాలు. మరుక్షణం మెరుపులా వెనుతిరిగింది కాలాశ్వం. అడ్డు వచ్చిన పొదల మీదనుంచి దూకుతూ కాంతిని మించిన వేగంతో ఆ ప్రదేశం నుంచి పారి పోయింది.

దాన్ని అనుసరించే ప్రయత్నాలు చెయ్యలేదు మిగిలిన సింహాలు. వాటికి అశ్వాల సంగతి బాగా తెలుసు. అందుకే ఎటూ పోకుండా సరాసరి నిశీధుడు నిలబడి వున్న పొదకేసి రాసాగాయి. అవి తనను పసికట్టాయని గ్రహించి, తను కూడా వెనుతిరిగి కాలికి బుద్ధి చెప్పాడు నిశీధుడు. కనిపించిన మొట్టమొదటి చెట్టును అధిరోహించి ప్రాణాలు కాపాడు కున్నాడు

భయంకరంగా గర్జిస్తూ ఆ చెట్టు కిందే కాపు వేశాయా మూడు సింహాలూ. అవి అక్కడ వుండగా అతను కిందికి దిగలేడు. అతను అక్కడే ఉండగా అవి చెట్టు వదలి పోవు.

* * *

తూర్పుదిక్కు తెల్లవడగానే ప్రయాణం ప్రారంభించాయి వృషభశకటాలు. అన్ని శకటాల కంటే ముందు నడుస్తున్న తన శకటం మీద తూర్పుని దిక్కులు చూస్తున్నాడు శంభునాధుడు. తన కాలాశ్వాన్ని విశిధుడు అపహరించాడని తెలిసిన క్షణం నుంచీ పూర్తిగా మారిపోయాడు. ఇదివరకటి ఠీవి, దర్పం అతనిలో కనిపించటం లేదు. ఏదో దీర్ఘాలోచనలో వున్నాడు. అతన్ని మాట్లాడించటానికి భయపడిసాగారు వలస బృందంలోని వారందరూ.

సూర్యుడు రెండు బారలు పైకిలేచే వేళకు కాలాశ్వపు జాడలు అనుసరించి పోయిన అశ్వికులు తిరిగి వచ్చారు. ఆత్రంగా వారికి ఎదురు పోయాడు శంభునాధుడు తాము చూపిన వివరాలు అందించారు అశ్వికులు. సింహపుపోరాటం వారి దృష్టినుంచి తప్పించుకోలేదు. విశిధుడి చురకత్తులు వారి కంట పడ్డాయి. వాటితో పాటు మరొకవిషయం కూడా వెల్లడించారు.

“సింహాలు వెంబడించగా పారిపోయి, ఆ చీకటిలో అదృష్ట వశాత్తూ ఒక మారేడు చెట్టు ఎక్కాడు విశిధుడు. వెలుగు వచ్చిన తర్వాత ఆ విషయం గ్రహించిపలు తురాళ్ళ లాంటి మారేడు కాయాలతో ఆ సింహాల్ని హింసించాడు. అందుకు రక్తపు మరకలతో నిండిన మారేడు కాయలే నిదర్శనం బాధను తాళలేక ఆ ప్రదేశాన్ని వదిలాయా సింహాలు వాటితో పాటు తనదారిన తాను వెళ్ళిపోయి వుంటాడతను” అని అన్నారు.

ఏది ఏమైనా-కాలాశ్వం విశిధుడి వశంలోలేదన్న విషయం శంభునాధుడి ఆశలను రేకెత్తించింది। వారిని తరచి-తరచి ప్రశ్నించి కాలాశ్వం పోయిన దిశ తెలుసుకున్నాడు. ఆ

క్షణం నుంచీ ప్రయాణం ఎప్పుడు పూర్తి అవుతుందా అని రోజులు లెక్క పెట్టసాగాడు.

5

గల గల మని చిరు శబ్దాలు చేస్తూ ప్రవహిస్తున్న కొండ వాగును చూడగానే పోతున్న ప్రాణం లేచి వచ్చింది విశిధుడికి. తడబడుతున్న అడుగులతో పోయి మోకాలి లోతున్న ఆ నీళ్ళలో పడ్డాడు. కడుపు పట్టినన్ని తాగి, వెల్లికిలా తిరిగి పడుకున్నాడు.

నర నరాలకూ వ్యాపించిన వేడి క్రమంగా తగ్గిపోసాగింది. ఒక్కసారి దీర్ఘంగా, తృప్తిగా నిట్టూర్చి, నీటిలో నుంచి లేచి గట్టు మీద విశ్రమించాడు. కాలాశ్వపు జాడలు అనుసరిస్తూ బయలుదేరి అప్పటికి మాసం రోజులు గతించాయి. జాడలు కనుపించినా అశ్వం అంతులేదు. అయినా, పట్టు వదలకుండా వెన్నాడుతూనే వున్నాడు. దుస్తులు చిరిగి పీలికలై పోయాయి. పాదరక్షలు ఎప్పుడో పోయాయి నేళకు సరియైన ఆహారం లేకపోవటం వల్ల బాగా కృపించి పోయాడు.

ప్రాణాలు తోడిన దాహం తీరగానే తనున్న పరిస్థితిని అంచనా వేసుకున్నాడు. ఆ ప్రాంతమంతా అడవి జాతుల వారిది. వారి రాజ్యంలో ప్రవేశించిన నాగరికులను ప్రాణాలతో వదిలి పెట్టరు వారు అంతకు ముందురోజే చెంచులచేతిలో చిక్కబోయి అదృష్టవశాత్తూ తప్పించుకోగలిగాడు. ఇంకో సారి అటువంటి అవకాశం లభించకపోవచ్చు వారి చేతికి చిక్కిన మరుక్షణం సజీవంగా చితిఎక్కక తప్పదు.

"వెనుతిరిగి వెళ్ళిపోదామా?" అనుకున్నాడు. కాని కాలాశ్వపు జాడలు ఆ ప్రాంతల్లో చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి. అంత సమీపంలోకి వచ్చి దాన్ని చేజిక్కించుకోకుండా వెనుతిరగటంయిష్టం లేకపోయింది. "ఎలాగూ ఇంత దూరం వచ్చాను. ఇంకొంచెం ముందుకు పోతే మునిగిపోయింది ఏముంది?" అని ఆలోచించి లేచాడు.

కొండవాగు సమీపంలో దట్టంగా పెరిగి వున్నాయి వెదురుపొదలు. చురకత్తి సాయంతో బలమైన వెదురుబద్ద నొకదాన్ని చీల్చి, శుభ్రంగా చెక్కాడు. అంతకు ముందు నాలుగురోజుల క్రితం ఒక నక్కను చంపి దాని నరాలను ఎండబెడుతూ వచ్చాడు. ఆ నరాలను అల్లెతాడుగా పేని, ఒక వింటిని తయారు చేశాడు. వెదురుబద్దలనే చివరల సూదిలా చెక్కి అంచులు తయారు చేసుకొని, వెదురు బొంగుతో వాటికొక అంబులపొది రూపొందించాడు.

విల్లంబులు ధరించగానే సగం ధైర్యం వచ్చినట్లు అనుభూతి పొందాడు విశీధుడు. ఎంతయినా చెంచులను గాని, కోయలను గాని సమీపం నుంచి ఎదిరించటం కష్టం. అటువంటి అవసరమే రాకూడదని భగవంతుణ్ణి ప్రార్థించాడు. ఒకవేళ వస్తే తనతో పాటు మరో పదిమందిని తోడు తీసుకొని చచ్చిపోవటానికి తగిన ఏర్పాట్లు చేసుకొని ఆ ప్రదేశాన్ని వదిలాడు.

* * *

క్రమంగా చుట్టూ వున్న పరిసరాలు మార్పులు చెందటం ప్రారంభించాయి. దట్టమైన చెట్ల స్థానంలో చిన్న-చిన్న రాతిగుట్టలు కనిపించసాగాయి. పోనూ-పోనూ అరణ్యం క్షీణించిపోయి, కొండ ప్రదేశం మొదలుకాసాగింది.

కొండ గుట్టల్లో ప్రవేశించగానే మరింత జాగ్రత్తగా ప్రయాణించసాగాడు నిశీధుడు.

అటువంటి ప్రదేశంలోనే అడవి దున్నలు మందలు. మందలుగా తిరుగుతూ వుంటాయి. వాటిని వేటాడటం కోసం "కోయలు" కూడా ఆ పరిసరాలలోనే సంచరిస్తూ వుంటారు. చెంచుజాతి వారిలాగా అరణ్యాలలో నివసించరు వారు. విశాలమైన కొండ లోయల్లో కాపురముంటారు. మాంసాహారులు కాబట్టి, అక్కడి జంతువులను వేటాడి జీవిస్తూవుంటారు.

కోయదండు కంట పడకుండా వెనుకా ముందూ చూసు కుంటూ అడుగులు వేయసాగాడు నిశీధుడు. అయినా, వారి కంటపడ్డాడు.

సర్రున దూసుకువచ్చిందొక బాణం. సూటిగావచ్చి అతని తల మీదినుంచి దూసుకుపోయింది. ఎగిరి పక్కనే వున్న గుట్ట చాటున పడ్డాడు నిశీధుడు. మోకాళ్ళు, మోచేతులు కొట్టుకుపోయినా లక్ష్యపెట్టకుండా విల్లు ఎక్కుపెట్టి వెదురు బాణం తొడిగాడు.

పది క్షణాలపాటు గంభీరమైన నిశ్శబ్దం ఆవరించింది ప్రదేశాన్ని. దడదడ లాడుతున్న గుండెలతో వూపిరి బిగ పట్టి, ఒదిగి కూర్చున్నాడు నిశీధుడు. శత్రువులు ఎంతమంది వున్నారో తెలియలేదు. ఎక్కడవున్నారో అంతకన్నా తెలి యదు. ఏమాత్రం కదిలినా, చిరుశబ్దంచేసినా మరొక కరకు కోల దూసుకు వస్తుందని తెలుసు. మొదటిసారి అదృష్ట వశాత్తూ తప్పిపోయింది. ఈసారి అలాపోదు-సూటిగా వచ్చి గుండెల్లోనే దిగబడుతుంది!

పావు ఘడియసేపు వేచియున్నా, చుట్టుపట్ల ఎటువంటి

కదలికా కన్పించలేదు. విల్లంబులు గట్టిగా పట్టుకొని మెల్లిగా మోకాళ్ళమీద లేచాడు. తను దాక్కున్న బండిమీదినుంచి అవతలికి చూశాడు.

'టంగ్' మంటూ మోగిందొక వింటినారి. ఆ శబ్దం అతని చెవులకు వినిపించేయిందే ఒక బాణంవచ్చి బండకు తగిలింది. చటుక్కున తల వంచి బండ చాటున ఒదిగి పోయాడు, శత్రువు సమీపంలోనే వున్నాడని తెలిసింది. తను అనుకున్నట్లు ఎంతోమంది కాక-ఒక్కడే అని కూడా తెలిసిపోయింది. లేకపోతే యీపాటికి మరో పది బాణాలు బండ చుట్టూ కొండ తేనెటీగల్లాగా ముసురుకొని వుండేవి.

శత్రువు మాటువేసిన దిశ తెలియగానే మెల్లిగా వెనక్కి జరిగాడు నిశీధుడు శబ్దం కాకుండా అడుగులు తూచి-తూచి వేస్తూ, ఆ బండను వదలి పది ధనువుల దూరంపోయాడు. సమీపంలో వున్న బండరాళ్ళను చాటు చేసుకొని వృత్తాకారంలో చుట్టూ తిరిగి, శత్రువు వున్నాడని వూహించిన బండరాతిని సమీపించాడు.

ఎదుటవున్న పొదను కొలదిగా పక్కకునెట్టి, ఆ సందులోనుంచి చూశాడు ఆజానుబాహుడైన కోయదొర ఒకడు బండచాటున నక్కివున్నాడు.

"నిశీధుడు ఓపిక నశించి పైకి లేస్తాడేమో, వెంటనే హతంచేద్దామని" కాచుకొని కూర్చున్నాడు.

మెల్లిగా పొదలోనుంచి బయటకువచ్చి చిన్నగా దగ్గాడు నిశీధుడు. మెరుపులా వెనుతిరిగాడా కోయదొర. చేతులో వున్న వింటినారిని వెనక్కిలాగాడు.

నిశీధుడి వింటినారి మృదువుగా ఝుంకారం చేసింది. సూదిలా చెక్కివున్న వెదురుబద్ద సూటిగాపోయి కోయదొర

ముంజేతిలో గుచ్చుకుంది. ప్రాణ హాని చేయగల గాయం తగులక పోయినా, ఆ అదటుకు అతని చేతిలోని విల్లు జారి కింద పడిపోయింది. ఎక్కుపెట్టబడివున్న అతని బాణం నిరపాయకరంగా గాలిలోకి లేచిపోయింది.

తన బాణంకూడా కింద వదిలి దట్టీలోనుంచి చురకత్తి తీసి ముందుకు అడుగు వేశాడు నిశీధుడు. తనకు చావు తప్పదని నిశ్చయించుకున్నాడు కోయదొర. వెంటనే 'మరణగీతం' ఆలాపించటం ప్రారంభించాడు.

'మరణగీతం' ఆలాపించటం అనేది అడవి జాతివారి సాంప్రదాయం. మృత్యువు వస్తున్నట్లు తమకు తెలుసునని, తాము అందుకు భయపడటంలేదని తెలియచెప్పటమే ఆ సాంప్రదాయం యొక్క అర్థం.

విషాద సూచకమైన ఆ అరుపులాంటి పాట వినేసరికి, నిశీధుడి వళ్ళు జలదరించింది. చురకత్తి ఎత్తి అతని మీదికి దూకాడు. నోరు మూయమని గద్దించి పలికాడు. అదిరిపోయి ఆలాపన ఆపుచేశాడు కోయదొర. కళ్ళు అప్పగించి చూడసాగాడు.

"అతన్ని ఏం చేయాలా?" అన్న సందిగ్ధంలో పడిపోయాడు నిశీధుడు. తను ఏమాత్రం ఏమరుపాటుగా వున్నా చంపటానికి ప్రయత్నిస్తాడు. అలా అని నిరాయుధుణ్ణి చంప మనస్సు వప్పటంలేదు.

"చూస్తావేం? చంపు...." మెల్లిగా అన్నాడు కోయదొర.

ఆ మాటలతో మరింత చలించిపోయాడు నిశీధుడు. కోయదొరను చంపాలన్న ఆలోచనే అతని మనస్సునుండి తుడిచి పెట్టుకు పోయింది. చురకత్తిని దట్టీలో దోపుకున్నాడు.

"దొరా! నీకు ఏం అపకారంచేశానని నామీద విరుచుకు పడ్డావ్?" అడిగాడు.

"బుల్లోడా....మీ నాగరికులు మాకు శత్రువులు. మేం వంటరిగా కనపడితే చంపుతారు. మరి మిమ్మల్ని వూరికే వదిలిపెట్టాలా?" ఎదురుప్రశ్న వేశాడు కోయదొర.

ఆ మాట యదార్థమని వప్పుకోక తప్పలేదు విశీధుడికి. కోయల దగ్గిర మంత్ర తంత్రాలు వుంటాయని వెంటపడి చంపుదారు నాగరికులు. అలాగే నాగరికులను క్రూరంగా హింసించి చంపుతారు కోయలు.

"నీ పేరేమిటి?" ప్రశ్నించాడు.

"చిలుకదొర."

"చిలుకదొరా! నిన్ను వదిలేస్తే తిరిగి నన్ను చంప టానికి ప్రయత్నించవ్ కదా?"

"అమ్మమ్మ-ఎంతమాట!" అంటూ విదానంగా, తన చేతలను విశీధుడు అపార్థం చేసుకోకుండా బొడ్డులోనుంచి చిన్న కత్తిని తీశాడు చిలుకదొర. విశీధుడి ఎడమచెయ్యి అందుకొని మణికట్టుమీద చిన్న గాటుపెట్టాడు. తన కుడి చేతిమీద కూడా అదే మాదిరి గాటుపెట్టుకొని రెండు చేతు లనూ కలిపి, వాటి మీద తన విల్లంబులు ఆనించాడు.

"తండ్రీ సూర్యభగవంతుడా, తల్లీ భూమాతా.... చూడండి. నేటి నుంచి ఈ బుల్లోడు నా ప్రాణస్నేహితుడు. ఇతని శత్రువులు నా శత్రువులు....మిత్రులు నాకు కూడా స్నేహితులే" అంటూ పంచభూతాల సాక్షిగా ప్రమాణం చేశాడు.

"చాలా బుల్లోడా! ఇక పద" అని విల్లంబులు బుజం మీద వేసుకొని ముందు దారితీశాడు.

జరిగిన సంఘటనతో నిశీధుడి నోట మాట రాలేదు. నిద్రలో నడుస్తున్న వాడిలా అవకతవకగా అడుగులు వేస్తూ అతన్ని అనుసరించాడు.

* * *

"...మా గూడెంలో నేనొక గుంపుకు నాయకుణ్ణి... ఇంతవరకూ కొండదేవర అనుగ్రహంవల్ల నేను తల పెట్టిన ఏ పనీ కాకుండాపోలేదు. వేటకు పోతే సమృద్ధిగా మాంసం లభించేది. చెంచులతో జరిగిన యుద్ధంలో నా గుంపుదే విజయం. అందరూ నన్ను కొండదేవర ప్రతి రూపంలా గౌరవించేవారు. అటువంటిది రెండుమాసాల నుంచీ నేను చేసిన పనులు ఎదురుతిరగసాగాయి. వేట సాగటంలేదు. చెంచుల చేతిలో చావుదెబ్బలు తిన్నాం. ఇక గూడెంలో నా పరిస్థితి ఎలా వుంటుందో నువ్వే గమనిక చేసుకో..." అని ఆగాడు చిలుకదొర.

సానుభూతిగా తల వూగించాడు నిశీధుడు.

"రెండు నెలల క్రితం గూడెపు నాయకుడే నన్ను చూసి లేచి నిలబడేవాడు ఇప్పుడు చిన్నబిడ్డలు కూడా నన్ను లెక్క చేయటం లేదు. అందుకే శ్వేతాశ్వాలకోసం బయలు దేరాను."

"శ్వేతాశ్వాలా?" అర్థంకాక అడిగాడు నిశీధుడు. వాటికీ, చిలుకదొర పరిస్థితికీవున్న సంబంధం ఏమిటో అతనికి అంతుబట్టలేదు.

"....అవే బుల్లోడా ... తెల్లగుర్రాలు.... అడవి మొదట్లో వున్న చెంచు గూడెంలో వున్నాయి. వాటిని అధిరోహిం

చిన వాడికి అపజయం అంటూ వుండదు. గురిచూసి వదిలిన బాణాలుకూడా గురి తప్పి పక్కకు పోతాయేగాని వాటికి తగులవ్. అవి వుండబట్టే మా గుంపును చిత్తుచిత్తుగా పడకొట్టగలిగారా చెంచులు."

"ఐతే మనం పోతున్నది ఆ చెంచుగూడేనికా?" అడిగాడు నిశీధుడు.

"అవును, బుల్లోడా.... ఆ తెల్ల గుర్రాలు రెండే రెండు వున్నాయి. ఒకటి నీకు-ఒకటి నాకు. ఇక మనకు ఎదురే వుండదు...." కళ్ళు అదోక రకమైన వింత కాంతితో మెరుస్తుండగా అన్నాడు చిలుకదొర.

నిశీధుని కళ్ళల్లో కాలాశ్వం మెదిలింది. చిలుక దొర చెప్పిన శ్వేతాశ్వాలు వంద అయినా దానిముందు తీసికట్టే. అది లభించనినాడు యిటువంటి అశ్వాలు వుండికూడా ప్రయోజనం ఏముంది-అనుకున్నాడు.

"ఏంది బుల్లోడా, ఆలోచిస్తున్నావ్?" నిశీధుడి మౌన ముద్రను గమనించి అన్నాడు చిలుక దొర.

"అహఁ, ఏమీలేదు....అదే ఆ శ్వేతాశ్వాల గురించే ఆలోచిస్తున్నా" అన్నాడు నిశీధుడు ఆలోచనల నుండి బయటపడుతూ.

"అదేదో అక్కడికి చేరింతర్వాత ఆలోచించవచ్చు... ఇక పడుకో...." అంటూ తన గొంగళి కింద పరిచి నిశీధుణ్ణి బలవంతంగా దానిమీద పడుకోపెట్టాడు చిలుక దొర. తను మట్టి నేలమీదే శయనించాడు.

అలసిపోయి వున్నందున వెంటనే గాఢనిద్రలో మునిగి పోయాడు నిశీధుడు. వెలుగు వచ్చేదాకా చిలుక దొర మేలు

కువే వుంది, అడవి జంతువులు తమమీద పడకుం
కాపలో వున్నాడని అతనికి తెలియదు.

* * *

సూర్యుడు రాకముందే నిశీధుణ్ణి లేపి ప్రయాణం కొన
సాగించాడు చిలుక దొర ఎక్కడా ఆగకుండా ప్రయాణించ
చీకటిపడేసరికి చెంచు గూడెపు పొలిమేరల్లోకి చేరుకున్నారు

చెంచు గూడెం చుట్టూ ఒక కొండ వాగు ప్రవహిస్తు
వున్నది. దాని ఒడ్డున దట్టంగా పెరిగిన చెట్లగుంపులో ని
బడి అక్కడి విశేషాలను నిశీధుడికి ఎరుకపరిచాడు చిలు
దొర.

వాగుఒడ్డునే ఒక పాకలో వున్నాయి శ్వేతాశ్వాలు
వాటికి కాపలాగా వందమంది చెంచువీరులు నియమింపబ
వున్నారు వారందరూ ఆ పాకచుట్టూ పక్కలు పరచుకొ
శయనించబోతున్నారు అశ్వాలను చేరాలంటే వారినందరి
దాటిపోవాలి. మసక వెలుగులో చిలుక దొర మాటల
వింటూ ఆ పాకవంకే చూడసాగాడు నిశీధుడు.

మతి వున్నవాడు ఎవడూ అంత బలమైన కాపల
వుండగా అశ్వాలను అపహరించటానికి పూనుకోడు. ఆ ప
చేయటంలోవున్న ప్రమాదాలను గురించి ఆలోచించి
కొద్దీ అతని గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. అయినా
మొండిగా ముందంజ వేశాడు.

నిశ్శబ్దంగా నీటి అంచునవున్న పొదలలోకి చేరారు
రాతి విగ్రహాలలాగా కదలకుండా కూర్చుని అర్ధరాత్రి
అయ్యేవరకూ వేచి వున్నారు. అవతలి ఒడ్డున కాపలావా
గురకలు నీటిమీదనుంచివచ్చి, వారి చెవులపడ్డాయి. సై
చేసి నీటిలోకి జారాడు చిలుక దొర. దట్టీలోవున్న చురకత్తి

నోట కరచుకొని, మంచులాగా చల్లగావున్న నీటిలోదిగాడు నిశీధుడు.

శబ్దంకాకుండా ఈదుతూ ఆవలి ఒడ్డును సమీపించారు. ముందు ఒడ్డును సమీపించి ఒక కాలుఎత్తి దగ్గరలోవున్న రాతిమీద వేశాడు నిశీధుడు. రాతిబండ చాటునుంచి ఒక ఆకారంవచ్చి ఆ కాలును వాసన చూసింది.

ఎక్కడివాడక్కడ బిగుసుకుపోయాడు నిశీధుడు. అతని వంటిలోని రక్తం గడ్డకట్టింది. వాసన చూస్తున్నది ...ఒక వేటకుక్క. తమను పసికట్టింది. ఇక గట్టిగా అరిచి అందరినీ లేపటమే తరువాయి.

అలా అనుకుంటుండగానే 'గుర్రు'మన్నదా శునకం. ఆ శబ్దంతో తెలివి తెచ్చుకున్నాడు నిశీధుడు. మెరుపులా నోటిలోని చురకత్తినితీసి బలంగా శునకపు తలమీద పొడిచాడు.

పుర్రెకు తగిలి ఖంగుమన్నది చురకత్తి. చిన్నగా మూలుగుతూ నేల వాలిపోయింది వేటకుక్క. అది మరెట్టి శబ్దం చేయకుండా నీటిలోకి లాగి రెండవ కాలికింద పెట్టి తొక్కిపట్టాడు.

"లెస్స బుల్లోడా, లెస్స ..కాలనాగులా కదిలావ్ సుమా! నిజంగా కాలనాగువే నువ్వు "మెచ్చుకున్నాడు చిలుకదొర.

శునకపు పుర్రెకు తగిలి మొక్కపోయిన కత్తిని చూసుకుంటూ ఆ మాటలు పట్టించుకోలేదు నిశీధుడు. తన జీవితాంతం కాలనాగు పేరుతోనే పిలువబడబోతున్నాడనికూడా వూహించలేదు. మెల్లిగా ఒడెక్కి మోకాళ్ళమీద పాకుతూ శ్వేతాశ్వాలున్న పాకవైపు పోయాడు.

మొత్తం నాలుగు వరసల్లో పడుకొని వున్నారు చెంచు వీరులు.

శ్వేతాశ్వాలున్న పాక వారి మధ్య వున్నది. మొదటివరుస దగ్గిర ఆగి చుట్టూ కలియచూశారు చిలుక దొర విశీధుడు. పాకలోకి ప్రవేశించాలంటే, శయనించివున్న చెంచువీరుల మీదినుంచే పోవాలి. ఎవరికి ఏమాత్రం స్పర్శసోకినా, అందరూ లేచి కూర్చుంటారు.

"బుల్లోడా! ఎటుపోదాం?" విశీధుడి చెవిదగ్గర నోరుపెట్టి గుసగుస లాడాడు చిలుక దొర. అతనామాటలు అంటున్న సమయంలోనే వారికి సమీపంలోవున్న చెంచు వీరుడొకడు ఆవలిస్తూ లేచి కూర్చున్నాడు. నిద్ర కళ్ళతో అటూ ఇటూ చూశాడు. తనకు సమీపంలోవున్న రెండు ఆకారాలను చూడగానే కిందపెట్టిన గండ్రగొడలి మీదికిపోయింద అతనిచేయి.

విశీధుడు తన చురకత్తి మీద చేయి వేసేలోపలే గాలి కన్నా వేగంగా కదిలాడు చిలుక దొర. అమాంతంగా ఆ చెంచువీరుడి మీద పడ్డాడు. మొలలోవున్న బాకుతీసి అతని కంఠాన్ని కోసిపారేశాడు. బుడగలు బుడగలుగా పైకి పుబికింది రక్తం. ఆ చెంచువీరుని కంఠ నాళంలోనుంచి. చప్పుడు చేయకుండా ఆ శరీరాన్ని నీటిఒడ్డుకు చేర్చాడు చిలుక దొర.

చనిపోయిన చెంచువీరుని గొంగళిని చూడగానే విశీధుడికి ఒక ఆలోచన వచ్చింది. చిలుక దొరకు సైగచేసి, ఆ గొంగళిని ముసుగులాగా కప్పుకున్నాడు. ఎడమచేతితో చురకత్తిని బిగించి పట్టుకొని, నిద్రిస్తున్న చెంచుల మధ్య నుంచి పాకవైపు అడుగులువేశాడు.

సరిగ్గా పాక ఇంకో పది అడుగులదూరంలో వుండగా దాని సమీపంలో పడుకొనివున్న వీరుడొకడు లేచి విశీధుణ్ణి అటకాయించాడు.

"ఎవతది." అన్నాడు కళ్ళు నలుముకుంటూ.

"నేనే!" అదోమాదిరి కంఠంతో అస్పష్టంగా సమాధాన మిచ్చాడు నిశీధుడు, ముఖంమీది గొంగళిని మరింత ముందుకు లాగుకుంటూ.

"ఎవరూ? సింగా! ఏందిరా చీకట్లో తచ్చాడుతున్నావ్?" నిశీధుణ్ణి తన సహచరుడనుకొని ప్రశ్నించాడా చెంచువీరుడు.

"ఏమీ లేదు....పాకలో జీవాలేదో గొడవ చేసినట్లు అని పిస్తేనూ" గొణిగాడు నిశీధుడు.

"సరే పోయి చూడు....ఖా కాపలా కాదు గాని, కంటి నిండా కునుకే లేదురా!" గట్టిగా ఆవలిస్తూ గొంగళి ముసుగు బిగించాడతను.

చిన్నగా నిట్టూర్చి తన అదృష్టదేవతకు అభివందనాలు అర్పించుకున్నాడు నిశీధుడు. చిటికెలో ఒక ప్రమాదం తప్పిపోయింది.

ఇక ఏ మాత్రం అలస్యం చేయకుండా పాకలో ప్రవేశించాడు. అతన్ని చూడగానే బెదిరి కాళ్ళు తొక్కుకో సాగాయి శ్వేతాశ్వాలు. వాటి జంతుసహజమైన అతీంద్రియ శక్తివలన జరగబోతున్న విషయాన్ని ముందే గ్రహించాయవి.

శిరస్సుమీది గొంగళిని కిందికి జారవిడిచి అశ్వాలను సమీపించాడు నిశీధుడు. అంత కటిక చీకటిలోనూ పాలవతె తెల్లగా మిలమిలా మెరిసి పోతున్నాయా అశ్వాలు. మూడు మూరల ఎత్తున, పాలరాతిలో మలచిన శిల్పాల్లా ముద్దు వస్తున్నాయి. వాటి మేనులు నిమిరి చిన్నగా మాట్లాడుతూ భయం పోగొట్టి మచ్చిక చేసుకున్నాడు. తమను సమీపించి నది శత్రువుకాదని గ్రహించి స్థిమితపడ్డాయి శ్వేతాశ్వాలు.

చీకటిలో వాటి జీనులు ఎక్కుతున్నాయో కనిపించక తన దట్టీని చించి వాటికి కళ్ళేలు తయారుచేశాడు విశిఖుడు. ఒక అశ్వాన్ని అధిరోహించి, మరొకదాన్ని వెంట నడి పించుకుంటూ పాకలోనుంచి బయటికి వచ్చాడు.

శ్వేతాశ్వం కాలు ఎత్తి రెండు అడుగులు వేయగానే వాటి విషయం పూర్తిగా తెలిసి వచ్చిందతనికి. మెత్తగా, గాలిలో ఎగురుతున్నట్లు జారిపోతున్నాయవి వాటి వేగానికి ఎదురు లేదు. వాటిని అధిరోహించిన వాడిని వెంటపడి తరిమి బంధించటం అసంభవం. అయినా కాలాశ్వంముందు అవి తీసికట్టేనని అనుకున్నాడు. వర్షాకాలపు ఝంఝా మారుతంవంటిది కాలాశ్వపు వేగం. శరవేగంతో సుడులు తిరుగుతూ ప్రవహిస్తున్న కొండవాగు వేగం తెల్లగుర్రాలది.

శ్వేతాశ్వాన్ని కాలి మడమతో చిన్నగా నొక్కాడు. ఆ మాత్రపు ఒత్తిడికే బెదిరి ఎగిరి ముందుకు దూకింది. జోడీ ముందుకు దూకటం గమనించి అదే వేగంతో అనుసరించింది రెండవ అశ్వం.

అంతవరకూ ప్రశాంతంగా నిద్రిస్తున్న చెంచువీరులు కొంతమంది, ఎందుకో మెలకువ వచ్చి లేచారు. రెండు తెల్లటి నీడలు తమ మీదనుంచి దూకుతూ పోవటం గమనించి పెద్దగా అరుస్తూ అందరినీ లేవకొట్టేరు.

క్షణంలో గందరగోళంగా తయారైనదా ప్రదేశమంతా ఆయుధాలు అందుకొని అశ్వాలను పట్టుకోవటానికి ప్రయత్నించసాగారు చెంచువీరులు అందరూ.

వాగు ఒడునే చీకటి నీడలలో మాటువేసిన పుద్దపులిలా కాచుకొని కూర్చున్నాడు చిలుక దొర. ఎక్కుపెట్టిన వింటితో విశిఖుడి వెనుక వస్తున్న చెంచులను చికాకు పరచసాగాడు.

నీటి ఒడ్డుకు తీసుకు వచ్చాడు విశీధుడు శ్వేతాశ్వాలను. చిలుక దొరను హెచ్చరించి, ఒక అశ్వాన్ని అతనికి ఇచ్చాడు. వెంటనే నీటిలోకి దిగాయా అశ్వాలు. చేపల లాగా యీదుతూ ఆవలి ఒడ్డు వైపు దూసుకుపోయాయి.

బాణాలు ఎక్కుపెట్టి నీటి అంచున నిలబడ్డారు చెంచు వీరులందరూ. బాణాలు వదలటానికి వారికి మనస్కరాలేదు. శ్వేతాశ్వాల శక్తి మీద వారికి విపరీతమైన నమ్మకంవుంది. వాటిమీద వున్నవారిని బాణాలు ఏమీ చేయలేవు. అటువంటి సంగతి తెలిసి కూడా పదునైన బాణాలను వ్యర్థంగా పోగొట్టుకోవటం దేనికి?

ఆ మూఢ నమ్మకమే చిలుక దొర, విశీధులకు ప్రాణ బిక్ష పెట్టిందా క్షణంలో.

7

"బిల్లోడా! విటారుగా కూర్చో....మన గూడెం వచ్చేసింది." నవ్వుతూ అన్న చిలుక దొర మాటలకు ఉలిక్కిపడి సర్దుకొని కూర్చున్నాడు విశీధుడు.

శ్వేతాశ్వాలను అపహరించి వారంరోజులు కావస్తున్నది. బాణాలతో వారిని పడగొట్టటానికి సంకోచించినా వెన్నాడ టానికి సంకోచించలేదు చెంచువీరులు. గూడెంలో కత్తి పట్టను నేర్చినవారంతా బయలుదేరి విశీధ, చిలుక దొరలను వెంటపడి తరిమారు. వారిని తప్పించుకోవటంకోసం మూడు రోజులపాటు కొండగుట్టల్లో కాలక్షేపం చేసి, చల్లగా కోయగూడెంవైపు దారితీశారు విశీధుడు, చిలుక దొర.

గూడెంలో తమరాక బ్రహ్మాండమైన సంచలనాన్ని

కలిగిస్తుందని చిలుక దొరకు తెలుసు. అందుకే లీవిగా కూర్చోమని నిశీధుణ్ణి హెచ్చరించాడు.

అతనూహించినట్లుగానే మొట్టమొదట వారిని చూపింది కోయగూడెపు పిలలు. ఆటలాడుకుంటూ గూడెపు పొలి మేరలలో తచ్చట్లాడుతున్నారు. తెల్లగుర్రంమీద వున్న చిలుక దొరను గుర్తించి కోలాహలంగా గూడెంలోకి పరు గెత్తారు. మరికొద్ది క్షణాలలోనే కోయవీరులందరూ వెలు పలికి వచ్చారు.

శ్వేతాశ్వాలను చూడగానే వారి సంతోషాశ్చర్యాలకు హద్దులేక పోయింది. పెద్దగా కేకలు పెడుతూ అశ్వాల చుట్టూ మూగారు. ఎవరికివారు ఒక్కసారి ఆ శ్వేతాశ్వాలను స్పృశించితేనే తమ జన్మ ధన్యమైనట్టు భావించసాగారు.

చిలుక దొరకు జేజేలు చెపుతూ, అరుస్తూ, గంతులు వేస్తూ, మెల్లిగా గూడెంలోకి ప్రవేశించిందా గుంపు. కోయ పడుచులందరూ తమ గుడిశెలలోనుంచి బయటికి వచ్చి నిలపడి వింతగా చూడసాగారు. కోయ నాయకుడే స్వయంగావచ్చి శ్వేతాశ్వాల ముందు నడుస్తూ, వూరేగిం పుకు దారి చూపించ సాగాడు.

వారి ఆనందం చూసి విస్తుపోయాడు నిశీధుడు. వారి మూఢ నమ్మకాలు అతనికి మరింత ఆశ్చర్యం కలిగిం చాయి. రెండు అశ్వాలు అపహరించినందుకే ఇంత హడా వుడా అనుకున్నాడు.

వూరేగింపు గూడెం మధ్యలోవున్న చిలుకదొర యింటి ముందు ఆగింది. చిలుకదొర భార్య మూడేళ్ళ వయసుగల పిల్లవాడితో బయటికివచ్చి నిలబడింది. తన భర్తచేసిన ఘనకార్యం అంతకుముందే ఆమె చెవిన పడివుంది.ఆనంద

బాష్పాలతో చిరునవ్వులు చిందిస్తూ చిలుక దొర వైపు చూసింది.

తీవిగా అశ్వం దిగి ఆమెను సమీపించాడు చిలుకదొర. తండ్రిని చూడగానే "నాన్న....నాన్న" అంటూ చేతులు చాచాడా పసికందు. భార్య చేతిలోనుంచి పిల్లడిని అందుకొని గాలిలోకి ఎగరవేసి పట్టుకున్నాడు చిలుకదొర. చిరునవ్వులు ఒలకబోస్తూ తండ్రి మెడను కౌగలించుకున్నాడు శిశువు.

"చూశావా! భయమనేదేలేదు. ఎల్లా నవ్వుతున్నాడో!"

"మరే-పులికడుపున పులే పుడుతుంది"

"ఎంతయినా 'గోరింక' అదృష్టవంతురాలు. మహా వీరుణ్ణి భర్తగా పొందింది."

"అవునూ-ఆ రెండో పోతురాజా ఎవడే?"

"ఏమో.... ఎడమచేతిమీద గాటు చూడు. చిలుక దొర నేస్తం అనుకుంటా." అశ్వంమీద కూర్చున్న విశీధుడికి ఆ మాటలన్నీ విన్పిస్తూనే వున్నాయి. తల తిప్పి వారివైపు చూడగానే ఆ గుసగుసలు ఆగిపోయాయి.

పిల్లణ్ణి భార్యకు అందించి విశీధుణ్ణి సమీపించాడు చిలుక దొర. "దిగు బుల్లోడా....ఇదే మన ఇల్లు. యికనుంచీ నీ యిల్లే అనుకో.... నా సర్వస్వం నీది" అని చేయి అందించి కిందికి దింపాడు. శ్వేతాశ్వాలను అశ్వశాలకు తీసుకుపోవ టానికి 'నేనంటే నేనని' పంతులు పడసాగారు కోయవీరులు అందరూ. ఆఖరికి నలుగురు దృఢకాయులు మిగిలినవారం దర్నీ బెదిరించి వాటిని జాగ్రత్తగా ఆవలికి గొనిపోయారు.

చిలుక దొర దారి చూపిస్తుండగా యింటిలోకి అడుగు పెట్టాడు విశీధుడు. లోపల అతని కోసం మెత్తటి చర్మాలు

పరిచిన ఆసనం సిద్ధంచేసింది చిలుక దొర భార్య గోరింక. దానిమీద ఆశీనుడయ్యాడు నిశీధుడు.

గోరింక పళ్ళూ, ఫలాలుతెచ్చి అతనిముందు వుంచింది. ఎదురుగా కూర్చుని తినమని బలవంత పెట్టసాగాడు చిలుక దొర.

ఇంతలో కొంతమంది కోయవీరులతో ఠీవిగా లోపలికి వచ్చాడు గూడెపు నాయకుడు పోతురాజు.

"చిలుక దొరా! నువ్వు చేసిన సాహసం మన గూడెపు చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోతుంది." అందుకు ప్రతిగా మేం ఏమి ఇవ్వగలం?" అన్నాడు.

"దొరా! నా గొప్ప ఏమీ లేదు. అంతా యీ బుల్లోడు చేసిన పనే. జరిగిన సంగతి అంతా వివరించి చెప్తాను. రాత్రికి జాతర జరిపించు" జవాబిచ్చాడు చిలుక దొర.

కడుపు నిండగానే నిద్ర ముంచుకు వచ్చింది నిశీధుడికి. అల్లాగే వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు. ఆ తర్వాత వారు ఏం మాట్లాడుకున్నారో అతనికి తెలియదు.

8

కోయ గూడెంలో వున్న ఆబాలగోపాలమూ కొండదేవర విగ్రహంముందు గుమికూడారు. కొబ్బరి మట్టలతో తయారుచేసిన కాగడాలు ఆ ప్రదేశాన్నంతా పట్టపగలుగా మారుస్తున్నాయి కొండదేవర విగ్రహంముందు పెద్దనెగడు వేయబడింది, దానిముందు నిలబడి వున్నాడు చిలుక దొర.

ఒకవైపు పిల్లలు కూర్చున్నారు మరియొక వైపు స్త్రీలు ....వారిని ఆనుకొని కోయవీరులు ఆసీనులై వున్నారు. కొండదేవర పాదాల చెంత వెదురుబద్దలతో చేయబడిన

ఆసనాలమీద కోయగూడెపు నాయకుడు, సేనాపతులు అధి వసించి వున్నారు విశిధుడు కూడా వారిలో నే వున్నాడు.

చిలుక దొర చేతులు ఎత్తగానే అందరూ నిశ్శబ్దంగా వుండిపోయారు. అందరివంకా చూసి కొండదేవర విగ్రహానికి నమస్కరించాడు చిలుక దొర.

"కొండ దేవరా! జరిగింది నీకు తెలుసు నేను చెప్పబోయే మాటల్లో అసత్యాలుంటే నా తల వెయ్యి ప్రక్కలు చెయ్యి" అని ప్రమాణం చేశాడు.

"మన గూడెంలో నా హోదా మీఅందరికీ తెలుసు. నా గుంపు బలాబలాలు మీ అందరికీ ఎరుకే. అయినా అదృష్టం నన్ను తిరస్కరించింది. మీ అందరికీ చులకనఅయ్యాను" అంటూ మొదలుపెట్టాడు చిలుకదొర.

అంతకుముందు అతన్ని వెక్కిరించిన వారందరూ సిగ్గుతో తలలు వంచుకున్నారు.

పోయిన నా అదృష్టదేవతను వెదుక్కుంటూ శ్వేతాశ్వాల కోసం బయలుదేరాను. దారిలో ఒక నాగరికుడు కన్పించాడు మిగిలిన వారందరిలా అతనూ ఒక సామాన్య పట్టణవాసి అని అనుకొని అతని మీద అంబులు ప్రయోగించాను" అని ఆగాడు చిలుకదొర.

కోయ అందరూ చెవులు రిక్కించుకొని వినసాగారు.

"తన దారిన తాను పోతున్న కాలవాగును అదిలించబోతున్నానని నాకేం తెలుసు? అజ్ఞానంతో ఎదిరించాను. ఏమయిందో తెలుసా?"

"ఏమయింది? ఏమయింది?" ముక్తకంఠంతో అరిచారు కోయలందరూ.

"వున్నట్లుండి ఒక అంతచాటుకు దూకి మాయమైనాడు.

పదిక్షణాలలో నా వెనుక ప్రత్యక్షమయ్యాడు. నన్ను చంప గలిగివుండి కూడా చంపకుండా వదిలిపెట్టాడు. అతన్ని ఎదిరించబోవటం బుద్ధితక్కువ అని అప్పుడే తెలిసింది.

"శ్వేతాశ్వాలను సంపాదించటంలో సాయం చేస్తా నన్నాడు. చేసిందంతా అతను. అనుసరించి చూసింది నేను. నది దాటి అశ్వాలున్న పాకను సమీపించాం. వున్న ట్లుండి ఒక వేటకుక్క మా మీద పడింది. అప్పుడు..."

"ఏం చేశాడు? ఏం చేశాడు...." చిలుక దొర అలా ఆగటంవల్ల మరింత కుతూహలంతో గోలచేశారు కోయలు.

"మీరు కాలనాగు కాటందుకోవటం చూశారా?" ప్రశ్నిం చాడు చిలుకదొర. చూసినవారందరికీ వళ్ళు జలదరించింది. చూడకపోయినా కాలనాగును గురించి విన్నవారు దడదడ లాడుతున్న గుండెలతో విశిధుడివైపు చూశారు.

"కాలనాగు వేగం అసామాన్యమైనది. దాని కాటుకు ఎదురులేదు. అడుగో, అక్కడే కూర్చుని వున్నాడొక కాల నాగు. అడవి నాగుల కాటుకు మందుందేమోగాని, అతని దెబ్బకు తిరుగులేదు" అంటూ విశిధుడివైపు చూపించి, ఆ తర్వాత జరిగినదంతా వివరించాడు చిలుకదొర.

"కాలనాగు! కాలనాగు!" అరుపులతో దద్దరిల్లిపోయింది ఆ ప్రదేశమంతా. కోయనాయకుడు లేచి విశిధుడి చేయిపట్టు కొని నెగడు ముందుకు తీసుకువచ్చి అందరికీ చూపించాడు. సిగ్గుతో క్రుంగిపోయాడు విశిధుడు. అంతమంది ముందు ఏదో మహావీరుడిలా నిలబడటం అతనికి చాలా లజ్జా కారణ మయింది. అలాగే తలవంచుకొని నిలబడి ఓరచూపులతో అందరినీ చూశాడు. అలా చూస్తున్న సమయంలో స్త్రీలందరి మధ్య వున్న ఒక మెరుపు తీగె అతని కళ్ళను జిగేల్

మనిపించింది.

చటుక్కున తల ఎత్తి చూశాడు. గుండ్రటి కళ్ళతో బుగ్గన వేలుంచుకొని అతనివంకే చూస్తున్నదామె. ఇద్దరి చూపులు కలుసుకొని క్షణకాలం అలాగే నిలిచిపోయాయి. నిశీధుణ్ణి చూసి చిరునవ్వు నవ్వి తలవంచుకున్నదా మెరుపు తీగె. నిశీధుడు చుట్టూవున్న ప్రపంచం మాయమైపోయింది అతని కళ్ళముందు ఆ మూర్తి ఒక్కటే కన్పించసాగింది.

* * *

తెల్లవారింది. గోరింక మేలుకొలుపుతో లేచి కనులు నులుముకుంటూ బయటకు వచ్చాడు నిశీధుడు అంతవరకూ ఓపికగా అతనికోసం ఎదురుచూస్తు కూర్చున్న కోయవీరు లందరూ, ఒక్కసారిగా లేచి నిలబడ్డారు. వారెందుకు వచ్చారో అర్థంకాక అయోమయంగా చూశాడు నిశీధుడు.

రెండు బలమైన అశ్వాలను తీసుకువచ్చి నిశీధుడిముందు నిలబెట్టాడు నాయకుడు.

"కాలనాగూ! నీలాంటి సాహసికి ఇటువంటిబహుమానం చాలా చిన్నదే అయినా, నా తృప్తికోసం నీవు అంగీక రించక తప్పదు" అని పక్కకు తొలిగాడు.

ఆ తరువాత కోయ సైన్యాధిపతులు వరుసగా తమ బహుమతులను అతని పాదాల చెంత వుంచారు. అర్ధ ఘడియసేపు జరిగిందా బహుమతి ప్రదానోత్సవం. కత్తులు బాణాలు, గుర్రపు జీనులు, కౌయ్యసామానులు. కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయి నిశీధుడు ముందు.

ఉన్నట్లుండి అక్కడ నిలబడినవారందరూ దూరంగా తొలిగి నిలబడ్డారు మత్తగజంలా అడుగులు వేస్తూ వచ్చా డొక అజానుబాహుడు. కండలు తిరిగిన శరీరంతో కొండల

నైనా పిండికొట్టగల బలవంతుడని మొదటి చూపులోనే తెలిసిపోతోంది.

"భీమన్న! భీమన్న!" గుసగుసలు ఎక్కువైపోయాయి.

సరాసరి నిశీధుడి ముందుకు వచ్చాడు భీమన్న. వీపుకు వేలాడుతున్న అంబుల పొదిలోనుంచి ఒక పొడుగాటి ఈకను తీసి ముందుకు జాచాడు.

"కాలనాగూ! పేదవాణ్ణి. ఇంతకు మించి నేను ఇవ్వగల బహుమానం ఏమీ లేదు. నీకోసం యీ రోజే 'కొండ చిలుకను' చంపి తీసుకువచ్చాను" ఉరుములాంటి కంఠంతో అన్నాడు.

"బుల్లోడా....అందుకో...." నిశీధుడి వెన్నుతట్టి హెచ్చరించాడు చిలుకదొర మెల్లిగా.

యాంత్రికంగా చేయిజాపి ఆ యీకను అందుకున్నాడు నిశీధుడు. ఎంత తీవిగా వచ్చాడో, అదేమాదిరి వెళ్ళిపోయాడు భీమన్న. ఒక్కరొక్కరుగా కోయ వీరులందరూ శలవు పుచ్చుకొని ఆ ప్రదేశాన్ని వదిలారు.

వచ్చిన బహుమతులన్నీ ఎంచి లోపలకు చేరవేయటంలో సతమతమైపోసాగింది గోరింక.

చిలుకదొరను చెయ్యిపట్టుకొని పక్కకు తీసుకుపోయాడు నిశీధుడు.

"దొరా! ఇదంతా ఏమిటి? నాకేం అర్థంకావటం లేదు" అన్నాడు.

నిశీధుడి ముఖం చూసి పకపకా నవ్వాడు చిలుక దొర. "బుల్లోడా! వారందరూ నిన్ను ఏమని సంబోధించారో విన్నావా?" ప్రశ్నించాడు.

"విన్నాను. అదే నాకు బోధపడటం లేదు. కాలనాగు అంటే...."

"బుల్లోడా! మా పద్ధతులు నీకింకా పూర్తిగా అర్థమయినట్లు లేదు నిన్న రాత్రినుంచి నీవు పరజాతివాడివి కాదు. కోయవీరుడిగా పరిగణించబడ్డావ్. నీ సాహసానికి తగిన పేరే కాలనాగు ఇకనుంచీ నీ నామధేయం అదే. అదినీకు తెలియపరచటమే యీ బహుమతులు యివ్వటంలోని ముఖ్యోద్దేశ్యం. నేటినుంచీ మాలో ఒకడివి నీవు. మాకష్ట సుఖాలలో పాలు పంచుకునే అర్హత, అధికారం నీకు సంక్రమించాయి."

అ మాటలు విని నిశ్చేష్టుడై నిలబడి పోయాడు నిశీధుడు. కోయలు మహాపరాక్రమవంతులు. నాగరికులపట్ల వారికివున్న అసహ్యం కూడా చాలా ఎక్కువ మోతాదులోనే వుంటుంది. అటువంటి వారు తనను.... ఒక నాగరికుణ్ణి తమలో చేర్చుకున్నారంటే, ఏమనుకోవాలి?

"చిలుక దొరా ...యీ....యీ గౌరవానికి నేనుఅర్హుణ్ణేనంటావా?" అన్నాడు తల వంచుకుని.

"బుల్లోడా! నీ సంగతి నాకు పూర్తిగా తెలుసు. రాత్రితో అందరికీ తెలిసిపోయింది అంత ఎందుకు, భీమన్న వచ్చి నీకు బహుమతి ఇచ్చాడంటే నువ్వు వీరాధి వీరుడి కిందే లెక్క."

"అవునూ, అ భీమన్న ఎవరు?"

"భీమన్న...ఒక భీముడే బుల్లోడా...ఈ కోయగూడెంలో కాని, మరే చెంచుగూడెంలో కాని అటువంటి వీరుడు లేడు. అయితే అతనిది చిత్రమైన స్వభావం. ఇంత వయస్సువచ్చినా

పెళ్ళీ పెడాకులూ లేవు. ఎంతసేపూ తను సంపాదించింది అందికీ పంచిపెడుతూ వుంటాడు. గౌరవాలు, బిరుదులు అతనికి నచ్చవ్. చాలా నిరాడంబరంగా వుంటాడు.

ఒకసారి చెంచులతో పోరాటం జరిగింది. ఆసమయంలో భీమన్నతో పాటు ఇద్దరు కోయవీరులు వున్నారు వారి ముగ్గుర్నీ అదను చూసి కమ్ముకున్నారు వందమంది చెంచు వీరులు ప్రహ్మాండమైన పోరాటం జరిగింది భీమన్నతో వున్న ఇద్దరు కోయవీరులు అశ్వాల మీది నుంచి పడి పోయారు వారు మరణించారనుకొని సందు దొరకగానే తప్పించుకొని గుర్రాన్ని పరుగులు తీయించాడు భీమన్న కొంతదూరం వచ్చి వెనుదిరిగి చూశాడు చనిపోయారనుకున్న స్నేహితులు యిద్దరూ కొన ప్రాణాలతో చెంచుల్ని ఎదిరిస్తున్నారు, అతన్ని వెంటాడనీయకుండా. అతని కళ్ళ ముందే ఆ ప్రయత్నంలో అసువులు వీడారు.

అనాటి నుంచీ తిరిగి ఆ వందమంది చెంచులను చంపే దాకా అశ్వం ఎక్కలేదు భీమన్న. చిన్న కత్తి తప్ప మరే ఆయుధాలు ధరించలేదు. మూడు నెలల పాటు మౌనవ్రతం పట్టాడు దారి కాచి, పుంత కాచి, ఆరోజు తమమీద దాడి చేసిన చెంచుగుంపును హతమార్చాడు. తర్వాత కొన్ని నియమాలు సడలించుకున్నా-ఇంకా వంటరిగా నే వున్నాడు."

భీమన్న చరిత్ర పూర్తిగా చెప్పి గట్టిగా నిట్టూర్చాడు చిలుక దొర.

ఆ కథ విశీథుడి గుండెలను కదిలించింది. భీమన్న వస్తుంటే అందరూ ఎంత గౌరవం చూపించారో గుర్తుకు వచ్చింది. "భీమన్న .అటువంటి స్నేహితుడు ఒక్కడుంటే చాలు-జన్మ ధన్యమౌతుంది!" అనుకున్నాడు.

9

కోయగూడేన్ని అనుకొని ఒక చిన్న చెరువువుంది. కోయ పడుచులు నీటికోసం ఆ చెరువు దగ్గరకే వస్తారు. ప్రతి వుదయం అలా వచ్చిన కోయ పడుచులతో ఆ ప్రదేశమంతా కళకళ లాడుతూ వుంటుంది.

సరిగ్గా, వారు నీటికుండలతో గూడెంలోకి వచ్చే దోవ లోనే కాపు వేసి కూర్చుంటారు కోయయువకులంతా తమకు నచ్చిన పడుచు రాగానే విలువవేసి తమకోరిక వెల్లడిస్తారు. ఆమెకు అంగీకారం అయితే పోయి ఆమెతండ్రితో సంప్ర దించి తగిన కట్నం చెల్లించి ఆమెను భార్యగా పరిగ్రహి స్తారు. అదీ వారి ఆచారం.

ఆ రోజు అదే దారిలో కాపు వేశాడు విశీధుడు అతను కోయగూడేనికి వచ్చి ఒక పున్నమి గడిచింది. వారితో కలిసి మెలిసి తిరగటంవల్ల వారి పద్ధతులనన్నిటినీ తెలుసుకున్నాడు అలాగే సంచరించసాగాడు.

చెంచులను ఎదిరించి శ్వేతాశ్వం సంపాదించిన వీరుడిగా అతనికి విపరీతమైన గౌరవం లభించింది. మొదటి రోజు జాతరలో చూసిన సుందరిని గురించి మెల్లమెల్లగా పూర్తి వివరాలు సేకరించాడు. ధైర్యాన్ని కూడగట్టుకొని ఆ రోజు పుంతలో మాటు వేశాడు.

ఒకరి తర్వాత ఒకరుగా కోయపడుచులు గూడెంలోకి రాసాగారు. అందరికన్నా ఆఖరున వచ్చిందా మెరుపుతీగె. దగ్గిరకి రానిచ్చి దారికి అడ్డం నిలబడ్డాడు నిశీధుడు.

భుజంమీది కడవను నడుం మీదికి చేర్చుకొని కాటుక కళ్ళతో ఓరగా చూసి తల వంచుకున్నదామె. ఆ చూపుకే

తడబడిపోయాడు విశీధుడు. అంతవరకూ మనసులో వల్లించు కుంటూ వచ్చిన మాటలన్నీ మరిచిపోయి, మౌనంగా నిల బడిపోయాడు.

"కాలనాగూ, దానికి అడ్డంతొలగు ఇంటివద్ద చాలా పని వుంది" మెల్లిగా కాకలీస్వనంతో అన్నదామె.

"సు....సు..సుందరి....నన్ను పరిణయం. ." ఎలాగో గొంతు పెకలించుకొని ఆ మూడుమాటలూ వుచ్చరించాడు విశీధుడు. ఆ తర్వాత మాట్లాడటం చేతకాలేదతనికి.

తెల్లటి పల్వరుస కనిపించేలా నవ్వింది ఆమె. "కాల నాగూ! ఒక తెల్లగుర్రం తెచ్చినంత మాత్రాన గొప్పవాణ్ణి అయిపోయాననుకుంటున్నావా?" అన్నది వెక్కిరింపుగా.

విశీధుడు ముఖం ఎర్రబడింది. నిజమే! ఏదో అదృష్టం బాగుండి ఆ అశ్వాలు దొంగిలించగలిగాడు. ఆలోచిస్తే... అందులో తన సాహసంకన్నా, అదృష్టదేవత కటాక్ష వీక్ష ణాల బలమే ఎక్కువ వుంది. ఈసారి తలవంచవలసినవంతు అతనిదయింది. అతన్ని తప్పుకొని గూడెంలోకి వెళ్ళి పోయింది ఆ సుందరి

క్షణాలమీద ఆ వార్త గూడెమంతా తెలిసిపోయింది. "పులిరాజు కూతురు 'కాలకన్య'. కాలనాగును తిరస్క రించింది!" అని. పెద్దలు చిరునవ్వులు చిందించారు. వెళ్ళి కాని పడుచులు మూతులు విరిచారు.

• • •

రోజులు దొర్లిపోసాగాయి. కోయగూడెంలో విశీధుని జీవితం ప్రశాంతంగా గడిచిపోతోంది. అయినా అతని హృదయాన్ని పట్టి పీడుస్తున్న కోరికలు రెండు వున్నాయి.

కాలాశ్వాన్ని సంపాదించాలి, కాలతన్యను పరిణయ మాడాలి!

కోయవీరులతో వేటలకు పోయే సమయంలో కాలశ్వం కోసం వెతికేవాడు. ఎటువంటి పనీ లేని సందర్భాలలో తానే స్వయంగా దాన్ని వెతుకుతూ వుండేవాడు.

వెతకగా, వెతకగా, కొంతకాలానికి కాలాశ్వం అతని కళ్ళపడింది అరోజు కోయగూడెపునాయకుడు పోతురాజూ చిలుకదొరలు అతని పక్కనే వున్నాడు.

ఒక కొండలోయలో నుంచి వారిని గమనించి దూరంగా పారిపోయిందొక అడవిగుర్రాల మంద వాటిలో వున్నది కాలాశ్వం. దానిని చూడగానే "కళ్యాణీ, కళ్యాణీ" అని అరుస్తూ శ్వేతాశ్వాన్ని అటువైపు పరుగు తీయించాడు నిశీధుడు.

కాలాశ్వం ఒక్కక్షణం ఆగి అతని వైపు తల తిప్పి చూపింది తిరిగి పొదలలోకి పోయి అదృశ్యమౌతున్న తన సహజీవులను చూపింది. మరుక్షణం స్వేచ్ఛగా తిరగాలనే కోరిక ప్రబలం కాగా ముందుకుదూకి శరవేగంతో మాయమై పోయింది.

శ్వేతాశ్వాన్ని ఎంత వేగంగా పరుగులు తీయించినా దాన్ని అనుసరించలేకపోయాడు నిశీధుడు. బరువెక్కిన గుండెలతో అలాగే నిలబడిపోయ్యాడు. తన్ను గుర్తించింది కాలాశ్వం. అయినా పారిపోయి దూరమైనదన్న విషయం అతనికి బాధాకారణం అయింది.

"ఏంది బుల్లోడా! ఒక గుర్రం కోసం యింత బాధ పడాలా! అన్నిటినీ మించిన తెల్లగుర్రం నీకుండగా యింకా ఈ వ్యసనం ఎందుకు!" నిశీధుడి భావాలను

గుర్తించి అన్నాడు చిలుకదొర.

"దొరా! ఆ కాలాశ్వం నాకు చిక్కిన రోజా యిలాంటి తెల్లగుర్రాలతో నాకు అవసరమే లేదు. దానిముందు యివి సూర్యునిముందు దివిటీలాంటివి" అన్నాడు విశీధుడు వారికి తన కథ వినిపించాడారోజు.

"అయితే మనవారందరికీ చెప్తాం. నాలుగు రోజుల్లో కాలాశ్వం నీ యింటిముందు వుంటుంది" భరోసాఇచ్చాడు నాయకుడు పోతురాజు.

"దొరా, అలా నా కాలాశ్వం తెచ్చినవాడికి యీ శ్వేతాశ్వాన్ని కానుకగా ఇస్తానని చెప్పు నాకున్న సంపదలో సగభాగం అతనిదే" కోయదొర భరోసాతో కాలాశ్వం తనకు లభించితీరుతుందన్న నమ్మకం కలిగింది విశీధుడికి.

వారు గూడేనికి తిరిగి వచ్చిన పది క్షణాలలో గూడెమంతా తెలిసిపోయిందా వార్త. "కొండల్లో తిరుగుతున్న కాలాశ్వాన్ని తెచ్చినవారికి శ్వేతాశ్వాన్ని బహుకరిస్తాడట కాలనాగు!"

జట్లు జట్లుగా బయలుదేరారు కోయ వీరు లందరూ. రాత్రనక పగలనక వంతులు వేసుకొని కాలాశ్వాన్ని వెతక సాగారు. కాని తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు విశీధుడి కోరిక నెరవేరకముందే మరొకటి జరిగింది.

నాయకుడి యింట ముందు వెదురుబద్దలతో చేయబడిన ఆసనాలమీద కూర్చొని ముచ్చటలాడుకుంటున్నారు పోతురాజు, చిలుకదొర, విశీధుడు మిగిలిన కోయ్య సైన్యాధిపతులు అందరూ.

ఇంతలో కాలాశ్వాన్ని వెతకటానికిపోయిన యువకుల్లో యిద్దరు శరవేగంతో అశ్వాలను పరుగెత్తిస్తుంటూ

గూడెంలోకి వచ్చారు.

"దొరా! దొరా!" అని అరిచారు అశ్వాలు దిగకముందే. శత్రువులువచ్చి పడుతున్నారేమో అనుకొని అందరూ హడావుడిగా లేచినిలబడ్డారు. గుర్రాలు ఆగకముందే కిందికి దూకి పరుగెత్తివచ్చారు ఆ యువకులు యిద్దరూ.

"దొరా! తెల్లకొండలోయలో బ్రహ్మాండమయిన అడవి దున్నలమంద ఆగి వుంది" అన్నాడొక యువకుడు.

ఆ మాటలు విని చిరాకుగా ముఖంపెట్టాడు పోతురాజు. వేట సమృద్ధిగా వుందని చెప్పటానికి యింత హడావుడి చెయ్యాలా అన్నట్లు చూశాడు వారి వంక.

"అదికాదు దొరా! ఆ మందలో ఒక తెల్లదున్న వున్నది" అన్నాడు రెండవ యువకుడు.

ఆ మాటతో మరొకసారి వులిక్కిపడి నిలబడ్డారందరూ. అడవి దున్నలన్నీ నల్లగానే వుంటాయి. వాటి రంగుల్లో మార్పు వుండదు. కాని, తెల్లదున్నలుండడటం అరుదు' అటువంటి దున్నకు మంత్రశక్తులు వుంటాయని వారి విశ్వాసం. ఆ తెల్లదున్న చర్మం ఏ గూడెంలో వుంటే, ఆ గూడెంమీద శత్రువులు దండెత్తలేరు. ఎటువంటి బాధలూ, భయాలు లేకుండా సుభిక్షంగా వుంటారు గూడెపు వాసులంతా.

తెల్లదున్నను ఎవరూ చంపలేరు. అది ఎవరికీ అందదు. దాన్ని చంపినవాడు మహావీరుడికిందే లెక్క.

వేట ఏర్పాటు చేయటానికి కదిలిపోయారు అందరూ. యింటికి తిరిగివస్తూ నిశీధుడికి ఆ వివరాలన్నీ అందించాడు చిలుకదొర. నిశీధుడి కళ్ళల్లో కాలకన్య మెదిలింది. శ్వేతాశ్వాలను సంపాదించటం తన వీరత్వానికి చిహ్నంకాదన్నాడు

కాలకవ్య. కనీసం యీ తెల్లదున్ననైనా పడగొడితే ఏమం టుందో చూద్దామనుకున్నాడు.

10

విశాలమైన మైదానంలాగా వుంటుంది తెల్లకొండలోయ.

అందులో పచ్చిక సమృద్ధిగా వున్నది కొండ మొదళ్ళ నుంచి ప్రవహించే వాగులవల్ల నీటికి కొదవ వుండదు. అందుకే అక్కడ ఆగింది ఆ అడవి దున్నలమంద.

కొండ చెరియల్లో నిలబడి నల్లసముద్రంలా కన్పిస్తున్న ఆ మందను చూశారు కోయవీరులు. వారికళ్ళు తెల్లదున్నను అన్వేషిస్తున్నాయి. కనిపించిందది, కొంతసేపటికి. ఆ మహాసముద్రం మధ్యను వుంది.

వెంటనే కేకలు పెడుతూ తమ అశ్వాలను ముందుకు దూకించారు కోయవీరులు అందరూ. ఆ వేగానికి మంద వెలుపలవున్న దున్నలు తొలిగి దారి ఇచ్చాయి. అశ్వాలు మందలో ప్రవేశించి అడవి దున్నలతోపాటు కదలసాగాయి. కోయవీరుల బాణాలు రివ్వురివ్వున ప్రయాణించసాగాయి. మూడు అడుగుల పొడవున్న యుద్ధబాణాలవి. అవి తగిలిన దున్నలన్నీ దెబ్బకు కిందికి వాలిపోతున్నాయి. పోటీలుపడి వేటాడుతున్నారందరూ. క్రమంగా తెల్లదున్నను కమ్ముకు వస్తున్నారు. అందరితోపాటు విశిధుడు కూడా అరుస్తూ ముందుకు సాగాడు. ఆయుధ విద్యలన్నీ నేర్చివున్నా ఆ యుద్ధబాణాలను ప్రయోగించటం అతనికి చేతకాలేదు.

రెండుసార్లు రెండు దున్నల మీదకి బాణాలు వదిలాడు. అవి వాటిగుండెల్లో దిగబడటం పోయి, కొమ్ములకు తగిలి దూరంగా పోయాయి.

తన అశక్తతకు సిగ్గుపడి తలవంచుకున్నాడు విశీధుడు. ముఖం ఎర్రబడింది. తన పక్కనేవున్న నలుగురు కోయ వీరులు గుసగుసలాడుకోవటం గమనించాడు. "మహా వీరుడు కాలనాగుకు బాణం వదలటమే చేతకాదు" అంటున్నారని తలచి మరింత తడబడిపోయాడు.

సామాన్యమైన మహిషాలనే చంపలేని తను, తెల్లదున్నను ఏం చంపగలడు? అది అసంభవం! ఈ నలుగురూ తన అశక్తతను గూడెంలో చెప్పక మానరు. అది అందరికి తెలియకపోదు. ఇక కాలకన్య తనకేం దక్కుతుంది?

గుండెలను ఆక్రమించుకుంటున్న నిరాశా నిస్పృహా తరంగాలకు లోనై శ్వేతాశ్వాన్ని మడమలతో గట్టిగా నొక్కాడు. అంతవరకూ అతని చేతిలో అటువంటి బాధ అనుభవించలేదా చిన్నారి గుర్రం. తన అసమ్మతి తెలియ చేస్తున్నట్లు గట్టిగా సకిలించి ముందుకు దూకింది. సరాసరి పోయి తెల్లదున్న ముందు ఆగింది.

* * *

తలవంచి కొమ్ములను ముందుకు చాచి బుసలు కొట్టింది తెల్లదున్న. గిట్టలతో నేలను దువ్వుతూ రెండు క్షణాలు విశీధునివైపు చూసింది. పర్వతంలాగావున్న దాని ఆకారం చూసి విశీధుని వళ్ళు ఝల్లుమన్నది. సర్వాంగాలు కంపించ సాగాయి.

గట్టిగా రంకెవేసి తలవంచి తెల్లగుర్రంమీదికి దూకిందది. శ్వేతాశ్వం అందుకు సిద్ధంగానే వుంది. వెంటనే చెంగున పక్కకుదూకి తెల్లదున్న దాడినుంచి తప్పించుకున్నది. ఆ సమయంలోనే బాణం ఎక్కుపెట్టబోతున్నాడు విశీధుడు. ఆ అదటుకు జీనులోనుంచి జారి కింద పడిపోయాడు.

గుర్రపుస్వారి బాగా తెలిసినవాడు కావటంచేత నేలమీద పడకుండా నిలదొక్కుకొని నిలువగలిగాడు. చేతిలోని ధనుస్సు ఎగిరి అవతల పడిపోయింది. దట్టీలోవున్న చుర కత్తి తప్ప మరే ఆయుధం అతనివద్ద లేకుండాపోయింది.

నిశీధుడు పడిపోయాడని గ్రహించి గిరుక్కున వెను తిరిగి అతన్ని సమీపించింది శ్వేతాశ్వం. అప్పటికే సమయం మించిపోయింది.

తన దాడినుంచి శత్రువు తప్పించుకున్నాడన్న కోపంతో వెనుతిరిగి శరవేగంతో నిశీధుడిమీదికి దూకింది తెల్లదున్న.

చురకత్తితో ఆత్మరక్షణ చేసుకోవటంకన్న వేరు గత్యం తరం లేకపోయిందతనికి. చురకత్తిని కుడిచేతితో బిగించి పట్టుకొని దాన్ని ఎదిరించి నిలిచాడు.

మిగిలిన కోయవీరులందరూ దూరంలో వున్నారు. వారి మార్గానికి అడ్డంగా నిలబడిన అడవి దున్నలను తప్పించు కొని రావటం చాలాకష్టం. వారాప్రయత్నంలో సతమతమై పోతున్నారు. అయినా నిశీధుడు అశ్వాన్ని వదిలి తెల్ల దున్నను ఎదిరించటం వారి కంటపడింది.

అతని సాహసానికి అచ్చెరువంది ఎక్కడివా రక్కడ నిలబడిపోయారు.

అడుగు పక్కకువేసి అవయవాలన్నీ బిగించి నిటారుగా నిలబడ్డాడు నిశీధుడు. ఆఖరి క్షణంలో ఆ పని చేయటంవల్ల తెల్లదున్న పక్కకు తిరగలేక పోయింది. దాని కొమ్ములు నిశీధుడికి గీసుకుంటూ ముందుకు పోయాయి.

వెంటనే బలమంతా వుపయోగించి, చురకత్తి ఎత్తి దాని మెడమీద పొడిచాడు. ఆ దెబ్బకు మరింత క్రోధంతో వెనుతిరిగింది తెల్లదున్న. బుసలుకొడుతూ అతని మీదికి

లంఘించింది రూపొంది పక్కకు తప్పుకునే అవకాశం లేక మరక త్తిని నోటితో బిగించి రెండు చేతులతోనూ దాని కొమ్ములు పట్టుకున్నాడు. బలమంతా ప్రయోగించి అప టానికి ప్రయత్నించాడు.

గుడ్డబొమ్మను విసిరినట్లు విసిరి పడవేసింది తెల్లదున్న. పెద్దపెద్ద ఏనుగులే అడవి దున్నలనుచూసి భయపడతాయి. వాటికి రాజులాంటిది తెల్లదున్న. అటువంటి దానికి మానవుడు ఒక లెక్కకిందికి వస్తాడా?

తెల్లదున్న తల విసురుకుపోయి దూరంగా పడ్డాడు విశిధుడు. లేచి నిలబడే ప్రయత్నం చెయ్యబోయాడు. అతని ప్రయత్నం కొనసాగక ముందే వచ్చిపడింది తెల్లదున్న. గిట్టలతో మట్టగించడానికి ప్రయత్నించింది.

దూరంలో నిలబడివున్న కోయలందరూ హాహాకారాలు చేశారు. కొంతమంది తమ గుర్రాలను ముందుకు దూకించబోయారు కాని, వారిని అడ్డుకున్నాడు పోతురాజు.

అడవి దున్నను ఆయుధంతోగాని చేతితోగాని మొదట తాకిన వీరుడే దాన్ని హతమార్చాలి. ఇతరుల సాయం తీసుకుంటే మేలుకు బదులు కీడు జరుగుతుంది.

వజ్రాయుధాల్లా మీదికి వస్తున్న గిట్టలనుచూసి, పక్కకు దొర్లాడు విశీధుడు. అయినా వదలకుండా వెంబడించిందది. వేగంగా దొర్లుతూ నాలుగు అడుగులదూరంలోవున్న బండరాయి పక్కకు చేరాడు. ఆ బండ అడ్డురావటంతో రెండు క్షణాలు అలాగే నిలబడిపోయింది తెల్లదున్న.

ఆ కొస్తసమయం వుపయోగించుకుని లేచి నిలబడ్డాడు విశీధుడు. ఆయాసంతో వూపిరి అందక రొప్పుతున్నాడు. తెల్లదున్న వాడి కొమ్ములు తగిలి అంగీ చిరిగిపోయింది.

వళ్ళంతా రక్తమయం అయింది.

చేతులు చెమటలు పట్టి చురకత్తి జారిపోతోంది. ఎండిపోయిన పెదిమలను తడి చేసుకుంటూ తెల్లదున్న కళ్ళల్లోకి చూశాడు సూటిగా. ఇద్దరూ ఒకరినొకరు చూసుకుంటూ పదిక్షణాలపాటు రాతి బొమ్మల్లా నిలబడిపోయారు.

వారి చుటూ వున్న అడవిదున్నలు ఎప్పుడో చెల్లాచెదరై పారిపోయాయి. తమకు అడ్డు తొలగిపోవటంతో దగ్గిరికి వచ్చి వలయాకారంలో నిలబడ్డారు కోయులు–వారిద్దరిచుట్టూ. భయంకరమైన నిశ్శబ్దం ఆవరించిందా ప్రదేశాన్ని.... బొమ్మల్లా నిలబడ్డ నిశీధుణ్ణి, తెల్లదున్ననూ చూసి ఆశ్చర్యంతో నోట మాట రాలేదా కోయవీరు లందరికీ.

ఉన్నట్లుండి బ్రహ్మాండమయిన రంకెవేసి ముందుకు దూకింది తెల్లదున్న. దాని కళ్ళల్లో ఆ ప్రయత్నాన్ని పసికట్టి మెరుపులా పక్కకు దూకాడు నిశీధుడు. తెల్లదున్న తన పక్కకు రాగానే ఎగిరి మీద కూర్చున్నాడు.

కాళ్ళతో దాని కడుపును నొక్కిపట్టి, ఒత్తుగా పెరిగి వున్న జూలు లాంటి వెంట్రుకలను ఎడమ చేతితో బిగించి పట్టుకున్నాడు! అతన్ని కింద పడవేయటానికి శత విధాల ప్రయత్నించింది. ఎగిరి గంతులు వేసింది, కింద పడి దొర్లింది, ముందు కాళ్ళు గాలిలోకి ఎత్తి నిటారుగా నిలబడింది. ఎన్ని చేసినా తన భల్లూకపు పట్టు వదలకుండా వీపు మీదే కూర్చున్నాడు నిశీధుడు. చురకత్తితో అందిన చోట అందినట్లు గాయాలు చేయసాగాడు. ఎన్నిసార్లు పొడిచినా యిసుమంత కూడా చలించలేదా తెల్లదున్న. రక్తం వరదలలాగా కారుతున్నా దానిశక్తి క్షీణించలేదు. మొండిగా నిశీధుణ్ణి కింద పడవేయటానికే ప్రయత్నించసాగింది.

పొడిచి-పొడిచి విశీధుడి చేతులు నొప్పులు పుట్టాయి. మందమైన చర్మంలో దిగబడనని మొరాయించ సాగింది చురకత్తి. ఎముక తగిలినప్పుడల్లా పదును తగ్గిపోసాగింది. ఇక ఎంతోసేపు తను తెల్లదున్నమీద నిలువలేనని గ్రహించాడు విశీధుడు. దాని రక్తం వంటి నిండా పాకి జిగటగా తయారయింది. కాళ్ళు పట్టు దొరక్క జారిపోతున్నాయి. దాని జూలును పట్టి వున్న చెయ్యి కూడా అదే పరిస్థితిలో వుంది.

ఉన్నట్లుండి ముందుకు తూలి పడింది తెల్ల దున్న. మోకాళ్ళు మడత పడి తల నేలకు కొట్టుకుంది. అనుకోని ఆ పరిణామానికి తట్టుకోలేకపోయాడు విశీధుడు. వీపుమీది నుంచి జారి దాని ముంగాళ్ళ పక్కన పడ్డాడు.

వలయాకారంలో వున్న కోయలందరూ కేకలు పెట్టారు.

కళ్ళను కమ్ముతున్న మైకపు పొరలను విదిలించుకోవటానికా అన్నట్లు తల విదిలించింది తెల్లదున్న. కాలిదగ్గర వున్న విశీధుణ్ణి చూసి వేగంగా లేచినిలవటానికి ప్రయత్నించింది. అది లేచినిలబడితే తనకు భూమి మీద నూకలు చెల్లిపోయాయని గ్రహించాడు విశీధుడు. తెగించి దాని ఉదర భాగం కిందికి దొర్లాడు. చురకత్తి ఎత్తి గట్టిగా గుండెల్లో పొడిచాడు.

లేవబోతున్న తెల్లదున్న ఒక్కసారి గట్టిగా రంకె వేసింది. దాని నోటిలో నుంచి, నాశికా రంధ్రాలలో నుంచి రక్తం కారసాగింది. మరొకసారి లేచి విశీధుణ్ణి ఎదిరిద్దామని ప్రయత్నించింది. కాని మరొకసారి విశీధుడి చురకత్తి దాని గుండెను చిన్నాభిన్నం చేసింది.

రంకె వేయటానికి కూడా ఓపిక లేక అలాగే తూలిపడి

పోయింది తెల్లదున్న. ఆఖరి సారిగా తలతిప్పి నిశీధు
వంక చూసి, మరీ మరణించింది. అతిప్రయత్నం మీ
దాని కింద నుంచి బయటికి పాక్కువచ్చాడు నిశీధు
అతని శక్తంతా హరించుకుపోయింది. వళ్ళంతా రక్తపు
మైపోయింది. తూలుతూ లేచి నిలబడ్డాడు.

కోయలందరూ మౌనంగా నిలబడి పోయారు. నిశీధు
మహావీరుడే కాక, అతనికి దేవతల అండ కూడావున్న
అనుకున్నారు వారందరూ ఇప్పుడు అతనొక అమూల్యమై
వ్యక్తి: అతను ఎక్కడ వుంటే అక్కడ మంచి జరుగ
తుంది:: అతను ఏం చేస్తాడోనని చూడసాగారు.

వారి భావాలను కనిపెట్టాడు నిశీధుడు. వారి మూఢన
కాలు కూడా అతనికి తెలుసు. అందుకే చిన్న గమ్మత్తు
తనను ఒక దేవతలాగా కొలిచే భావాన్ని తొలగించుకో
లనుకున్నాడు.

తూలుతూ నాయకుడి దగ్గిరికి పోయి చేయి చాచి అత
యీటెను అడిగాడు. ఎందుకో అర్థంకాకపోయినా వెంట
తన యీటెను అందించాడు పోతురాజు దాన్ని తీసుకొ
వచ్చి తెల్లదున్న మెడమీద గుచ్చి నిలబెట్టాడు నిశీధుడు.
నడుంమీద చేతులు వేసుకొని చుట్టూచూశాడు. అందరూ
అతని వంకే చూస్తున్నారు.

"కోయవీరులారా, నాస్నేహితులారా! పరాయి జాతి
చెందిన నన్ను ఆదరించి మీలో కలుపుకొని గౌరవించా
నాకెంతో మర్యాదనిచ్చి మన్నించారు. ఇంతవరకూ మీ
గాని, గూడేనికిగాని పనికి వచ్చేపని నేనేం చేయలేదు."

"ఎందుకు చేయలేదు? చేశావ్: శ్వేతాశ్వాలు తేవట

ఒక శుభసూచకం" ఏకకంఠంతో అరిచారు కోయవీరు అందరూ.

వారందరినీ నిశ్శబ్దంగా వుండమని చేతులెత్తి సైగచేశాడు నిశీధుడు. "శ్వేతాశ్వాలు తేవటం ఒక గొప్పవిషయం కాదు. అది బోనీయండి. ఇప్పుడు తెల్లదున్నను చంపి దేవతల అదృష్టానికి పాత్రుణ్ణయ్యాను కాని. అదినాకు అనవసరం. అందుకే యీ తెల్లదున్నను గూడేనికి బహూకరిస్తున్నాను."

కోయవీరుల అరుపులతో దద్దరిల్లిపోయింది ఆ ప్రదేశమంతా. ఎవరికి వారు ఒక్కసారి నిశీధుడితో కరచాలనం చెయ్యాలని తోసుకొని తొక్కిసలాడుకోసాగారు. తెల్లదున్నను చంపటం ఒక ఎత్తూ, దాన్ని చంపిన ఫలాన్ని ఇంకొకరికి ఇవ్వటం మరియొక ఎత్తూ!

కోయల దృష్టిలో నిశీధుడు మరొక భీమన్న అయిపోయాడు.

11

క్షణాలమీద గూడెమంతా తెలిసిపోయిందా వార్త. వేటకుపోయిన వారందరూ గూడెం చేరుకునేసరికి కోయగూడెంలోని వారందరూ పొలిమేరల్లో నిలబడి వారికి ఘనస్వాగతమిచ్చారు. బ్రహ్మాండమయిన ఊరేగింపుతో తీసుకుపోయారు వారందరినీ.

చీకటి పడుతూ వుండటం వల్ల వెంటనే కొండదేవర విగ్రహం ముందు నెగడు వేసి జాతర ప్రారంభించారు. ఆ రోజు జరిగిన విశేషాన్ని సమూలంగా వివరించి చెప్పాడు నాయకుడు పోతురాజు.

అందరి దృష్టి, అందులోనూ కోయపడుచులందరి కళ్ళూ

తన మీద వుండటం గమనించి సిగ్గుపడ్డాడు నిశీధుడు.
అందరి మధ్య వున్న కాలకన్య చిరునవ్వు అతన్ని మరింత
పిచ్చివాణ్ణి చేసింది. పక్కల నిలబడిన వారిమాటలు అతనికి
ఎక్కడికైనా పారిపోదామనే కోరిక కలిగించాయి.

"తెల్లదున్నను అశ్వం మీదినుంచి చంపటం యిష్టంలేక
కిందికి దూకి చురకత్తితో ఎదిరించాడట...."

"అవునే ..అంతకుముందు అడవి దున్నలు ఎదురుపడితే
వాటికి తగలకుండా బాణాలు వేశాట్టగాని ... చంపటానికి
వేయలేదట...."

"మరే....సింహం ఏనుగు కుంభస్థలాన్నే వగలగొట్ట
తుంది...."

"ఏమీ చేతకానివాడిలా కన్పిస్తాడు చూడు-లోపల ఇంత
సాహసం దాచుకొని."

"ఏమైనా కాలకన్య కాలనాగును తిరస్కరించి తప్పు
చేసింది. ఇటువంటి సాహసి వెయ్యిజన్మలెత్తినా భర్తగా
లభిస్తాడా?"

"ఇంకేం? పోయి అడుగు, చేసుకుంటాడేమో!"

"నోరు మూయండి. కాలనాగు ఇటే చూస్తున్నాడు."

జాతర ఎప్పుడు పూర్తి అవుతుందా అది ముంగాళ్ళ
మీద కూర్చున్నాడు నిశీధుడు. అతనికి తన బలహీనత
తెలుసు. ఎటువంటి పరిస్థితుల్లో తెల్లదున్నను ఎదిరించవలసి
వచ్చిందో అంతకన్నా బాగా తెలుసు. ఆ బలహీనతనే ఏదో
గొప్ప సాహసంగా చేసి కోయలందరూ తనను మహావీరుడ్ని
చేయటం అతనికి చాలా బాధకలిగించింది. అయితే అంత
బాధలోనూ ఒక విధమైన చిన్న ఆశాకిరణం అతని హృద
యాన్ని ఆనందమయం చేసింది.

తెల్లదున్నను చంపిన మహావీరుణ్ణి కాలకన్య వరించక పోతుందా?

* * *

తెల్లవారగానే నిద్రముఖంతో పుంతలో కాపు వేశాడు నిశీధుడు. వచ్చే పోయే పడుచులు అందరూ అతనివంక ఓర చూపులు విసరుతూ, తమలో తాము గుసగుస లాడుతూ పోసాగారు. వారి వేళాకోళాలు విననట్లే కూర్చున్నాడు నిశీధుడు.

ఎప్పటి మాదిరిగానే కడవ చంకన పెట్టుకొని కాలకన్య పుంతలోకి వచ్చింది. ఆమె దగ్గిరికి రాగానే లేచి అడ్డం నిలబడ్డాడు నిశీధుడు. ఈసారి ఏమంత కష్టపడకుండానే వెలికి వచ్చాయి మాటలు.

"కాలకన్యా! ఇప్పటికైనా నా నీకు తగిన మగవాణ్ణి అని అంగీకరిస్తావా?" అన్నాడు. కాటుక కళ్ళెత్తి అతని వంక చూసి తల వంచుకున్నది కాలకన్య. సమాధానం యివ్వలేదు.

"చెప్పు సుందరీ! నీకు అంగీకారమయితే మీ తండ్రి పులిరాజుతో సంప్రతిస్తాను."

"కాలనాగూ! తెల్లదున్నను నిజంగానే నీ శౌర్య పరాక్రమాలు ఉపయోగించి చంపావా?"

"రాత్రి జాతరలో కోయవీరులు వివరించిన విశేషాలు నీవు వినలేదా?"

"విన్నాను కనుకనే అడుగుతున్నాను. కాలనాగూ! పిల్లిని గుడిశెలో పెట్టి తలుపులన్నీ బంధించిమాడు. దాని శౌర్యం ముందు పులికూడా పనికిరాదు."

నిశీధుడి ముఖంమీద కొరడాపెట్టి కొట్టినట్లు తగిలాయి

ఆ మాటలు. తను తెల్లదున్నను ఎదిరించిన పరిస్థితి జ్ఞాప
వచ్చిందతనికి. శ్వేతాశ్వం తనను కింద పడవేయబోతే తె
దున్నను ఎదిరించగలిగేవాడు కాదు. ప్రాణాలమీది తీప
నలిపిన పోరాటమది. శౌర్యసాహసాల ప్రదర్శనగాదు.

మౌనంగా పక్కకు తొలగి నిలబడ్డాడు. రాయంచ
కదిలిపోయింది కాలకన్య.

* * *

కాలాశ్వం మీద కూర్చుని చెంచులయుద్ధ విన్యాసాల
పరికించసాగాడు శంభునాధుడు. అతని పక్కనే చెం
నాయకుడు 'చమరివాలుడు' తనజాతి గుర్రంమీద అధివసిం
ఆ విన్యాసాల విశేషాలను వివరించసాగాడు.

శంభునాధుడు చెంచులతో చేయికలిపి ఒక మాస
కావస్తున్నది. వలస బృందం అడవిజాతి వారున్న ప్రాంత
దాటగానే, అధికారం ఉప నాయకుడు పర్వతరాయు
అప్పగించి, వలస బృందం దగ్గర తీసుకున్న డబ్బుతో
రాత్రికి రాత్రి ఎవ్వరికీ చెప్పకుండా మాయమైనాడు. తి
మరొకసారి కరిపురం పోయి తనదగ్గిర వున్న ధనమం
ఖర్చుపెట్టి అయుధాలు. రకరకాల రంగువస్త్రాలు బంగా
గొలుసులు మొదలైనవి కొని, చెంచుగూడెం చేరుకున్నా
తమ వీరులకు సరైన ఆయుధాలు బహూమతిగా లభించట
చెంచునాయకులకు ఆనందదాయకమైంది. చెంచు పడుచు
ఆ రంగు గుడ్డలకు మైమరచిపోయారు. క్షణంలో వారి
ఒకడైనాడు శంభునాధుడు. అతని బహూమతులకు ఆశ
కాలాశ్వాన్ని పట్టుకొని అతనికి అందించారు చెంచువీరు
శంభునాధుడి కోరిక తీరింది.

తమకు అయాచితంగా లభించిన ఆయుధాలతో చెం

వీరుల గుండెలు ధైర్యాన్ని పొందాయి. తమ తెల్లగుర్రాలను అపహరించిన కోయలను సర్వనాశనం చేసి వాటిని తిరిగి పొందాలని నిశ్చయించుకున్నారు. అందుకే కొత్త ఆయుధాలతో విన్యాసాలు ప్రారంభించారు.

శ్వేతాశ్వాలతో పాటు, కోయలు సంపాదించుకున్న తెల్లదున్న చర్మాన్ని కూడా సంపాదించాలని కలలు కనసాగాడు చెంచునాయకుడు చఘరీవాలుడు.

చెంచుల ద్వారా కోయగూడెం విశేషాలు విన్న శంభునాధుడు మరొక విషయం గురించి ఆలోచించ సాగాడు. బాలకన్య అందాలు చెంచుగూడెంలో కూడా కథలుగా ప్రచారంలో వున్నాయి ఏమయినా సరే. ఆమెను భార్యగా పొందాలని ఆతను నిర్ణయించుకున్నాడు.

12

వేటకు పోయి వస్తున్న పదిమంది కోయవీరులు చెంచుల దాడికి బలై పోయారన్న వార్త కార్చిచ్చులా వ్యాపించింది కోయగూడెమంతా. క్షణంలో సర్వసన్నద్ధులై నిలబడ్డారు. పోతురాజు ఆజ్ఞలకు ఎదురుచూడసాగాడు.

కొండదేవరకు మొక్కుబడులు చెల్లించి కోయవీరుల ముందుకు వచ్చాడు పోతురాజు. కదలమని ఆజ్ఞ ఇవ్వబోతుండగా గూడెపు మంత్రగాడు 'చిన్నదేవర'వారికి ఎదురు వచ్చాడు.

“పోతురాజా! గూడేనికి మంచిరోజులు కావివి. యుద్ధం వద్దు. కొంతకాలం ఆగటంమంచిది” అన్నాడు రెల్లుదుబ్బులా పెరిగిన కనుబొమ్మలను ఎగురవేస్తూ. అంతవరకూ ఎంతో ఉత్సాహంతో వున్న కోయవీరులు ఒక్కసారిగా నీరసపడి

పోయాడు.

"చూస్తారేంరా! తెల్లమన్న చర్మం మన దగ్గిర వుంది, శ్వేతాశ్వాలు మనవి. భీమన్న, కాలనాగులవంటి జోదులు మనవాళ్ళు. ఇక యీ ముసలివాడి మాటలకు తలవొగ్గటం అనవసరం.పదండి. మన నేస్తాల్ని చంపిన చెంచునాయాళ్ళను వూచకోత కోద్దాం" అరిచాడొక సైన్యాధిపతి.

ఆ మాటలతో మరొక్కసారి ఆగ్రహావేశాలకు లోనైనారు కోయవీరులందరూ. పోతురాజు ఆజ్ఞలకు ఎదురుచూస్తుండానే శరవేగంతో గూడెం వదిలి, చెంచులు తిరుగుతున్నారన్న ప్రాంతానికి దూసుకుపోయారు.

అందరికంటె వెనుకగా నిశీధుడు, చిలుకదొర, భీమన్న, పోతురాజులు తమ అశ్వాలను నడిపించసాగారు.

సూర్యుడు నడిమింటికి వచ్చాడు. తెల్ల కొండలలో వున్న లోయలలో ప్రవేశించారు కోయవీరులు అందరూ. అక్కడినుంచీ తమ ఆవేశాలను అదుపులో వుంచుకుని జాగరూకతతో ముందుకు సాగారు. పొదలతో నిండి వున్న కొండ చెరియల్లో ఎంత సైన్యమైనా మాటువేసి వుండవచ్చు. చెంచుల యుద్ధవిధానం అదే. ముందుచూపు లేకుండాపోయి వారి వలలో పడటం ప్రమాదకరం అని గహించి తమ సైన్యాలను క్రమశిక్షణతో నడిపించసాగారు కోయ సైన్యాధిపతులు.

వారు వూహించినట్టే కొండ చెరియల్లో దాగుకొనివున్న చెంచుసైన్యం, కోయవీరులు సన్నపాటి లోయలో ప్రవేశించగానే ఒక్కసారిగా వచ్చిమీద పడింది.

సింహనాదాల జోరు సముద్రపు హోరును మించిపోయింది.

వారి కత్తుల వేగం వాయువుకు పాఠాలు నేర్పింది.

రణగొణ ధ్వనులతో, విజయకాంక్షతో ప్రాణాలకు తెగించి పోరాటం సలుపసాగారు ఇరుపంక్తుల వీరులూ. చెంచు సైన్యాన్ని చూడగానే పెడబొబ్బపెట్టి తన అశ్వాన్ని ముందుకు దూకించాడు భీమన్న. అతనితోపాటు పోతురాజూ, చిలుక దొరలు ముందుకుపోయారు.

అందరికన్న వెనుక నిశీధుడు ఒంటరిగామిగిలిపోయాడు. ఎదుట జరుగుతున్న ఘోర యుద్ధంవలెనే, అతని అంతరంగంలో కూడా మరొక యుద్ధం జరుగుతోంది.

అంతవరకూ కోయ గూడెంలో తనకున్న అంతస్తునూ, అధికారాన్నీ, అంతగా పట్టించుకోలేదతను. బాధ్యత తెలియనివాడిలా హాయిగా ఆడుతూ పాడుతూ గడిపేశాడు రోజులు. కాని, కాలకన్య తిరస్కారం అతన్ని నిద్ర నుండి మేల్కొలిపింది ఇప్పుడు అసలు విషయం బైట పడవలసిన క్షణం వచ్చింది.

కోయవీరునిగా పిలువబడటం ముఖ్యం కాదు. వారి సాధక బాధకాలలో పాలు పంచుకోవాలి. వారికోసం ప్రాణాలైనా ఇవ్వటానికి సిద్ధంగా వుండాలి.

తను కోయవీరుడేనని నిశ్చయించుకున్నాడు నిశీధుడు. మరుక్షణం ఆవేశం అతని నిలువెల్లా ఆవరించింది. కోయవీరులలాగే సింహనాదంచేస్తూ పోయి చెంచులతో కలియబడ్డాడు.

మొదటసారి కోయవీరులు ఏమూరుపాటుగావున్న సమయంలో మీద పడి విజయాన్ని సాధించగలిగారు చెంచులు. ఈసారి అది వారికి అసాధ్యమైపోయింది. సంపూర్ణాయుధధారులై ఆహ్వానికి సర్వసన్నద్ధులై వచ్చిన కోయలముందు

నిలువలేక వెనుకంజ వేయసాగారు.

* * *

ఒక చెంచు సైన్యాధిపతితో ద్వంద్వ యుద్ధం చేస్తున్నా నిశీధుడు. అతని కత్తిపోట్లకు అందకుండా శ్వేతాశ్వా నడిపిస్తూ సందు దొరికితే ఎదురు దెబ్బ తీద్దామని కాచుక వున్నాడు. ఇంతలో అశ్వాలనుండి కిందికి దూకి ఒకరి ఒకరు కలియపడుతున్న యిద్దరు కోయ చెంచుల మధ్యకు రావటంతో, రెండు క్షణాలపాటు పోరు ఆప వలసి వచ్చింది వారిరువురకూ.

అలసిపోయిన బాహువులకు విశ్రాంతి యిస్తూ పక్క లకు చూశాడు నిశీధుడు. దూరంలో ప్రళయకాలపు కాల అశ్వంలా తాండవిస్తున్న కాలాశ్వం అతని కళ్ళ పడిం నిశీధుని గుండె క్షణకాలం గతి తప్పింది. అతని కనుల అతనే నమ్మలేకపోయాడు.

కాలశ్వాన్ని అధిరోహించి కోయలను చీల్చి చెండా తున్నాడు శంభునాథుడు. ఏదో తెలియని ఆవేశం నిశీధు కనులను కప్పేసింది. ఒడలు జలదరించేటట్లు ఒక్కసా సింహనాదంచేసి అశ్వాన్ని ముందుకు దూకించాడు. అ వచ్చిన చెంచు సైన్యాధిపతి మధ్యగా తెగి రెండు తునక పడిపోయాడు. అతనికి ఎదురు వచ్చిన చెంచువీరుడు ఎవ ప్రాణాలతో బ్రతికి బయటపడటంలేదు.

పావురంలా, చెంచుల మధ్యనుంచి ఎగురుకుం కాలాశ్వంవైపు దూసుకుపోయింది తెల్లగుర్రం.

* * *

చెంచుసైన్యం వెనుకంజవేస్తోంది. ముందుకు దూ తున్న కోయవీరులకు అలాగే కన్పట్టుతోంది. కాని

తంగా ముందు వరసలకు వంద ధనువుల దూరంలో, వెను
కగావున్న చెంచుదళం వెనుకంజవేయకపోగా, నిలబడి కల
బడుతున్నది. వారిమధ్య చక్రబంధనంలో చిక్కుకొని
వున్నారు భీమన్న, పోతురాజు, చిలుకదొర, మరికొందరు
కోయ సైన్యాధిపతులు. వారిని ప్రాణాలతో బంధించి తమ
గూడేనికి తీసుకుపోవాలని చెంచుల సంకల్పం. అది జరగ
కుండా చూడాలని కోయల ప్రయత్నం. యీ సంగతి ముం
దున్న చెంచులను ఎదిరిస్తున్న కోయ సైన్యానికి తెలియదు.

పెరుకు తగివల్లే కాలనాగులా చెంచు సైన్యాన్ని చీల్చు
కొని రెండవ వరుసలోకి ప్రవేశించాడు నిశీధుడు.

అదే సమయంలో అక్కడి పోరాటం తీవ్రస్థాయికి
చేరుకుంది. శత్రువులను చీల్చి చెండాడుతున్న కోయ
నాయకుడు పోతురాజు బలమైన గాయం తగిలి అశ్వాన్ని
అదుపులో వుంచుకోలేక కిందికి కూలిపోయాడు సింహంలా
గర్జిస్తూ ఒక చెంచు కిందికి దూకి, తన బరిశతో పోతురాజు
గుండెల్లో పొడవబోయాడు.

అతని ప్రయత్నం గమనించి హాహాకారాలు చేశారు
అక్కడున్న కోయవీరులు. వారు కదలలేని స్థితిలో వున్నారు.
అంతకుమించి వారు చేయగలిగిందికూడా ఏమీలేదు.

* * *

శంభునాధుని సమీపిస్తున్న కొద్దీ నిశీధుడికి తన చుట్టూ
ఘోర యుద్ధం జరుగుతున్న దన్న సంగతి మరపుకు
రాసాగింది. అతని దృష్టి అంతా శంభునాధుడు అధివసించి
వున్న కాలాశ్వంమీద వున్నది.

వేగలాగా రివ్వున వస్తున్న శ్వేతాశ్వాన్ని గమనించాడు
శంభునాధుడు. దానిమీదవున్న కోయవీరుణ్ణి గుర్తించాడు.

ఆ రోజున విశీథుడివి బంధించి వుంచి చర్మపు కొరడాతో కొట్టిన క్షణం శంభునాథుడి హృదయంలో మెదిలింది. దెబ్బ తిన్న విశీథుడి చూపు గుర్తుకు వచ్చింది. ఇక అక్కడ నిలువలేకపోయాడు.

కాలాశ్వాన్ని మరలించి శరవేగంతో అక్కడినుంచి పారిపోయాడు. శంభునాథుడు అలా పారిపోవటం గమనించి మరింత పిచ్చివాడై పోయాడు విశీథుడు. పెద్ద కేక పెట్టి, కాలి మడమలలో తెల్ల గుర్రపు డొక్కలో బలంగా తన్నాడు.

ఎంతో ఓపికగా తన శక్తినంతా వుపయోగించి పరుగులు తీస్తున్నదా చిన్నారి గుర్రం. విచక్షణా జ్ఞానం విశీథుడు చేసిన చేతకు కలతపడి వేగం హెచ్చించబోయింది.

ఆ సమయంలో అక్కడి నేల ఎగుడు దిగుడుగావుండి, గోతులతో నిండి వున్న సంగతి మరిచిపోయింది. నారి విడిచిన అంబులా ముందుకు దూకి, ఒక గోతిలో కాలుపడి తూలిపోయింది.

ఆత్రంగా ముందుకు వంగి కూర్చున్నాడు విశీథుడు. ఆ అదటుకు గాలిలోకి లేచి పిల్లిమొగ్గలు వేసుకుంటూపోయి ఒక చెంచువీరుడిమీద పడ్డాడు.

13

క్రిందపడిన పోతురాజు తాను మరణించాననే అనుకున్నాడు. వేగంగా గుండెలమీదికి వస్తున్నది చెంచువీరుని బరిశె. ఇంతలో తెల్లటి అశ్వం అక్కడికి దూసుకురావటం, దాని మీదినుంచి ఎగిరి ముందుకు దూకుతున్న ఆకారం అతని కనులకు కన్పట్టింది.

బరిశెను బలంగా పట్టుకొని దించుతున్న చెంచువీరుడికి తన మీద పడింది. ఎవరో గమనించే అవకాశం లేక పోయింది. అతనిమీద పడుతూనే అప్రయత్నంగా దట్టీలో వున్న చురకత్తిని బయటకు లాగి బలంగా కంఠంలో పొడిచాడు నిశీధుడు. నేలను తాకకానే చెంగున ఎగిరి నిలబడి, బెదురుకళ్ళతో చూస్తూ సమీపించిన శ్వేతాశ్వాన్ని అవధిపించాడు,

కోయల పరాక్రమానికి నిజంగానే చెదిరిపోయింది చెంచు సైన్యం. ముందున్న చెంచువీరులు తమ నాయకుడి పాట్లు గమనించి, మరింత వీరావేశంతో పోరాటం సల్పుతూ ఆ చక్రబంధనాన్ని చెండాడసాగారు. అంతలో నిశీధుడి సాహసం వారి కంటపడింది. కాలనాగు పేరు వుచ్చరిస్తూ వారు సలిపిన పోరాటం-ప్రేతగణానికి పాఠాలు నేర్ప తగింది. వారి ముందు నిలువలేక పారిపోయింది చెంచు సైన్యం.

కింద నిలబడిన పోతురాజుకు చేయి అందించితన వెనుక కూర్చోబెట్టుకున్నాడు నిశీధుడు. కాలాశ్వం, దానితో పాటు శంభునాధుడు అతని కనులకు కన్పించలేదు.

బాధగా, బరువుగా నిట్టూర్చి, అశ్వాన్ని అదిలించాడు.

గట్టుతెగిన వరదలా వారి చుట్టూ చేరిపోయింది కోయ సైన్యం. వారి జయ జయ ధ్వానాంతో తెల్ల కొండలు దద్దరిల్లిపోయాయి.

అందరూ శాంతించిన తర్వాతగాని తెలియలేదు అసలు విషయం.

పారిపోతూ, భీమన్నను బందీగా పట్టుకొని పారిపోయారు చెంచులు. ఆ సంగతి ఎరుకపడిన మరుక్షణం

స్తబ్ధులై పోయారు కోయవీరులు. భీమన్న పట్టుబడటం అంటే....గూడేనికి చేటుకాలం సమీపించినట్లే!

*　　　*　　　*

"....తన మాట కాదని పోయినందుకు, కోపంతో.... చావునృత్యం చేయిస్తాట్ట మామా, చిన్నదేవర। కోయ యువకులంతా అందుకు సిద్ధపడుతున్నారు." గూడెంలోకి పోయివచ్చిన గోరింక అన్నది.

ఒకమూలగా చర్మాలు పరిచిన పడకమీద పడుకునివున్న నిశీధుడు అదేమిటో అర్థంకాక చిలుకదొరవైపు చూశాడు. తన కొడుకుతో ఆడుకుంటున్న చిలుకదొర చిన్నగానవ్వాడు.

"మంచి అదను దొరికిందీ చిన్న దేవరకు. ఇంతవరకూ వాడి మాటలేవీ నిజం కాలేదు. ఇప్పుడు మన ఖర్మకాలి వాడు అన్నట్టే భీమన్న బందీ అవటం, పోతురాజు చావు తప్పి కన్నులొట్టపోయి రావటం జరిగింది. ఇక చావునృత్యమేమిటి? అష్టదిగ్బంధనం కూడా చేయించి అందరినీ గూడెంలోనే వుండమంటాడు" అన్నాడు.

చిలుకదొర మాటలు అక్షరాలా నిజం అయ్యాయి. పొద్దు పడమరకు తిరిగేవేళకు 'గూడెంలోనుంచి ఎవరూ బయటికి పోరాదని శాసించాడు పోతురాజు. పక్షం రోజులపాటు బ్రహ్మాండమయిన హోమంచేసి, గూడేనికి పట్టిన పీడను వదిలించే ప్రయత్నాలు చేస్తున్నాడు చిన్నదేవర.

భీమన్న బందీ అవటం అందరి మనస్సులకూ కష్టం కలిగించినా కాలనాగు సాహసం కథలుగా చెప్పుకోసాగారు కోయలంతా. కిందపడిన నాయకుణ్ణి రక్షించటం కోసం, గుర్రం మీదినుంచి సరాసరి చెంచుమీదికి దూకిన అతని తెంపరి తనాన్ని వేనోళ్ళ కొనియాడసాగారు.

"బుల్లోడా! చావు నృత్యం చేస్తావా?" అన్నాడు చిలుక దొర, అన్ని విషయాలు తెలుసుకొని యింటికివచ్చి.

నిద్ర పట్టకపోయినా అలాగే పడుకొని పొర్లాడుతున్న నిశీథుడు అడ్డంగా తల వూపాడు.

"నృత్యమా? ఇంకా నయం. లేచి నాలుగు అడుగులు వేయమన్నా వేయలేనీ సమయంలో" అన్నాడు.

"అలా అంటే ఎలా బుల్లోడా? చిన్నదేవర ఎంచిపెట్టిన మొదటి జట్టులో నీ నామమే మొదటిది." గోరింక తెచ్చి యిచ్చిన ఆహారపు పళ్లెరం అందుకుంటూ చెప్పాడు చిలుక దొర.

"అవును కాలనాగూ! ఇదంతా నీ మూలంగానే జరిగిందని అంటున్నాడు చిన్నదేవర.

నువ్వు కాలక్షేపం కావాలని అవి వుండకపోయినట్లయితే, ఆ పదిమంది వీరులూ గూడెంలోనే వుండేవారు. వారిని చెంచులు చంపే అవకాశమే వుండేది కాదు మీరందరూ యిలా ప్రతీకారం కోసం యుద్ధానికి బయలుదేరవలసిన అవసరమే కలిగేది కాదు దీనికంతా మూలకారకుడివి నీవేనని నీ మీద పగపట్టాడు చిన్నదేవర."

అదిరిపడి లేచి కూర్చున్నాడు నిశీథుడు. చావు నృత్యం అంటే చావుతో సమానమే. హోమం జరిగినంతకాలం నృత్యం జరుగుతూనే వుంటుంది. అది ఆగదు. నృత్యం చేసే వీరుడు అలసిపోయి పడిపోతే తప్ప అందులోనుంచి తప్పుకోలేడు. అలుపు తీరగానే మళ్ళీ నృత్యం ప్రారంభించాల్సిందే!

"దొరా! ఎలాగైనా యీ గండం గడిచే మార్గం చూడు. ఆ చిన్నదేవరగాడు వట్టి పిశినారి కదా...మన దగ్గిరేమైనా

పుచ్చుకొని నన్ను వదిలేస్తాడేమో అడిగి చూడు.” నిశీధుని మాటలకు చిరునవ్వులు చిందించారు చిలుక దొరా, గోరింకలు. వారికి తమ ఆచారాలమీద అమిత నమ్మకంవున్నా, చిన్నదేవరలాంటి మనుష్యులు చేసే పనులు ఏమాత్రం నచ్చవు.

“అదీ అయిపోయింది కాలనాగూ.... మన మందలో వున్న నాలుగు బలమైన గుర్రాలు చిన్నదేవర మందలోకి పోయాయి. తన మంత్ర దండంలోవున్న శక్తిని అడిగి ఏ విషయం రేపు చెప్తానన్నాడు. బహుశా నీకు అతని జుట్టులో వంతు పడవచ్చు. ఏది ఏమైనా నీవు నృత్యం చేయక తప్పదు.” అంతకుముందే చిలుకదొర సూచించిన ప్రకారం చిన్నదేవర దగ్గిరికి పోయివచ్చిన గోరింక చెప్పింది.

ఆరేయంతా పీడ కలలతో కాలక్షేపం చేశాడు నిశీధుడు.

తెల్లవారగానే పోయి పుంతలో కాపువేశాడు.

కళ్ళు చెదిరేటంత అందంగా సింగారించుకున్నది కాలకన్య. మంద గమనంతో అతన్ని సమీపించి నిలబడింది.

“కాలనాగూ! గుండెలమీద చెయ్యి వేసుకొని నిజం చెప్పు. నాయకుని రక్షించటానికి చక్రబంధంలో ప్రవేశించావా, లేక నీ కాలక్ష్యం కోసమా?

కోయలందరూ చెప్పుకుంటున్న మాటలు విని వుండటం వల్ల అలా సూటిగా ప్రశ్నించింది కాలకన్య.

సందిగ్ధంలో పడిపోయాడు నిశీథుడు. అదే ప్రశ్న నాగరికులు వేసివుంటే, వున్నదానికి లేనివి మరికొన్ని అతికించి తన వీరత్వాన్ని వివరించేవాడే. నిష్కల్మష హృదయులైన కోయ ముందు అసత్యం పలకటానికి అతని హృదయం నిరాకరించింది.

ఒక్కమాటతో కాలకన్య లభించటం, లభించకపోవటం తేలిపోతుంది. నాయకుడి కోసమే అంటే చాలు-నమ్ముతుంది కాలకన్య. ఆ క్షణంలో తనతో రమ్మన్నా తన యింటికి వచ్చేస్తుంది. కాలాశ్వం కోసం అన్న మరుక్షణం యిక జీవితంలో తను చేరుకోలేనంత దూరం ఏర్పడుతుంది తన ఇద్దరి మధ్య.

నాగరిక ప్రపంచంలో నేర్చుకున్న కపట ప్రవర్తనకూ, కోయలద్వారా అలవర్చుకున్న న్యాయమైన నడవడికీ మధ్య సంకుల సమరం చెలరేగింది అతని హృదయంలో. సమాధానం యివ్వకుండా అలాగే నిలబడిపోయాడు. కదవ కింద పెట్టకుండా సూటిగా అతని కనులలోకే చూడ సాగింది కాలకన్య.

14

మంత్రవేత్త చిన్న దేవర సూచనల ప్రకారం పొలిమేరలో తన అనుచరులను కాపుంచాడు పోతురాజు. చిన్నదేవర అనుమతి లేకుండా ఎవరూ బయటికి పోరాదు, ఆయుధ ధారణ చేయరాదని శాసించాడు.

అలా ఉత్తర దిక్కున కాపున్న కోయ వీరులు ఒక నల్లగుర్రాన్ని అధిరోహించిన వ్యక్తి తమ గూడెంలోకి రావటం గమనించి పోతురాజుకు తెలియ చేశారు. మరు క్షణం కోయలందరికీ తెలిసిపోయింది ఆ విషయం. అందరూ గ్రామం వెలుపలికివచ్చి నిలబడ్డారు.

సరాసరి పోతురాజు ముందు ఆగింది ఆ కాలాశ్వం. దాన్ని, దానిమీద వున్న వ్యక్తిని గుర్తించిన కోయవీరులు అగ్రహావేశాలతో కంపించి పోయారు. అతను చెంచు

వీరులలోని వాడు అంతకుముందు తమ సహచరులను ఎంతమందినో పొట్టన పెట్టుకున్నాడు. అటువంటివాడు చేతికి దొరికితే. చంపక యింకా చూస్తూ నిలబడటమేమిటి!

ఆయుధ ధారణ చేయరాదన్న చిన్నదేవర శాపనం వారి కోపాన్ని కొంచెం అదుపులోకి తెచ్చింది. అపైన పోతురాజు ఆ అశ్వికునికి అభయం యివ్వటం పూర్తిగా వారిని శాంతపరిచింది.

జరుగుతున్న తతంగమంతా చిరునవ్వుతో చూస్తూ కాలాశ్వం మీదే కూర్చున్నాడు శంభునాధుడు. అంతకు ముందురోజు కోయ గూడెంలో అష్ట దిగ్బంధనం గావించ బడిందని తెలియచేశారు చెంచు చారులు. ఆ విషయాన్ని ఆసరాగా తీసుకొని, కోయగూడెంలో ప్రవేశించ సాహసించాడు.

"కోయనాయకుడికి నా వందనాలు. నేను మీకు అపకారం చేయాలని రాలేదు. మీ గూడెంలో ఒకరిని కలుసుకోవాలి. అందుకే స్నేహపూర్వకంగా వచ్చాను. అనుమతిస్తే నా కార్యం నెరవేర్చుకొని తిరిగి పోతాను. నా రాక వల్ల కోయలకు ఎటువంటి ప్రమాదమూ సంభవించదని కొండ దేవర సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను" అన్నాడు.

అలా అభయం కోరిన వారికి, శత్రువుకైనా రక్షణ కల్పించాల్సిన విధి నాయకుడిది. అది కోయల ఆచారం. ఆ ప్రకారం తనకు యిష్టం లేకపోయినా శంభునాధుడికి రక్షణ కల్పించక తప్పలేదు నాయకుడు పోతురాజుకు.

"వీరుడా....యింటికి వచ్చిన శత్రువునైనా ఆదరించాల్సిన విధి మాది. అందుకే నీకు నాలుగు ఘడియల అనుమతి యిస్తున్నాను. ఆ నాలుగు ఘడియల

లోపున నీ కార్యం నెరవేర్చుకొని పొలిమేరలు దాటాలి. గూడెంలో వుండగా నీకు ఎట్టి అపకారం జరగదు. గూడెం దాటిన మరుక్షణం....నా బాధ్యత ఏమీ లేదు" అన్నాడు.

ఓరగా చూస్తున్న కోయల కోర చూపుల్ని లెక్కచేయ కుండా ముందుకు సాగాడు శంభునాధుడు. సరాసరి పోయి పోయి కాలకన్య తండ్రి పులిరాజు యింటి ముందు కాలా శ్వాన్ని అవరోహించాడు.

* * *

"....తల వంచుకుంటావేం కాలనాగూ? నా కనులలోకి చూసి మాట్లాడు. యుద్ధరంగంలో జరిగిన విషయమేమిటి?" తల వంచుకున్న విశిధుణ్ణి తరచి ప్రశ్నించింది కాలకన్య. నిజాన్ని దాచలేకపోయాడు విశిధుడు. జరిగినది జరిగినట్లు పూసగుచ్చి వివరించాడు. అతని వంక అదో మాదిరిగా చూస్తూ వెళ్ళిపోయింది.

కాలకన్య కనులముందునుంచి కదలి పోగానే ఆరాట పడ్డాడు విశిధుడు. ఆమె తనంతట తనను వరించటం అసంభవం. ఇక మిగిలిన మార్గం పులిరాజును సంప్రదించి అతని ద్వారా ఆమెను భార్యగా పొందటం.

పులిరాజు మహా పిసినిగొట్టు ఎంత కట్నం యిస్తానన్నా యింకా కావాలనే అంటాడు. అయినా ప్రయత్నించి చూద్దామని అటువైపు అడుగులు వేశాడు.

* * *

"అందమైన పెళ్ళాం ... అందరికీ చూపించుకోవటానికి తప్ప....పనులు చేయటానికి పనికిరాదు. మరి నా బిడ్డ

కోసం యింతదూరం వచ్చిన నిన్ను ఏమనాలో అర్థం కావటం లేదు" అన్నాడు పులిరాజు

ఎదురుగా చిన్న కొయ్య పీట మీద కూర్చున్న శంభునాధుడు చిరునవ్వులు ఒలకబోశాడు. "పులిరాజా! కాలకన్య మీద నాకు మనసయింది. ఆమె కోసం ఎంత కట్నం కావాలన్నా యిస్తాను. నువ్వు "ఊ" అనుచాలు" అన్నాడు.

పళ్ళు లేకపోయినా రాయిలాంటి దుంపనొకదాన్ని నమల టానికి ప్రయత్నిస్తూ శంభునాధుని వంక పరిశీలనగా చూశాడు పులిరాజు.

"చెంచులకూ, మాకూ బద్ధ వైరం. నిరంతరం పోరా టాలు జరుగుతూ వుంటాయి. మాకన్నా బలహీనులు మీరు మరి చూస్తూ చూస్తూ బలహీనులకు బిడ్డనివ్వటం...."

"అసలు విషయం మర్చిపోతున్నావ్ పులిరాజా! మహా బలవంతుడైన భీమన్నే మాకు బందీ అయినాడు. పోరులో జయాపజయాలు దైవాధీనాలు కాని, బలవంతులని - బల హీనులని లేదు. ఇంతకూ కాలకన్యను నాకు యిస్తావా! లేదా?"

"అంత తొందర పనికి రాదు. నా బిడ్డను కూడా అడిగి చెప్తాను ..."

"కోయ పడుచులు తండ్రి మాట జవదాటరనీ విన్నాను .... మరీ__" అంటూ నాన్చాడు శంభునాధుడు.

అదే సమయంలో నీటి కడవతో లోపలికి వచ్చింది కాలకన్య. లోపల కూర్చున్న అతిధిని చూసి తలవంచుకొని నిలబడిపోయింది. ఆమె అందం శంభునాధుని గుండెలను పిండివేసింది. తను విన్నదానికంటె వెయ్యిరెట్లు సౌంద

ర్యవతి అని గ్రహించాడు. ఏమైనా సరే, తన సర్వస్వం కట్నంగా అడిగినా సరే- యిచ్చి .... ఆమెను భార్యగా పొందాలని దృఢనిశ్చయం చేసుకున్నాడు.

"పులిరాజూ! నాదగ్గిర పాతిక బలమైన అశ్వాలున్నాయి. నాలుగు కావిడి పెట్టెల నిండా రంగు రంగుల వస్త్రాలు వున్నాయి. అదికాక వెండి బంగారు నగలు పుష్కలంగా వున్నాయి. అవన్నీ యిస్తాను. కాలకన్యను నాకుఅర్పించు" అన్నాడు.

శంభునాధుడు యిస్తానన్న కట్నం పులిరాజు మదిలో ఆశలు రేపింది. ఆ సొమ్ముతో కోయలందరిలోనూ భాగ్యవంతుడై పోతాడు అటువంటి అవకాశం మళ్ళీయికరాదు. పరాయి జాతి వాడైతే మాత్రం ఏముంది? బిడ్డమీద మనసు పడ్డాడు. అడిగినంత కట్నం యిస్తానంటున్నాడు తన ఆలోచనలు బయటికి రానీయకుండా చేతిలో వున్న దుంపను నమలసాగాడు.

గుడిశె బైట నిలబడివున్న కాలాశ్వాన్ని చూడగానే లోపల శంభునాధుడు వున్నాడని గ్రహించాడు విశీధుడు. కాలాశ్వం తనకు కాకుండా చేసింది చాలక, కాలకన్యనుగూడా అపహరించుకు పోవాలని శంభునాధుడు రావటం అతనికి ఆగ్రహం కలిగించింది.

శంభునాధుడికి, పోతురాజు రక్షణ లేకపోయినట్లయితే అక్కడికక్కడే హతం అయిపోయివుండేవాడు. అటువంటి సంఘటన జరుగుతుందని వూహించిన పోతురాజే స్వయంగా వచ్చి పులిరాజు గుడిశె పరిసరాలలో నిలిబడివున్నాడు.

అతన్ని గమనించి తన కోపాన్ని బలవంతంగా దిగ

మింగుకున్నాడు నిశీథుడు. గుడిశె ముందు నిలబడి పులి
రాజును పిలిచాడు.

"హాః! చూశావా? మా కాలనాగు కూడా వచ్చాడు.
అతని మాట కూడా విని, ఆ తర్వాత నీ విషయం ఆలో
చిద్దాం!" అంటూ నిశీధుణ్ణి కూడా ఆహ్వానించాడు పులిరాజు.

లోపికి వచ్చి తనకు నిర్దేశించిన ఆసనం మీద కూర్చు
న్నాడు నిశీధుడు. "పులిరాజా! నీ బిడ్డను నాకిచ్చి కళ్యాణం
జరిపించమని అడగటానికి వచ్చాను. ఏమంటావ్!"
సూటిగా వచ్చిన పని బయట పెట్టాడు.

శంభునాధుడి వంక చూసి నవ్వేసు పులిరాజు "చూశావా"
అన్నట్లు.

"నాకున్న ఆస్తిపాస్తులు నీకు తెలుసు అవన్నీ కట్నం
కింద యిస్తాను" కట్నం సంగతి కూడా బయట పెట్టాడు
నిశీధుడు. పది గుఱ్ఱాలు, నాలుగు పాడిఎద్దులూ కొద్దిపాటి
ఆయుధ సామగ్రి అతని ఆస్తి. అవన్నీ పులిరాజుకు ధారా
దత్తం చేయటానికి సిద్ధపడ్డాడు.

వెంటనే పోటీపడ్డాడు శంభునాదుడు "పులిరాజూ ఇంకో
పది అశ్వాలను ఎక్కువ యిస్తాను, మొదట చెప్పిన
దానికంటే. ఏమంటావ్?"

"శహబాష్ ..." అంటూ నవ్వాడు పులిరాజు "ఇంత
కాలానికి నా బిడ్డకు తగిన సంబంధాలు వచ్చినందుకు
ఎంతో సంతోషంగా వుంది. నువ్వు అడిగినంత కట్నం
ఇస్తానంటావ్ గనుక నీ సంబంధం నాకు యిష్టం కట్నం
తక్కువ యిచ్చినా కాలనాగు కోయల ప్రాణం. భీమన్న
తర్వాత భీమన్నలాంటి వీరుడు అందువల్ల అతని సంబం
ధమూ యిష్టమే. అందువల్ల యిద్దరిలోనూ ఎవరు కావాలో

తేల్చుకోవాల్సింది నేను కాదు నా బిడ్డ కాలకన్యే." అని లేచి ఆమెను ముందుకు తీసుకు వచ్చాడు.

యిద్దరివంకా చూసి సమాధానం చెప్పకుండా తల వంచు కున్నది కాలకన్య. పులిరాజు ఎంత అడిగినా ఎటువంటి సమాధానం యివ్వలేదు. అందువల్ల వరునిర్ణయం మరొక వారం వాయిదా వేశాడు పులిరాజు.

కాలకన్య తనకు కావల్సిన వాడిని ఎన్నుకుంటుంది అన గానే విశీధుడి ఆశలు అణగారి పోయాయి. బరువెక్కిన గుండెలతో బయటికి వచ్చాడు. అతనితోపాటు వెలికి వచ్చాడు శంభునాథుడు. విశీధుడి అంతరంగంలో చెలరేగు తున్న ఆలోచనలను పసిగట్టి పెద్దగా నవ్వాడు.

"విశీధా! కాలశ్వాన్ని నాకు కాకుండా చేద్దామని ప్రయ త్నించావ్. అయినా దాన్ని సంపాదించుకో గలిగాను. చూడు కాలకన్యను కూడా నీకు లభించకుండా చేస్తాను" అన్నాడు.

విశీధుడి పళ్ళు పటపట లాడాయి. పిడికిళ్ళు బిగుసు కున్నాయి. ఆ క్షణంలో పోతురాజు శంభునాథుడికి ఇచ్చిన రక్షణ అతని ప్రాణాలు కాపాడలేదు. కాని ద్వారంలో తలుపుచాటున నిలబడి చూస్తున్న కాలకన్యను చూసి ఆగి పోయాడు విశీధుడు. అప్పటికే ఆమె దృష్టిలో చులకనై వున్నాడు. శంభునాథుడ్ని ఎదిరించి మరింత హేళనపాలు కావటం ఇష్టంలేక తలవంచుకొని అక్కడినుంచి వెళ్ళి పోయాడు.

దూరంనుండి అంతా గమనిస్తూనే వున్న పోతురాజు గుండెల మీదనుంచి కొండంత బరువు దింపినట్లు తేలికగా వూపిరిపీల్చుకున్నాడు. కాలనాగు శంభునాథుడిని చంపదలచు కుంటే తను ఆపలేదు. గూడెమంతా కాలనాగువెనుక నిల

బడుతుంది. ఆ సమయంలో చిన్నదేవర మంత్ర తంత్రాలు వారికి లెక్కలోకిరావు. వారికి కాలనాగు మీద వున్న మమ కారం అటువంటిది. అదీకాక: తన ప్రాణాలను రక్షించాడు కాలనాగు. తనకు తానై అతన్ని ఆగమనటం ఎలా: అంతా ప్రశాంతంగా నడిచిపోయినందుకు సంతోషించి. కంఠ నాథుడిని పొలిమేరదాకా తీసుకుపోయి: వదిలి వచ్చాడు.

15

నిద్రనుండి లేచి రాగాలు తీస్తున్న పిల్లణ్ణి సముదా యిస్తున్న గోరింక విశ్వధుడు రావటం చూసి లేచి నిల బడింది. ఎప్పుడూ ఆమెతో నవ్వుతూ కబుర్లుచెప్పే విశ్వధుడు ఆరోజు తల వంచుకొని. ఇంటి కప్పువంక చూస్తూ ఏదో ఆలోచన చేయసాగాడు.

పిల్లవాడిని అతని పక్కన వదిలి వంట యింటిలోకి పోయింది గోరింక. ఒక మట్టిపాత్ర నిండా పాలునింపి తీసుకువచ్చింది. పిల్లడు విశ్వధుడి గుండెలమీద ఎక్కి కూర్చుని కేరింతలు కొడ్తున్నాడు. అయినా చలించటం లేదు విశ్వధుడు. తన ఆలోచనలో తను వున్నాడు.

అతన్ని బుజంతట్టి పాలపాత్ర పక్కన పెట్టింది: లేచి కూర్చున్నాడు విశ్వధుడు. అయినా తల ఎత్తి ఆమెవంక చూడలేదు.

"ఆలోచనలు కడుపు నింపవ్. ముందు పాలుతాగి తరువాత ఆలోచించు" సలహా యిచ్చింది గోరింక.

మౌనంగా పాలుత్రాగి పాత్ర పక్కనపెట్టాడు విశ్వధుడు.

"నేను కోరుకున్నది నాకు కాకుండా పోయిందమ్మా!" అన్నాడు గోడకు ఆనుకొని కూర్చుంటూ.

"నువ్వు కోరుకున్నది ఒకటికాదు కాలనాగూ! మూడు. రెండు మొదటినుంచీ నీ మదిలో మెరులుతూనే ఉన్నాయి. ఇప్పుడు మూడోదాన్ని గురించి ఆలోచిస్తున్నావ్-అవునా" అడిగింది గోరింక!

ఆమె సూక్ష్మబుద్ధికి అచ్చెరువొందాడు నిశీధుడు. అవేమిటో చెప్పమని అడిగాడు!

"చెప్పటానికేముంది? నీలాంటి వీరుడికి కావల్సింది మూడే మూడు. వేగంగా పోగల అశ్వం, అందమైన భార్య, అవసరంలో ఆదుకొనే మిత్రుడు. నీ మక్కువ కాలాశ్వంపై వుంది. అది శత్రువుచేతిలో వుండిపోయింది. అందమైన చిన్నది కాలవన్య కూడా నిన్ను తిరస్కరించింది. ఈ సమయంలో నీకు అండగానిలబడి కర్తవ్యాన్ని బోధించగల సమర్థుడు భీమన్న ఒక్కడే. అతనుకూడా చెంచుల చేతిలో బంధీ అయివున్నాడు" వెల్లడించింది గోరింక.

"మొదటి రెండూ నిజాలని ఒప్పుకుంటాను. కాని భీమన్నకూ నాకూ అంత పరిచయం లేదే."

"నిన్ను నువ్వు మభ్య పెట్టుకోకు కాలనాగూ! నీకు స్నేహితుడిగా వుండగల అర్హత భీమన్న ఒక్కడికేవుంది. అతన్ని గురించే ఆలోచిస్తున్నావ్-అవునా, కాదా?"

సరిగ్గా ఆ సమయంలో భీమన్న గురించే ఆలోచిస్తున్నాడు నిశీధుడు. తనున్న పరిస్థితిలో అటువంటి స్నేహితుల సహాయం ఎంత ఉపకరిస్తుందో! అనుకుంటున్నాడు. గోరింక మాటలకు ఆశ్చర్యపడ్డాడు.

"అమ్మా! నిజం పలికావు శత్రువుల ఎదుట వున్నా, ఏమీ చేయలేక వూరుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు నేనేం

చేయాలి? నా కర్తవ్యం ఏమిటి?" అడిగాడు.

సమాధానంగా, సందుగాయ పెట్టెలోనుంచి కొన్ని గవ్వలను తీసి, నేలమీద దొర్లించింది. అవి పడిన తీరును గమనించి వేళ్ళతో ఏవో లెక్కలు కట్టసాగింది.

విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు నిశీధుడు అతవికా చర్యలు వింతగా కన్పట్టసాగాయి. లెక్కలు కట్టటం చాలించి కనులు తెరిచింది గోరింక.

"కాలనాగూ? నీ కోరికలు తీరే మార్గం చేరువలోనే వుంచుకొని, ఆధదావిలా ఆలోచనలతో కాలం వృధా చేస్తున్నావ్. నీ శత్రువు గూడెం దాటాడు. గూడెం దాటిన మరుక్షణం అతనికి నాయకుని రక్షణలేదు. అతన్ని హత మార్చితే నీకు కావల్సిన అశ్వం లభిస్తుంది కాలకన్యను నీకు కాకుండా చేయగలవాడు పోయిన తర్వాత నీకు పోటీ ఏముంది? ఇక స్నేహితుడు శత్రువుల చేతిలో బంధీ అయి వున్నాడు అటువంటి స్నేహితుడి కోసం ప్రాణాలు సైతం ధారపోవచ్చు"

"అంటే .అంటే " ఆమె అభిప్రాయాన్ని చూచాయగా గ్రహించి దడదడలాడుతున్నగుండెలతో అడిగాడు నిశీధుడు

"తెలిసికూడా నాచేత చెప్పించటానికి ప్రయత్నించకు. చెంచుల మధ్యనుంచి శ్వేతాశ్వాలు దొంగిలించిన వాడివి.. అదేమాదిరి భీమన్నను తప్పించలేవా?"

"మరి.... చిన్న దేవర అష్ట దిగ్బంధన...."

"అవన్నీ ఆడవారికీ, ముసలివారికి అడ్డుపడే అర్భాటాలు. కాలనాగులాంటి వీరుడికి కాదు."

మెరుపులా లేచినిలబడ్డాడు నిశీధుడు. గోడకు తగిలించిన దారకత్తుల దండను అంగీలో ధరించాడు. గోరింక

సాయంతో చెంధు వీరుడిలా అలంకరించుకొని శ్వేతాశ్వాన్ని అధిరోహించాడు.

చిందులుతొక్కుతూ కదిలింది శ్వేతాశ్వం. దారికి అడ్డం వచ్చిన వారిని తప్పించుకుంటూ హోమం జరుగుతున్న ప్రాంతాన్ని సమీపించింది.

మొదటి జట్టు చావునృత్యం చేస్తూనేవుంది. చెమటలు కారుతున్నా, వళ్ళు తూలుతున్నా లక్ష్యపెట్టకుండా, దప్పుల మోతకు అనుగుణంగా చిందులు వేస్తూనే వున్నారు కోయ వీరులు.

నిశీధుడి వాలకం గమనించి, పరుగు పరుగున వచ్చి, దారికి అడ్డం నిలబడ్డాడు చిన్నదేవర. "కాలనాగూ! నీ సంగతి నాకు తెలుసు! మళ్ళీ ఆ కాలాశ్వం కోసమే పోతున్నావ్ కదూ! అది గూడేనికి అరిష్టం తెస్తుంది. నువ్వు ఇక్కడినుంచి ఒక్క అడుగు కూడా ముందుకు వెయటానికి వీలులేదు" అన్నాడు.

"చిన్నదేవరా! నా దగ్గిర యింకా పది బలమైనఅశ్వాలు వున్నాయి. నాలుగు పాడిపశువులు వున్నాయి. అవి నీ కిచ్చేస్తాను. అనుమతించు" ప్రార్థించాడు నిశీధుడు.

ఆ మాటలు విని ఆలోచనలో పడ్డాడు చిన్నదేవర. ఇంత వెల కలిగిన బహుమతి లభిస్తుంటే కాదని అనటం ఏం బాగుంటుంది?

"ఆలోచించదవలసిన విషయమిది కాలనాగూ! నామంత్ర దండంలో వున్న శక్తిని అడిగిచెప్తాను. ముందు అశ్వాలను, పశువులను నా మందలోకి తోలించు" అన్నాడు.

కుడిపాదాన్ని రికాబులోనుంచి తీసి వుంచాడు నిశీధుడు. మాట వినగానే ఉల్లంగా చిన్నదేవర గుండెలమీతన్నాడు.

ఆ దెబ్బకు విరుచుకు పడిపోయాడు చిన్నదేవర.

"చిన్నదేవరా! నీశక్తులసంగతి గూడెంలోని వృద్ధులకు చెప్పుకో. మళ్ళీ నాదారికి అడ్డు వచ్చావంటే, విన్నా, నీ మంత్రదండాన్ని నరికి ముక్కలుచేస్తాను." అశ్వం మీద నుంచి వంగి అన్నాడు విశీధుడు. అతని మడమ సోకగానే చిన్నదేవర మీదినుంచి ఎగిరి పరుగు అందుకున్నది శ్వేతాశ్వం.

అంతా గమనిస్తున్న కోయలు నోట మాటరాక విలబడి పోయారు. వారందరికన్నా ముందు చేరుకున్నాడు నాయ కుడు పోతురాజు. వేగవంతమైన అశ్వాన్నొకదాన్ని అధిరో హించి విశీధుణ్ణి కలుసుకున్నాడు.

"కాలనాగూ! నా మాట విను. ఇది మంచిది కాదు. మన గూడేనికి అరిష్టం చుట్టుకుంటుంది. ఆ చిన్నదేవర...."

"దొరా! నీ మాటకు యింతవరకూ విలువ యిచ్చాను. మరొక్కసారి ఆ చిన్నదేవరగాడి పేరుఎత్తి నాకు కోపం తెప్పించబోకు. ఈ మంత్ర తంత్రాలన్నీ బూటకాలు. ఇవేవీ నన్ను ఆపలేవు."

"మరొక్కసారి ఆలోచించు....కాలనాగూ!"

"ఆలోచించే బయలుదేరాను దొరా! ఇక ఆలోచించ వలసింది ఏమీలేదు." అష్టదిగ్బంధనపు సరిహద్దు సమీపించ టంతో ఆగిపోయాడు పోతురాజు. విశీధుడి శ్వేతాశ్వం పరుగు పరుగునపోయి అతని దృష్టిపథంనుంచి మాయ మయింది. చిన్నదేవర మంత్రాలమీద అపరిమితమైన నమ్మ కమున్నా? విశీధుడు చేయబోతున్న పని దిగ్విజయంగా జర గాలని కొండదేవరను ప్రార్థించింది నాయకుడి హృదయం.

16

వారం రోజులు ప్రయాణించవలసిన దూరాన్ని మూడు రోజుల్లో అధిగమించి చెంచుగూడెపు పరిసరాలలో కాపు వేశాడు విశిధుడు. శంభునాధుడికి తను వెంబడిస్తున్నట్లు తెలియదు కాబట్టి యింకా మార్గ మధ్యంలోనే వుంటాడని అతని వూహ.

ఒక దినమంతా నిరీక్షణలోనే గడిపేసరికి శంభునాధుడి మనస్తత్వం గుర్తుకు వచ్చింది. అతనొక గుంట నక్క. ఇటువంటిదేదో జరుగుతుందని ముందే వూహించి వేగంగా ప్రయాణించి వుంటే?....తను ఎంత వేగంగా ప్రయత్నించినా, కాలాశ్వపు వేగం ముందు తెల్లగుర్రం తీసికట్టే. అలా జరిగిన పక్షంలో శంభునాధుడు యీపాటికి గూడెంలో హాయిగా నిద్రిస్తూ వుంటాడు. ముందు-వెనుకలు ఆలోచించకుండా మూఢునివలె చెట్టుపెట్టలు పట్టుకొని తిరుగుతున్నాడు తను.

చీకటి పడే సమయానికి శంభునాధుడు గూడెంలోనే వున్నాడని నిశ్చయ పరుచుకున్నాడు విశిధుడు. శ్వేతాశ్వాన్ని ఒక చెట్టు కింద కట్టి వేసి, గూడెం చుట్టూ వున్న వాగు ఒడ్డున కూర్చున్నాడు.

చెంచుగూడెంలో పరిస్థితి సామాన్యంగా వున్నది.... మామూలుగా గూడెం బయట వుండే పహరావీరులు యథా స్థానాలలో నిలబడివున్నారు. పైనవున్న చంద్రుణ్ణి మబ్బుల చాటుకు పోనిచ్చి మెల్లిగా నీటిలో దిగాడు. నిశ్శబ్దంగా ఈదుకుంటూ ఆవలిఒడ్డు చేరుకున్నాడు.

పహరా యిస్తున్న చెంచులకు దూరంగా ఒడ్డు ఎక్క-

పొదలను చాటు చేసుకుని గూడెంలోకి అడుగు పెట్టాడు. కొంత దూరం పోయిన తర్వాత ధైర్యంగా ముందుకు సాగాడు. ఒకరిద్దరు చెంచులు అతన్ని చూసినా, అతని చెంచు వేషం వారికి అనుమానం కలిగించలేదు. తమ వాడే అనుకొని అంతగా పట్టించుకోలేదెవరూ. ఎటు పోవాలో తెలియక ముక్కుకు సూటిగా నడిచాడు నిశీధుడు.

ఉన్నట్లుండి శంభునాధుడు, చెంచు నాయకుడు చమరీవాలుడు ఎదురయ్యేసరికి అదిరి పడి, పక్కనే వున్న గుడిసె చాటుకు గెంతి, వారి కంట పడకుండా తప్పించుకున్నాడు.

"నీవనే మాటలలో అర్థంలేదు. ఇంతవరకూ కోయజాతి వారు చెంచులతో చేరటం జరగలేదు. అందులోనూ భీమన్న లాంటి వాడు మనలో చేరతాడని అనుకోవటం భ్రమ...." అన్నాడు చమరీవాలుడు.

"తొందరపడకు. కొంత సమయం యిచ్చి చూడు.... అతన్ని మార్చకపోతే నా పేరు శంభునాధుడు కాదు" అని నర్ది చెప్తున్నాడు శంభునాధుడు.

"అలా - ఇలా అని చాలా రోజులు గతించాయి. ఇది ఆఖరి రోజు. ఈ రోజుతో అతను మారటమో, మారక పోవటమో జరిగిపోవాలి భీమన్న అంటే మా వాళ్ళందరికీ మంటగా వుంది. సజీవదహనం చెయ్యాలని పంతం పడు తున్నారు."

"చూద్దాం.... నాతోనే వుండు."

మాటలాడుకుంటూ ముందుకు సాగారు వారిద్దరూ.... వేగంగా కొట్టుకుంటున్న గుండెలతో వారిని అనుసరించాడు నిశీధుడు. వారు భీమన్న బంధింపబడి వున్న ప్రదేశానికే పోతున్నారని వారి మాటలవల్ల తేలిపోయింది. అదితెలిసిన,

కుం నుంచీ మరింత జాగ్రత్తగా అడుగులు వేయసాగాడు.

గూడెం మధ్యలో మిగిలిన గుడిశెలకు దూరంగా వున్న గుడిశెలోకి పోయారు వారిద్దరూ. గుడిశె ముందు యిద్దరు బెందుపీరులు కాపలాగా నిలబడి వున్నారు. వారిని చూసి మెల్లిగా, ఆ గుడిశె వెనుకభాగానికి చేరుకున్నాడు నిశీధుడు.

అది తాటియాకుల గుడిశె. గోడలకు బదులు తాటియాకు లనే దడిగా కట్టి అమర్చారు. చురకత్తితో విశ్శబ్దంగా చిన్న రంధ్రం చేసి లోపలకు తొంగి చూశాడు.

గుడిశెలో చిన్న దివిటీల మంట వెలుగుతోంది. ఒక చివరగా కాళ్ళు-చేతులు బంధింపబడి వున్నాడు భీమన్న. అతని ముందు నిలబడ్డారు చమరీవాల, శంభునాధులు.

అంతకు ముందే ఏదో సంభాషణ నడిచినట్లు వుంది. నిశీధుడు చూసే సమయంలో ఖాండ్రించి శంభునాధుడి ముఖం మీద ఉమిశాడు భీమన్న. కోపంతో అతని మీదికి పోతున్న శంభునాధుణ్ణి బుజం పట్టుకొని ఆపాడు చమరీవాలుడు.

"భీమన్నా! నీలాంటి వీరుడికి యింత మొండిపట్టు పనికి రాదు. రేపుసూర్యోదయంలోగా మనసు మార్చుకొని మాలో కలవకపోతే....సజీవంగా చితి ఎక్కవలసి వస్తుంది. ఆలో చించుకో!" అంటూ బయటికి దారితీశాడు.

భీమన్న వంక కోపంగా చూస్తూ అతనితో పాటు బయ టకు పోయాడు శంభునాధుడు వారు వెళ్ళిపోయిన పావు గడియ దాకా ఎక్కడి వాడక్కడే, కదలకుండా నిలబడి వున్నాడు నిశీధుడు. తను మంచిసమయంలో రావటం జరి గిందని గ్రహించి, మనస్సులోనే భగవంతుడికి ధన్యవాదాలు అర్పించాడు. ఇక మిగిలినది భీమన్నను విడిపించటం. అది అంత సులభం కాదు. తాటియాకుల గోడలైనా గట్టిగా పట్టు

తుంచే దారుణమైన శబ్దం చేస్తాయి. ఆ ధ్వనికి ముందు కాపలా వున్న వారిద్దరూ పరిగెత్తుకు రాకమానరు. అప్పుడు తను కూడా భీమన్నతో పాటు మర్నాడు చితి ఎక్కవలసి వస్తుంది.

రకరకాల ఆలోచనలు అతని మనస్సులో మెదలి పోగాయి. గుడిశెకు కొంచెం దూరంలో వున్న చెట్టునీడన కూర్చుని, ప్రతి ఆలోచనలోనూ వున్న లోటుపాట్లు అంచనా వేసి చూసుకున్నాడు. అక్కడికి గుడిశె ముఖద్వారం ఇరవై ధనువుల దూరంలో వుంది. రెండు అడుగులు ముందుకు వేసి చురకత్తులు విసిరి కాపలా వున్న చెంచులను పడగొట్ట కలిగితే....!

రాత్రి మూడవ ఝాము ప్రవేశించటంతో చెంచులందరూ గాఢనిద్రల్లో వున్నారు. ఎవరూ ఆ ప్రాంతాల్లో తిరగటం లేదు. గుడిశెకు కాపలా వున్నవారు ఏమైనారో పట్టించుకునే వారు ఎవరూ లేరు.

అంతవరకూ చేసిన ఆలోచనలన్నిటికన్నా యిది బాగుందనిపించి తక్షణం అమలులో పెట్టటానికి లేచినిలుచున్నాడు అంగీలో వున్న చురకత్తులదండలో నుంచి మిగిలిన రెండు చురకత్తులనూ తీసి రెండుచేతులతోనూ పట్టుకుని ఒకడుగు ముందుకు వేశాడు. చేతులు ఎత్తబోతుండగా....

మరొకసారి శంఖునాధుడు అక్కడికి వచ్చాడు. ఈ సారి చమరీవాలుడు అతని వెంట రాలేదు. శంఖునాధుడు గుడిశెలోకి పోయిన తరువాత పది క్షణాలు వేచియున్నాడు విశీధుడు. అక్కడితో అతనికి ఓపిక నశించింది. సగం ఎత్తిఉంచిన చేతులను ఎత్తి బలమంతా వుపయోగించి కత్తులు విసిరాడు. రివ్వున పోయి కాపలా వున్న చెంచు

కంఠాలలో దిగబడ్డాయని నిశ్శబ్దంగా నేలకు జారిపోయాడు వారిద్దరూ.

వెంటనే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా గుడిశెలోకి ప్రవేశించాడు.

" భీమన్నా! నామాట విను. నువ్వు యింతవరకూ ప్రాణాలతో వుండగలిగావంటే అది నా పట్టుదల వల్లే అని మర్చిపోకు. నీలాంటివాడు అండగా వుంటే యీ అడవి జాతులను అన్నిటినీ జయించి ఒక మహా సామ్రాజ్యం స్థాపిస్తాను. చమరీ వాలుడు నిన్ను చెంచులతో చేరమంటున్నాడని అనుకోకు. ప్రస్తుతం అతనితో చేరివుండటం, మంచిది. మనకు తగిన శక్తి సామర్థ్యాలు సమకూడగానే వీరందర్నీ అడ్డు తొలగించుకోవచ్చు ఏమంటావ్?" అని అడుగుతున్నాడు శంభునాధుడు.

అటువంటి ప్రమాదస్థితిలో వున్నా, శంభునాధుడికి తుల మారితనానికి జోహార్లు అర్పించకుండా వుండలేకపోయాడు వీరుడు. "చెంచులతో అవసరంతీరగానే, వారికే ఎసరు పెట్టేయోచనలు చేస్తున్నాడు శంభునాధుడు" అనుకున్నాడు.

"నీలాంటివాళ్ళు ఏం చెప్పినా నా మనస్సు మారదు. సామ్రాజ్యాలే కాదు, స్వర్గలోకాన్ని జయిద్దామని అన్నా, నన్ను కని పెంచి, యింతవాడిని చేసిన నాజాతికి ద్రోహం చేయను. మా గూడెపు నాయకుడికి తప్ప మరొకడికి తల వంచను" ఖండితంగా చెప్పాడు భీమన్న.

పళ్ళు కొరుకుతూ పోయి భీమన్న గుండెలమీద బలంగా తన్నాడు శంభునాధుడు.

"ఏం చూసుకొని నీకింత అహంకారం?" ప్రశ్నించాడు కోపంగా.

అతను గుండెలమీద తన్నుతున్న సమయంలో తలుపు ద్వారంలో నిలబడిన నిశీధుణ్ణి చూసాడు భీమన్న. అతని కళ్ళలో ఒక విధమైన కాంతిరేఖలు వెలిగాయి.

"ఎవరిని చూపి, అని అడుగుతున్నావా? మా కాలనాగును చూసి...." చిరునవ్వుతో సమాధానమిచ్చాడు.

"వాహ్! కాలనాగుట. కాలనాగు ... వాడు కాలనాగు కాదు కట్లపురుగు" అన్నాడు గాని శంభునాధుడి గుండెల్లో చిన్నగా అనుమానం రేకెత్తింది. తెల్లకొండల మీదినుండి నిశీధుడు అతను అనుసరించటం గమనించి శరవేగంతో ప్రయాణం చేసి గూడెం చేరుకున్నాడు. నిశీధుడు నిజంగానే చెంచు గూడెంలోకి వచ్చాడా?

భీమన్నముఖం చూడగానే శంభునాధుడి ఒడలు జలదరించింది. ఏదో పొరపాటు జరిగిందని అనిపించి, గిరుక్కున వెనుదిరిగాడు. అదే సమయంలో చురకత్తి తిప్పి పట్టుకొని దాని పిడితో అతని మెడమీద గుద్దుదామని ప్రయత్నిస్తున్నాడు నిశీధుడు. శంభునాధుడు హఠాత్తుగా వెనుతిరగటం వల్ల ఆ దెబ్బ నుదిటిమీద పడింది ఖంగుమన్న శబ్దంతోపాటు, అతని మూలుగుకూడా వినిపించింది. మెల్లగా కిందికిపడిపోయాడు.

వెంటనే అతని మీదినుంచి దూకి భీమన్నను బందించి వుంచిన త్రాళ్ళను కోసిపారేశాడు నిశీధుడు.

"అన్నా, మనం వెంటనే పారిపోవాలి" చెయ్యి పట్టుకొని లేవతీస్తూ అన్నాడు.

భీమన్న కనులు ఆనందంతో చెమ్మగిల్లాయి "కాలనాగూ! నాకోసం ప్రాణాలకు తెగించివచ్చావా?" అన్నాడు అతన్ని కౌగలించుకొని.

వారిద్దరూ వెను తిరిగేసరికి కిందపడి వుండాల్సిన శంభు నాధుడు అక్కడ లేడు!

* * *

"భీమన్న పారిపోతున్నాడు....పట్టుకోండి పట్టుకోండి"

శంభునాధుడి అరుపులు విన్పించసాగాయి గుడిశె బయటనుంచి. వెంటనే మెరుపుల్లా ముందుకు దూకారు భీమన్న-సిశీధులు. చితుకుల మంటలో వున్న లావాటి మొద్దును అందుకున్నాడు భీమన్న ఒక్క తాపుతో తాటి యాకుల గోడ ఎగిరి అవతలపడింది. ఇద్దరూ బయటకు వచ్చి పరుగుతీయటం ప్రారంభించారు. ముందుండి చెంచుల అశ్వశాలకు దారితీశాడు భీమన్న.

నిద్రిస్తున్న చెంచు వీరులందరూ శంభునాధుడి అరుపులతో మేల్కొన్నారు. చేతికి దొరికిన ఆయుధాలు అందుకొని వేగంగా అక్కడికి పరిగెత్తుకురాసాగారు. ఎక్కడ చూసినా చెంచులు ప్రత్యక్షమౌతున్నారు.

శంభునాధుడు చెప్పిన మాటలు విని చురుకుగా ఆలోచించాడు చమరీవాలుడు. భీమన్న విడిపించుకున్నాడంటేనే పట్టుకోవటం కష్టం. అగ్నికి వాయువుతోడైనట్లు కాలనాగు ఒకడు దాపురించాడు. వారిద్దరూ కలిసి అశ్వశాలకు పోవటం తథ్యం. అందుకని చెంచులనందరినీ అశ్వశాలవైపు పరుగులు తీయించాడు.

భీమన్న చేతిలోని మొద్దు యింకా నిప్పులు కక్కుతూనే వున్నది. అశ్వశాలను సమీపించగానే అక్కడ వున్న కాపలావారి మీద విరుచుకుపడ్డాడు ఆ మొద్దుతో. అతని దెబ్బకు తాళలేక అక్కడినుంచి పారిపోయారా చెంచులు.

అశ్వశాలలోకి పోయి రెండు గుర్రాలను బయటికి

తీసుకువచ్చాడు విశీథుడు. ఇద్దరూ వాటిని అధివసించారు. వాగువైపు కదలబోతుండగా చెంచుసైన్యం వారిని చుట్టు ముట్టింది.

ప్రళయకాల రుద్రుడై పోయాడు భీమన్న. పొలికేకలు పెడుతూ దొరికినవారిని దొరికినట్లు 'నిప్పుముద్దు'తో మర్దింప సాగాడు. ఒక సైనికుడి చేతిలోనుంచి విల్లంబులు పూర పెరుక్కున్నాడు విశీథుడు. వాటితో వీలైనంతవరకూ పోరాటం సాగిస్తూ అశ్వాన్ని ముందుకు పోనీయసాగాడు.

ముందున్న సైనికులను చీల్చుకొని పరుగెత్త సాగింది భీమన్న అశ్వం. దాన్ని అనుసరించింది విశీథుడి గుర్రం. రెండు క్షణాలలో యిద్దరూ చెంచుల మధ్యనుండి వెలుపలికి వచ్చారు. వెంటనే పక్కకు తిరిగి పొదల మధ్య నుంచి ప్రయాణించి గుర్రాలను వాగులో దింపారు.

చెంచు సైనికులు అశ్వారూఢులై వారిని వెన్నాడే ప్రయత్నము చేసేసరికి వాగు దాటి మరి కొంత దూరం పోయారు.

17

అంత వరకూ మబ్బుల చాటున దాగిన చంద్రుడు తిరిగి వెలుపలికి వచ్చాడు.

"కాలనాగూ! మనంఏదో ఒకటి చేసి వెనుకవున్నవారిని ఆపాలి. లేకపోతే మళ్ళీ చిక్కుల్లో పడతాం" వెనుతిరిగి చూస్తూ అన్నాడు భీమన్న.

వాగు దాటగానే సరాసరి శ్వేతాశ్వంవున్న చోటికిపోయి దాన్ని అధిరోహించాడు విశీథుడు. మిగిలిన రెండు అశ్వా

సా మార్చి-మార్చి వుపయోగిస్తూ, **శ్వేతాశ్వంతో** సమాంగా ప్రయాణిస్తున్నాడు భీమన్న.

వేగవంతాలైన అశ్వాల మీద కొంతమంది చెంచులు రిని తరుముతూ వస్తున్నారు. నెమ్మదిగా బాణాలు ప్రయోంచసాగారు. రివ్వు-రివ్వున ముందున్న వారి పక్కల ుంచి దూసుకుపోసాగాయి అంబులు.

"కాలనాగూ! చూస్తావేం? అందుకో ఆ విల్లంబులు." హెచ్చరించాడు భీమన్న.

చెంచు సైనికుడి దగ్గిర వూడలాక్కున్న విల్లంబులు కాడు విశీధుడు. మూడే బాణాలు మిగిలి వున్నాయి. ఒక దానితో ఒక అశ్వికుణ్ణి పడకొట్టాడు. రెండవ బాణంతో ఇంకొక అశ్వాన్ని చంపి, దానిమీద వున్న సైనికుణ్ణి ింద పడవేశాడు.

ఇక ఒకే ఒక బాణం మిగిలి వుంది.

"చూస్తావేం? ఆ ముందున్న నల్లగుర్రాన్ని కొట్టు. దానిమీద వున్నవాడే వారందర్నీ నడిపిస్తున్నట్లుంది." మరొకరి హెచ్చరించాడు భీమన్న.

పిండి అరబోసినట్లున్న వెన్నెలలో ముందుకు వస్తున్న కాలాశ్వాన్ని గుర్తించాడు విశీధుడు. దాన్ని చంపటానికి అతని మనస్సు వప్పుకోలేదు పోనీ, దానిమీద వున్న శంభునాథుణ్ణి కొట్టాలంటే-గురి కుదురుతుందని నమ్మకంలేకపోయింది. బాణం గురి తప్పి కాలాశ్వానికి తగిలితే?

"అన్నా! నువ్వుకొట్టు. నావల్ల కాదు" అంటూ విల్లంబులు భీమన్నకు అందించాడు. అందుకొని వింటిని ఎక్కుపెట్టాడు భీమన్న. పరుగు తీస్తున్న గుర్రపు అదటుకు చేయా

అలవాటు పడగానే బాణం వదలబోయి ఆగిపోయాడు.

"కాలనాగూ! మువ్వు కావాలనుకున్నది ఆ కాలాశ్వమే కదూ?" సందేహంగా అడిగాడు.

మౌనంగా తల వూపాడు నిశీథుడు. వెంటనే విల్లు తీసి పక్కన పెట్టాడు భీమన్న.

"నా చేయి కూడా వణుకుతున్నది తమ్ముడూ! బాణం పొరపాటు అశ్వానికి తగలవచ్చు" అన్నాడు.

"తగిలితే తగిలింది. వారి నాయకుడు ఆగిపోతే మిగిలిన వారందరూ ఆగుతారు. మరేం పరవాలేదు. కొట్టు భీమన్నా!" హెచ్చరించాడు నిశీధుడు.

"తమ్ముడూ! బాణం ఆ కాలాశ్వానికి తగులుతుందేమో నని వెరిచి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవటానికైనా సిద్ధ పడుతున్నావ్‌గాని, బాణం వదలటానికి యిష్టపడటంలేదు. ఆ కాలాశ్వాన్ని నువ్వు అంతగా అభిమానిస్తున్నావంటే.... మరి నీ ద్వారా బ్రతికి బయటపడిన నేను కూడా నీ అడుగు జాడలలో నడవవలసిందే. బ్రతికితే యిద్దరం బ్రతుకుతాం. చస్తే యిద్దరం చద్దాం." ముందుకు చూస్తూ అన్నాడు భీమన్న.

అతని మాటలను అర్థం చేసుకోవటానికి విపరీతమైన ప్రయత్నంచేశాడు నిశీధుడు. ప్రయోజనం లేకపోయింది. భీమన్నను బాణం వదలమని హెచ్చరిస్తున్న సమయంలో ఒక బాణంవచ్చి అతని భుజంలో దిగబడింది. రక్తంతో అంగీ తడిసిపోయింది.

రక్తస్రావంతో ఓపికగూడా నశించిపోయింది. మెల్లిగా స్పృహ తప్పసాగింది. అశ్వంమీద నిలువలేక క్రిందికి

ోసాగాడు.

* * *

ముఖంమీద ఎండ పడటంతో కనులు విప్పాడు నిశీ
. వుయ్యాలలాంటి సాధనంమీద పడుకొని వున్నాడు.
్యలు నడుస్తూ వుండటంవల్ల, చిన్నగా కదిలి అటూ
వూగుతున్నది. ఎండిపోయిన పెదిమెను తడిచేసు
టూ లేచి కూర్చోవటానికి ప్రయత్నించాడు. వెంటనే
్యలను ఆపి కిందికి దిగాడు భీమన్న. ఒక సొరకాయ
లో వున్న నీటిని నిశీధుడికి అందించాడు.
"ఎల్లావుంది తమ్ముడూ!" ముఖంమీద చెయ్యిచేసి
ని వుందేమో చూస్తూ అడిగాడు.
సమాధానం చెప్పకుండా చుట్టూ చూశాడు నిశీధుడు.
కొండగుట్టలు.. అంటే-తాము సురక్షితంగా అడవి
ంతాన్ని వదిలి వచ్చారన్నమాట. అడవులు దాటితే
ముల భయం సగం తీరిపోయినట్లే.
"భీమన్నా! మనం తప్పించుకు రాగలిగినట్లేగా! నేను
ృహలేకుండా ఎన్ని రోజులనుంచీ పడివున్నాను?"
్నించాడు నీరసంగా.
చిరునవ్వుతో అతని భుజం తట్టాడు భీమన్న. అప్పటికి
ు చెంచుగూడెం దాటి వారం రోజులయింది నిశీధుడికి
ు కలగకుండా నెమ్మదిగా ప్రయాణం సాగిస్తున్నాడు
న్న.
మంచినీరు త్రాగగానే మళ్ళీ నిద్ర ముంచుకు వచ్చింది
ధుడికి. తిరిగి లేచేసరికి ఆకసంలో చుక్కలు వెక్కిరిస్తూ
్రించాయి. అతనికి కొద్ది దూరంలో చిన్న మంటచేసి

ఏదో కాలుస్తున్నాడు భీమన్న. నిశీధుడు లేవటం గమనించి అతని దగ్గిరికి వచ్చాడు.

"తమ్ముడూ, ఇవి ఆరగించు. కొంచెం వగరుగా వుంటాయి. అలా అవి వదిలి పెట్టవద్దు సుమా!" అంటూ నల్లగా కమిలి వున్న దుంపలను అతని చేతికి ఇచ్చాడు. నిశీధుడు వాటిని తినటానికి ప్రయత్నిస్తుండగా వేడిచేసిన దుంపలను చితిపి అతని గాయంమీద వేసి కట్టుకట్టాడు భీమన్న.

"భీమన్నా! నేను పడిపోయిన తర్వాత ఏం జరిగింది?" ప్రశ్నించాడు నిశీధుడు. జరిగినంతా వివరంగా చెప్పుకు వచ్చాడు భీమన్న.

* * *

నిశీధుడు జారిపడటం గమనించి, ముందుకు వంగి అతన్ని తన అశ్వంమీదికి లాక్కున్నాడు. అక్కడినుంచీ పరుగు పందెం మొదలయింది. శరవేగంతో అశ్వాన్ని పొదలలో నుంచి పోనిచ్చి ఒక కొండవాగును సమీపించాడు. అప్పటికి సమీపంలోకి వచ్చేశారు చెంచులు.

వారు చూస్తుండగా వాగుదాటటం ప్రమాదకరమని ఎంచి, నిశ్శబ్దంగా అశ్వాలను నీటిలోకి దించాడు భీమన్న. చల్లటి నీరు తగలగానే స్పృహ తెచ్చుకున్నాడు నిశీధుడు. ఏదో మాట్లాడబోయాడు. వెంటనే బలంగా అతని నోటిమీద పడి శబ్దం బయటికి రాకుండా మూసింది భీమన్న చేయి.

నడుం లోతు నీటిలో, అశ్వాలను పడుకోబెట్టి, తాము కూడా మెడలదాకా మునిగి కూర్చున్నారిద్దరూ. నీటి అంచు దగ్గిర నుంచి ఎత్తుగా పది ధనువుల ఎత్తులో వున్నది గట్టు.

రేవు భీమన్న. విశీధులు వున్నచోటికి వంద ధనువుల దూరంలో వున్నది. వాగు దాటాలంటే ఆ రేవులోంచే పోవాలి.

వారున్న చోటికి దగ్గిరగా గట్టుమీద అలికిడి అయింది. నాలుగు ఆకారాలు గట్టుమీదికి వచ్చి నిలబడ్డాయి.

"ఇక్కడే ఎక్కడో దాగి వుంటారు చూడండి. మన కంటపడకుండా వాగుదాటటం కష్టం. ఆ పని వారు చేయలేదు. పొదలన్నీ వెతకండి" అన్నదొక ఆకారం.

అంత మైకంలో వుండి కూడా శంభునాధుడి గొంతు గుర్తుపట్టాడు విశీధుడు.

"పొదలలో ఎక్కడా లేరు. వాగు దిగి పారిపోయారనే నా నమ్మకం." మరొక ఆకారం పలికింది, ఆవలిస్తూ.

"అదిగో, అదేమిటి? నల్లగా కన్పడుతోంది.

"ఎక్కడా?"

"నీటి అంచున."

వారి మాటలు వింటున్న భీమన్న వళ్ళు ఝల్లుమన్నది. శంభునాధుడు చూపిస్తున్నది తమనే అని గ్రహించాడు. అయినా, చేయగలిగినది ఏమీలేదు. గుండెలనిండా వూపిరి పీల్చుకొని అల్లాగే కూర్చుండిపోయాడు.

"అవా? అవి ఏవో నీటి బుబ్బులు...." జవాబిచ్చింది ఆవలిస్తున్న ఆకారం.

వెన్నెల కాస్తున్నా గట్టుపీడ నీటిమీదికి ప్రసరించి విశీధులను తప్పుతూ వున్నది.

"నీటి దుబ్బులు అలా వుండవ్. ఏదిరా.... ఒక బాణం అందుకో."

గాలిలో కంపిస్తూ భీమన్న తల పక్కనుంచి వచ్చి నీటిలో పడిందొక బాణం. దాని వెనుకనే మరొకటి వచ్చింది. అది సరాసరి పోయి ఒక గుర్రం ముఖంమీద దిగబడింది. వెంటనే చేయి చాచి నోటిని బిగించి పట్టు కున్నాడు భీమన్న. ముఖంలో బలంగా దిగబడటంవల్ల క్షణంలో ప్రాణాలు వదిలిందా అశ్వం. బరువుగా తేలుతూ నీటివాలున కదలసాగింది. ఆ కదలిక పైన వున్నవారు కనిపెట్టకుండా, దాని కళ్ళేలు పట్టుకొని ఆపాడు భీమన్న.

"ఎందుకు అనవసరంగా బాణాలు వృధాచేయటం? అవి నీటి దుబ్బులే." యీసారి కొంచెం విసుగు ధ్వనించింది కంఠంలో.

మరోక్షణం తరువాత వారు వెళ్ళిపోతున్నట్లు అడుగుల చప్పుడు విన వచ్చింది. దీర్ఘంగా నిట్టూర్చాడు భీమన్న. బలవంతాన ఆపిన అశ్వపు శరీరాన్ని వదిలేశాడు. స్పృహ పూర్తిగా కోల్పోయిన నిశీధుణ్ణి భుజంమీద వేసుకొని వాగు దాటాడు.

వాగు వద్దునేవున్న వెదురు కర్రలతో చిన్న ఉయ్యాల లాంటి సాధనాన్ని చేసి దాని చివరలను మర్రివూడలతో రెండు అశ్వాల మధ్య బిగించి కట్టాడు. దానిలో నిశీధుణ్ణి పడుకోబెట్టి, తను ఒక అశ్వాన్ని అధిరోహించి బయలు దేరాడు.

నాలుగు ఘడియల కొకసారి ఆగి, నిశీధుడి గాయానికి

ఆకు పసరులు పూస్తూ, అతనికి ఎండ తగలకుండా జాగ్రత్త పడుతూ ప్రయాణం సాగించాడు. వారం రోజులకు అరణ్య ప్రాంతం వదలి కొండల్లో అడుగుపెట్టాయి అశ్వాలు.

18

"....ఇదీ తమ్ముడూ, జరిగిన కథ. నీకు గాయం తగలటంకాదు గాని, నన్ను బంగారు పెట్టేలా వనుకో!" అని నవ్వాడు భీమన్న.

తగిలిన గాయం మూలంగా ఉష్ణం ప్రకోపించి బహుశా కలవరింతలు, ఉలిక్కిపడి అరవటం మొదలైన లక్షణాలు వచ్చి వుంటాయని గ్రహించి సిగ్గుపడ్డాడు నిశీధుడు. మరి కొంతసేపు ఊసులాడుకొని విశ్రమించారు.

సూర్యోదయం కాకముందే నిశీధుణ్ణి తట్టి లేపాడు భీమన్న. 'తమ్ముడూ, యింకో రెండు ఘడియల ప్రయాణంతో మన గూడెం చేరుకుంటాం. లేచి అశ్వం మీద కూర్చోగలవా?' అని ప్రశ్నించాడు.

అలాగేనని తల వూపి లేచి నిలబడ్డాడు నిశీధుడు. ఆ మాత్రపు పరిశ్రమకే కళ్ళు పచ్చబడి తూలిపోయాడు. చంటి బిడ్డలా తప్పటడుగులు వేయసాగాడు. అది గమనించి చిన్నగా సలికిస్తూ ఎదురు వచ్చింది శ్వేతాశ్వం.

భీమన్న సాయంతో అశ్వాన్ని అధిరోహించాడు. అంత వరకూ అతన్ని భరించిన వుయ్యాలను అక్కడే వదిలి ప్రయాణం కొనసాగించారు. పొద్దు బారెడు దూరంవచ్చే

వతికి గూడేన్ని సమీపించారు.

* * *

ఒకదాని వెనుక ఒకటిగా వరుసగా వస్తున్న అశ్వపు మందను చూసి కోయవీరులు ఆశ్చర్యపడి నిలిచిపోయారు. అశ్వపు వరుసకు ముందు కాలాశ్వంమీద ఠీవిగా కూర్చుని వున్నాడు శంభునాధుడు. కోయ గూడెం ప్రవేశించగానే యిదివరకటిలా పోతురాజు అనుమతితో లోపలికిపోయాడు.

భీమన్న, నిశీథులు తమకు చిక్కకుండా తప్పించుకొని పోగానే, యిక తనకు పరిసరప్రాంతాలు క్షేమకరం కాదని ఎంచాడు భీమన్న పారిపోవటంతో చెంచులలో అతనికున్న పలుకబడి తగ్గింది. ఇక తను మరొక ప్రదేశం చూసుకోక తప్పదనుకున్నాడు. వెళ్ళిపోతూ కాలకన్యను తనతో తీసుకు పోదామని తెగించి కోయ గూడెంలోకి అడుగుపెట్టాడు. అక్కడ యింకా అష్ట దిగ్బంధనల తతంగాలు జరుగుతూ వుండటం చూసి భీమన్న, నిశీథులు యింకా తిరిగి గూడెం చేరలేదని తెలిసివచ్చింది. అందువల్ల మరింత వుత్సాహంగా పోయి పులిరాజు యింటి ముందు అశ్వాన్ని అవరోహించాడు.

శంభునాధుడు తెచ్చిన కట్నం చూసి పొంగిపోయాడు పులిరాజు. ఒకటొకటిగా అశ్వాలను పరీక్షించసాగాడు.

"పులిరాజూ! అవన్నీ జాతి గుర్రాలే. వెంటనే మంద లోకి తోలించుకొని నీ బిడ్డను నాతో పంపించు. త్వరగా." తొందర పెట్టాడు శంభునాధుడు అతని భయం అతనిది. ఇప్పుడు గూడెంలో లేకపోయినా నిశీధాదులు ఏ క్షణంలో

నైనా రావచ్చు. అతను వస్తే పరిస్థితులు ఎలా వుంటాయో. అందువల్ల వారు రాకముందే తన పని నెరవేర్చుకొని తిరిగి వెళ్ళిపోవాలనుకున్నాడు.

"జాతి గుర్రాలా, యివి? ఇదుగో, దీనికి కాలువంకర.... దీనికి దంతాలు రెండు ఎక్కువగా వున్నాయి. ఇదేమిటి ఇలా వంకరంగా చూస్తోంది?" కావాలని వంకలు పెట్ట సాగాడు పులిరాజు. చెక్క పెట్టెల్లో వున్న ధనం, ఆ వస్త్రాలు చూడగానే అతనికి మతిపోయింది.

లోపలకు పోయి కాలకన్యను తీసుక వచ్చాడు. "చూడమ్మా! యివన్నీ యితగాడు తెచ్చిన కట్నం. బాగానే వున్నాయి. మరి నీ వుద్దేశ్యం ఏమిటి?" అడిగాడు. మృదువుగా.

"యింకా ఆమెను అడిగి అంగీకారం తీసుకోవటం ఎందుకు?" ఆలస్యాన్ని భరించలేక ఆత్రపడ్డాడు శంభునాధుడు.

అదే సమయంలో గూడెంలో కలకలం చెలరేగింది. అందరూ పొలిమేరలవైపు పరుగు తీయసాగారు.

శంభునాధుని మాటలు వినిపించుకోకుండా అటు చూడ సాగాడు పులిరాజు.

* * *

అశ్వాలను మెల్లిగా నడిపిస్తూ గూడేనికి దక్షిణ దిశలో వున్న కొండవాగును సమీపించారు భీమన్న, విశీధులు. ఆ పరిసరాలలో కోయలు ఎవరూలేరు. వాగులో ఒక ముసలమ్మ నీళ్ళు ముంచుకుంటున్నదొక చర్మపు తిత్తిలో.

వాగుదాటి ఆమెకు సమీపంలో అళ్వాన్నిఆపాడు భీమన్న.

"అవ్వా! గూడెంలో అంతా కుశలమేనా?" ప్రశ్నించాడు.

ఉలిక్కిపడి తల ఎత్తిందా వృద్ధురాలు. వృద్ధాప్యంవల్ల కళ్ళు సరిగా కనుపించక చేతిని కనులకు అడ్డం పెట్టుకుని వారి ముఖాలలోకి చూసింది.

"ఎవరు మీరు? ఎక్కడినుంచి వస్తున్నారు? పొలి మేరలు దాటకూడదని తెలియదూ?" ప్రశ్నించింది.

"తెలియదవ్వా! పొలిమేరలు దాటకూడదు అంటు న్నావ్! ఎందుకని?" అడిగాడు భీమన్న చిరునవ్వుతో.

"మీకు తెలియదా? భీమన్న చెంచుల చేతికి చిక్కాడు. అందుకని కట్టు కట్టాడు, చిన్న దేవర. అతన్ని అవ మానించి కట్టుదాటి వెలికిపోయాడు కాలనాగు. అంతకు ముందు చేసిన హోమం వృథా అయిందని మళ్ళీ క్రొత్త హోమం చేస్తున్నాడు."

"ఆ హడావిడి అంతా ఎందుకవ్వా?"

"ఎందుకంటావేమిటి? తన మంత్రశక్తిలోనే భీమన్నను విడిపిస్తాడట చిన్నదేవర."

"అవ్వా! భీమన్నను కాలనాగు విడిపించాడు."

"ఏమిటీ? కాలనాగు వదిలించాడా?" అంటూ మరో రెండు అడుగులు ముందుకువేసి వారిపంక పరీక్షగా చూపిందా వృద్ధురాలు. కాలనాగు, భీమన్నలను గుర్తించ గానే ఆనందంతో వెర్రిగా అరుస్తూ, నీటి తిత్తిని అక్కడే వదిలి, గూడెంలోకి పరుగెత్తింది.

"చూశావా తమ్ముడూ! ఆమె భర్త, కొడుకులు, బంధు వులు, ఎందరో చెంచులతో జరిగిన యుద్ధాలలో బలై

పోయారు. అందుకు విచారించినా, ఎవరైనా కోయలు యుద్ధాలకు పోయి ప్రాణాలతో తిరిగివస్తే ఎంతో ఆనంద పడుతుందా ముసలి ప్రాణం. వారి ప్రార్థనలే మనల్ని యిలా రక్షించి నడిపిస్తున్నాయి."

భీమన్న మాటలు పూర్తికాక ముందే గూడెంలో బ్రహ్మాండమయిన కోలాహలం చెలరేగింది.

19

చావు నృత్యం చేస్తున్న వారి దగిర నిలబడి మరునాడు చేయవలసిన కార్యక్రమాన్ని పోతురాజుకు వినిపిస్తున్నాడు. చిన్నదేవర. ఇంతలో ఒక వృద్ధురాలు పెద్దగా కేకలు పెడుతూ అక్కడికి పరుగెత్తుకుంటూ వచ్చింది.

"భీమన్న వచ్చాడు.... భీమన్న ... భీమన్న ప్రాణాలతో తిరిగి వచ్చాడు."

ఆమెకు పిచ్చిపట్టింది అనుకున్నారు అందరూ. జాలిగా పెదిమలు విరిచారు. నాయకుడు పోతురాజు ఆమెను సమీపించి నమస్కరించి నిలిచాడు.

"అమ్మా! ఏమంటున్నావో తెలుసా! చెంచుల చేతిలో బందీ అయిన భీమన్న రావటమేమిటి తల్లీ?" ప్రశ్నించాడు సాదరంగా.

"పోతురాజా, నాకు మతిపోయిందనుకున్నావా? నా కళ్ళారా చూసే చెప్తున్నాను. మన కాలనాగు పోయి భీమన్నను విడిపించి తెచ్చాడు. దక్షిణపు వాగు దగ్గిర వున్నారు యిద్దరూ." తన మాటలు ఎవరూ నమ్మటంలేదన్న కోపంతో ముఖం చిన్నది చేసుకొని అన్నదా వృద్ధురాలు

కాలనాగు పేరు వినగానే వులిక్కిపడ్డారు కోయలందరూ. అతను భీమన్నను రక్షించాడంటే కొంతవరకూ నమ్మక తప్పలేదు వారికి. చెంచు గూడెంలో జొరబడగల తెంపరితనం అతని కొక్కడికే వుంది.

అందరూ గూడెం బయటికి పరుగెత్తసాగారు. నృత్యం చేస్తున్నవారు అది ఆపి బయలుదేరారు

"ఆగండి.... అరిష్టాలను కోరి తెచ్చుకోకండి. చిన్నదేవరను ఆజ్ఞాపిస్తున్నాను, ఆగండి!" అంటూ అడ్డుపడ్డాడు చిన్నదేవర.

ఇంతలో ముందు పోయినవారు కాలనాగు, భీమన్నలను చూశారు వారి సింహనాదాలు గూడెమంతా ప్రతిధ్వనిమోగాయి. ఇక ఆగలేకపోయారు కోయ యువకులు కట్టకట్టుకొని ఒక్కసారిగా ముందుకు దూకారు. వారి తాకిడికి తట్టుకోలేక కింద పడిపోయాడు చిన్నదేవర.

అతనిమీది నుంచి పరుగుతీశారు కోయ యువకులు. వారి పదఘట్టనలకు గూడెమంతా కంపించిపోయింది. దుమ్ము కొట్టుకున్న వంటితో, తూలుతూ లేచి తన గుడిశెకు పారిపోయాడు చిన్నదేవర. మంత్రవేత్తగా ఆ గూడెంలో తన కిక నూకలు చెల్లినవని తెల్సిపోయిందతనికి.

జయ జయ ధ్వానాలతో భీమన్న, పిశీథులను చుట్టుముట్టారు కోయ అందరూ. పోతురాజు ఆనందబాష్పాలు విడుస్తూ, వారి అశ్వాలను పట్టుకొని నడిపించసాగాడు. సంతోషం పట్టలేని కోయ యువకులు అశ్వాల ముందు సాముగరిడీలు చేస్తూ గూడెంలోకి తీసుకువచ్చారు.

స్త్రీ, బాల, వృద్ధులనే విచక్షణలేకుండా వూరేగింపులో పాల్గొన్నారందరూ. అందరి చూపులూ కాలనాగు మీదే

వున్నాయి. అతడు తమ వంక చూస్తే చాలు-జన్మ ధన్యమై పోయింది అనుకుంటున్నారు. చిలుకదొర కూడా పిచ్చిగా అరుస్తూ వూరేగింపులో చేరాడు పిల్లదీని ఎత్తు ని యింటి ముందు నిలువబడి వుంది గోరింక. ఆమెను గమనించి నీర సంగా నవ్వుతూ చెయ్యి వూపాడు నిశీధుడు.

తను అతనికి కర్తవ్యం బోధించి పంపింది గోరింక. అయినా ఆమె దృష్టిలో అతనొక వీరాధి వీరుడు. అతను తనను చూసి చెయ్యి వూపటం ఎనలేని గౌరవాన్ని ఇచ్చి నట్లయింది. ఆ కాస్త సంజ్ఞకే ఆనందబాష్పాలు విడుస్తూ నిలువబడి పోయిందామె.

ఊరేగింపు గూడెం మధ్యకు చేరింది. అక్కడికి కొంచెం దూరంలోనే వున్నది పులిరాజు గుడిసె. కోలాహలం ఏమిటో తెలియక చూస్తున్నారు తండ్రీ కూతుళ్ళు యిద్దరూ.

"పులిరాజూ! నీ కూతురు కాలకన్య తిరస్కరించింది చూశావ్! ఆ కాలనాగు ఒంటరిగా పోయి చెంచుల చేతుల్లో నుంచి భీమన్నను విడిపించుకువచ్చాడు." దారిన పోతున్న ఒక కోయపడుచు చెప్పి పోయింది.

ఒక్కసారిగా పులిరాజు ముఖం నవ్వులమయం అయి పోయింది. శంభునాధుడివైపు తిరిగాడు.

"నీ కట్నం వద్దు... ఏమీ వద్దు నువ్వు పోవయ్యా! చూశావా. మీ వాళ్ళను హడలకొట్టి భీమన్నను విడిపించాడు మా కాలనాగు!"

"పులిరాజూ! నా కాలాశ్వంకూడా యిస్తాను. కాలకన్యను నా కివ్వు." ఆత్రంగా అడిగాడు శంభునాధుడు.

రెండు క్షణాలపాటు అతని వంక సూటిగా చూశాడు పులిరాజు. ఎంత పిసినిగొట్టు అయినా, అతనూ ఒక కోయ

జాతి వాడే. ఆ క్షణంలో అతని నిజస్వరూపం బయల్పడింది.

నీ కాలాశ్వంలాంటి అశ్వాలు వేయి కూడా మా భీమన్నకు సాటిరావు. అటువంటి భీమన్నను ప్రాణాలకు తెగించి విడిపించాడు మా కాలనాగు. అతను నా బిడ్డ మీద మనసుపడ్డాడు. అతని సాహసానికి అందరితోపాటు నేనివ్వగల కానుక నా బిడ్డ మాత్రమే. ఇక నీ కట్నం మూట కట్టుకొని దయచెయ్యటం మంచిది" అన్నాడు.

ఇంతలో వూరేగింపు వారిని సమీపించింది. అందరితో పాటు తాము కూడా చేతులెత్తి జయజయధ్వానాలు చేస్తూ ముందుకు కదిలారు పులిరాజు, కాలకన్య.

పిడికిళ్ళు బిగించి పళ్ళు కొరుకుతూ నిలబడి పోయాడు శంభునాధుడు. చేతికి ఫలం. అందినట్లే అంది జారి పోయింది. అందుకు కారకుడు నిశీధుడు. కాలాశ్వాన్ని అధిరోహించి వూరేగింపులో ప్రవేశించాడు. సందు చూసుకొని మెల్లిగా నిశీధుడి పక్కకు చేరాడు.

"నిశీధా! మొదటినుంచీ నా దారికి అడ్డం వస్తూనే వున్నావు. ఇక యిలా కొనసాగటం మన యిద్దరికీ మంచిది కాదు. సాయం సమయంలో పొద్దు దిగజారేవేళ తూర్పు దిక్కున వున్న గున్నమామిడి తోపులోకి రా. కాలకన్య, కాలాశ్వాలు శాశ్వతంగా నీవో, నావో తేల్చుకుందాం!" అని సమాధానంకోసం ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు.

అతను పోయిన దిక్కుకే సాలోచనగా చూస్తూండి పోయాడు నిశీధుడు.

20

"అబ్బ! యీ మగవాళ్ళకు గాయాలు చేయటం మాత్రం తెలుసు. వాటికి కట్లు ఎలా కట్టాలో తెలియదు." విశీథుడి గాయాన్ని పరీక్షిస్తూ విసుక్కున్నది గోరింక.

వేడినీటిలో కొన్ని రకాల మూలికలువేసి గాయాన్ని శుభ్రంగా కడిగి, మరికొన్ని మూలికలతో తయారుచేసిన లేహ్యం రాసి కట్టుకట్టింది. అలవాటు ప్రకారం, ఆమె తెచ్చి యిచ్చిన పాలుత్రాగి మత్తుగా పడుకొని నిద్ర పోయారు విశీథుడు.

యింటి బయట కోయవీరులందరూ బారులుతీరి నిలబడి వున్నారు. ఎవరిని కదిలించినా "కాలనాగుకు ఎలావున్నది?" అన్న ప్రశ్నే వినవస్తున్నది. వారందరికీ ఓపికగా సమాధానా లిచ్చి పంపుతున్నాడు చిలుకదొర.

రాత్రికి జరగబోయే జాతరకు ఏర్పాట్లు చకచకా జరిగి పోతున్నాయి. అవన్నీ పరివేక్షించి మూడు పొద్దుల వేళ యింటికి తిరిగి వచ్చాడు చిలుకదొర. అప్పటికి లేచికూర్చు న్నాడు విశీథుడు.

"రాత్రికి జాతరలో భీమన్న నృత్యం చేస్తాట!" రాగానే వెల్లడించాడు చిలుకదొర.

"అందులో వింత ఏముంది?" గాయపడిన బుజాన్ని కదిలించి చూసుకుంటూ అన్నాడు విశీథుడు.

"వింత ఏముందా? అలనాడు తన స్నేహితులు చెంచుల చేతిలో మరణించిన తర్వాత యింతవరకూ జాతరలో పాల్గొనలేదు భీమన్న. అటువంటిది... యీసారి ఏకంగా నృత్యమే చేస్తాడంటే వింతకాక ఏముంది?"

"చేయకపోతే ఎలా! తన స్నేహితుడు కాలనాగు తనను ఎలా రక్షించిందీ చెప్పుకోవద్దూ!" సమర్థించింది గోరింక

వారి మాటలేవీ విశిధుడి చెవిని చేరటంలేదు. గోడకు తగిలించివున్న ఆయుధాలను పరిశీలిస్తున్నాడు. వాటిలో ఆరు మూరల పొడవున్న బరిశె ఒకటి వుంది. తన చురకత్తిని దట్టీలో దోపుకొని బరిశె పట్టుకొని వెలుపలికి వచ్చాడు.

అతన్ని ఆపటానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదా దంపతులు. కాలనాగుకు ఏది మంచో ఏది చెడ్డో తెలుసు. అలా పోతున్నాడంటే... ఏదో బలమైన కారణం వుండే వుంటుంది. అతనికి సలహా యివ్వగల తాహతు తమకు లేదని మిన్నకున్నారు.

విశిధుడి సైగ అందుకొని క్షణాలమీద శ్వేతాశ్వాన్ని సిద్ధంచేసి తీసుకువచ్చారు యిద్దరు కోయ యువకులు. వారి వంకచూపి నవ్వితేనే చాలు అనుకొని సంబరపడిపోయారు.

శ్వేతాశ్వం అధిరోహించి గున్నమామిడి తోపు వైపు బయలుదేరాడు కాలనాగు.

* * *

పగటిరేడు సంధ్యాకాంతను చెట్టబట్టి, విశ్రాంతి తీసుకోవటానికా అన్నట్లు పడమటి కొండల్లోకి దిగజారుతున్నాడు. గునన్నమామిడి తోపులో విశిధుడి రాకకోసం ఎదురుచూస్తూ అసహనంగా పచార్లుచేస్తున్నా శంభునాధుడు.

"ఏమి శంభునాధా! యింకా సిద్ధం కాలేదా."

ఉలిక్కిపడి ఆ మాటలు వినవచ్చినవైపు తల తిప్పాడు శంభునాధుడు. ఒక చెట్టు కింద నిలబడి వుంది తెల్లగుర్రం. దాని పక్కనే ఆరు మూరల బరిశె పట్టుకొని నిలువబడి

వున్నాడు విశోధుడు. శంభునాథుడు మళ్ళీ ఏదైనా ఎత్తు వేశాడేమోనని జాగ్రత్తగా విశ్వద్ధంగావచ్చి నిలబడ్డాడు.

"వచ్చావా! నీకోసమే ఎదురుచూస్తున్నాను" అంటూ తన శాలాశ్వాన్ని అధిరోహించాడు శంభునాథుడు. జీనుకు తగిలించి వున్న చర్మపుకొరడా అందుకొని "చళ్" మని శబ్దం చేయించాడు.

"అనాడు నీమీద ప్రయోగించిన కొరడా యిది; దీన్ని ప్రయోగిస్తే నాజీవితమంతా బాధపడాల్సి వస్తుందనిఅన్నావ్ జ్ఞాపకముందా? అలాగే జరిగింది. అయినా, ఈ క్షణంతో నీ మాటలు అసత్యాలని నిరూపిస్తానుచూడు" అని హెచ్చరించకుండానే అశ్వాన్ని ముందుకు దూకించాడు.

చర్మపుకొరడా గాలిలోకి లేచి విశోధుడి ముఖంమీదికి వాలింది బలంగా. అప్రయత్నంగా చేతిలోవున్న బరిశెను అడ్డుపెట్టుకొని ఆదెబ్బనుండి కాచుకున్నాడు విశోధుడు. తాచుపాములా బరిశెకు పెనవేసుకుపోయింది కొరడా.

బలంగా దాన్ని వెనుకకు గుంజాడు శంభునాథుడు. ఆ వూపుతో విశోధుడిచేతిలోనుంచి జారి దూరంగాపడిపోయింది బరిశె. అతనికి ఆయుధం అందుకొనే అవకాశం కూడా ఇవ్వకుండా కొరడాతో హింసించసాగాడు శంభునాథుడు.

తగిలిన ప్రతి దెబ్బ, విశోధుడి వంటిమీద పెద్ద గాటు పెట్టి రక్తాన్ని చవిచూస్తున్నది. పది క్షణాలుకూడా గడవకముందే విశోధుడి శరీరమంతా రక్తసిక్తమయింది. గాయపడిన ఎడమభుజంమీద మరికొన్ని దెబ్బలు పడటంతో, మరింత శక్తిహీనుడు అయ్యాడు విశోధుడు

ఏమి చెయ్యాలో అని ఆలోచించటానికి కూడా వ్యవధి

లేక, అటూ ఇటూ పరుగుదీయసాగాడు. అతని అవస్థను గమనించి వికటంగా నవ్వసాగాడు శంభునాథుడు, న్యాయమైన పోరాటానికి తావులేదని గ్రహించి దట్టిలోవున్న చురకత్తిమీద చెయ్యివేశాడు విశీధుడు.

"చళ్" మని గాలిలో వూగింది కొరడా.

విశీధుడి చురకత్తిపోయి దూరంలోవున్న పొదలలో పడిపోయింది, "కాలనాగువా నువ్వు? నీ వేగానికి ఎదురే లేదా? చూడు-నీ గతి కుక్కలూ-నక్కలూ కూడా చూడకుండా చేస్తాను!" హుంకరించాడు శంభునాథుడు.

మీదికి వస్తున్న కొరడాను తప్పించుకోటానికి వెనుకంజవేస్తూ కాలికి ఏదోఅడ్డుపడి కిందపడిపోయాడు విశీధుడు పడిపోగానే కాళ్ళకు అడ్డుపడిన వస్తువుమీద చేయిపడింది, అప్రయత్నంగా దానిమీద పడిన వేళ్ళు బిగుసుకున్నాయి. తూలుతూ దాన్నిపట్టుకొని లేచి నిలబడ్డాడు.

మరొక్కసారి కొరడా గాలిలో తిప్పుతూ ముందుకు వచ్చాడు శంభునాథుడు బలమంతా ఉపయోగించి చేతిలో వున్నవాన్ని విసిరాడు విశీధుడు.

ఝుంకారంచేస్తూపోయి శంభునాథుడి గుండెల్లోబలంగా దిగబడిపోయింది ఆరుమూరలపొడవున్నబరిశె ఆశ్చర్యంతో కళ్ళువెళ్ళబెట్టి కాలాశ్వంమీదనుంచి కిందపడిపోయాడతను.

అతను పడిపోగానే చిన్నగా సకిలిస్తూ విశీధుడిదగ్గరకు పరుగెత్తుకువచ్చింది కాలాశ్వం. ఆయాసంతో వగరుస్తూ, దాని కళ్ళేలను అందుకుని ఎక్కి కూర్చున్నాడు. శంభునాథుడి గుండెల్లో నిలబడిన బరిశెఅందుకొని గూడెంవైపు బయలుదేరాడు విశీధుడు.

• • •

"ఈ మగవాళ్ళకు ఏదో ఒక పనిచేసి వంటినిండా గాయాలతో యింటికి తిరిగి రావటం తప్ప మరేవేరే పనులు లేవా?" మరొకసారి నిశీధుడి గాయాలకు కట్లు కడుతూ చిరాకు పడింది గోరింక.

కొండదేవర విగ్రహంముందు జాతర బ్రహ్మాండంగా జరుగుతున్నది. నిశీధుడి గాయాలు పరిశీలించి కట్లుకట్టి తను గూడా జాతర చూడబోయింది గోరింక. మగతగా కనులు మూసుకొని పడున్నాడు నిశీధుడు.

ద్వారంలో అడుగుల చప్పుడు వినవచ్చింది. గోరింక మళ్ళీ తిరిగి వచ్చిందనుకున్నాడు. 'ఏమ్మా! నా సాహస గాధలు యింపుగా లేవా... వెంటనే వచ్చేశావ్?' నవ్వుతూ అడిగాడు, కనులు తెరువకుండానే.

"లేదు కాలనాగూ!....ఇంపుగా వుండబట్టే, ఆగలేక వెంటనే వచ్చాను."

ఉలిక్కిపడి లేచి చూశాడు నిశీధుడు. ఎదురుగా నిలబడి వున్నాడు పులిరాజు. అతని వెనుక తలవంచుకొని నిలబడి వున్నది కాలకన్య.

"నువ్వు మనసుపడ్డ చిన్నదాన్ని నీకే అర్పించాలని తీసుకువచ్చాను. ఏం చేసుకుంటావో నీ యిష్టం. నీ సాహసానికి నేను యివ్వగల బహుమానం యిది తప్ప వేరే ఏమీలేదు" అని కాలకన్యను నిశీధుని ముందుకు తోసి వెళ్ళిపోయాడు పులిరాజు.

ఏం మాట్లాడాలో అర్థంకాక మౌనంగా వుండిపోయాడు యువకుడు.

దూరంనుంచి జాతరలో భీమన్న మాటలు విన వస్తున్నాయి—

“....నా కోసం ప్రాణాలు పెట్టే స్నేహితుడు ఒక్కడు వుంటే చాలనుకున్నాను. అటువంటి స్నేహితుణ్ణి కాళినాగు రూపంతో ప్రసాదించాడు కొండదేవర.”

ఇంటి పక్కనేవున్న అశ్వశాలలోనుంచి కాళాశ్వపు సకిలింపు వినవస్తోంది.

ఎదురుగా నిలబడిన కాళికన్య అందాలు విశిఖుడి హృదయాన్ని గిలిగిలింతలు పెట్టసాగాయి.

“చెప్పటానికి ఏముంది? వీలాంటి వీరుడికి కావల్సినవి మూడే మూడు-వేగవంతమైన అశ్వం, అందమైన భార్య, ఆపదలో ఆదుకునే స్నేహితుడు....అంతే!” అన్న గోరింక మాటలు గుర్తుకువచ్చి నవ్వుకున్నాడు విశిఖుడు.

—: అయిపోయింది :—